# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[illegible]


[illegible]

Business of the House [illegible]

[illegible]


[illegible]

## MOTION UNDER RULE 74 RE. LOSS OF STANDING CROPS IN KARIMNAGAR DIST. DUE TO HAILSTORM.

మిస్టర్ స్పీకర్ :-శ్రీ పి. నరసింగరావుగారు "As a result of hailstorm in some parts of Karimnagar District, standing Paddy crops in a large area have been destroyed and consequently the ryots have incurred heavy loss". వడగళ్ళు పడడంవల్ల కరీంనగర్ జిల్లాలో పంటలు చాలా నష్టపడ్డవని - రైతులు చాలా నష్టపడ్డారని రెవిన్యూశాఖ మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నారు. దాని విషయంలో మంత్రిగారేమైనా శల విస్తారా ?

రెవిన్యూ మంత్రి (శ్రీ కె. వి. రంగారెడ్డి) :- అధ్యక్షా, వడగండ్ల వర్షంవల్ల నల్లగొండ జిల్లా, కరీంనగర్ జిల్లా. హైదరాబాదు జిల్లా, యీ మూడు జిల్లాలనుంచి నివేదికలు వచ్చినాయి. ఈ మూడు జిల్లాలలో హైదరాబాదు జిల్లాలో హెచ్చుగా పంట నష్టపడిందని తెలుపబడింది. ఈ మూడుజిల్లాల కలెక్టర్లను నివేదికలు పంపమని కోరినాము. ఈ ముగ్గురు కలెక్టర్లు నివేదికలు పంపించారు. హైదరాబాదు కలెక్టరుగారు మూడు గ్రామాలలో ఇండ్లకు చాలానష్టం కలిగిందని నివేదిక నిచ్చినారు. పంటలకుకూడా నష్టం కలిగిందని వ్రాసినారు. ఐతే అందులో పశువులనష్టం అయినవారికి ముఖ్యమంత్రి నిధిలోంచి 25 వేల రూపాయలు యివ్వడానికి నిర్ణయమైంది. నిన్నటివరకూ నష్టపడినవారికి డబ్బు పూర్తిగా యిచ్చివేశారు. 5,000 చౌక దుకాణాలు పెట్టడానికి అంగీకరించబడింది. 10,000 రూపాయలు తక్కావీ అప్పులు యివ్వడానికి అంగీకరించబడింది. వారికి కూలిదొరకడానికి రెండు రోడ్డులు, ఒక చెరువు కూడా మరమ్మత్తు చేయించడానికి అంగీకరించబడింది. వాటి పనికూడా ప్రారంభమైనది. ఈ విధంగా రెండు పంటలు నష్టమైనవారికి పంచనామాచేసి శిస్తు మాఫీకొరకు నిబంధనల ప్రకారంగా కారవాయి చేయవలసినదిగా ఆజ్ఞ యివ్వబడ్డది. నల్లగొండ, కరీంనగర్ జిల్లాలనుంచి వేరే నష్టం ఏమీలేదు. పంటలకు సామాన్యమైన నష్టమే కలిగింది. అందుకు నిబంధనల ప్రకారం శిస్తుమాఫీ యివ్వబడుతుంది. వేరే సహాయం అక్కరలేదని వారు తెలిపారు. ముందు వారికి పంటలు కొంత నష్టపడినాయి గనుక వారికి కూలి లభించడానికి పంచవర్ష ప్రణాళికలో ఏ పనులైతే అంగీకరించ బడ్డాయో వాటిని తొందరగానే ప్రారంభిస్తున్నాం అని తెలిపారు. ఆవిధంగా ప్రారంభించినట్లయితే వారికేమీ యిబ్బందులుండజాలవని వారు సూచించారు. మొన్ననే మెదక్ జిల్లానుంచి కాంగ్రెసు శాసనసభ్యుడు, ఓడిపోయిన కమ్యూనిస్టు శాసనసభ్యుడు వారిద్దరూ వచ్చి అక్కడ వడగండ్ల వానవల్ల పంట నష్టపడిందని చెప్పారు. నేను వెంటనే టెలిగ్రాము ఇచ్చి కలెక్టరును యిక్కడికి పిలిపించాను. వారితో

ఈ విషయాలపై వివరాలడిగి తెల్సుకొన్నాను. అక్కడ సహాయం యివ్వ దగినంత నష్టం కలుగలేదని వారన్నారు. ఐనప్పటికీ శాసనసభ్యునికి తృప్తికలిగేటట్లు వారిని వెంటబెట్టుకొని విచారించి 2, 3 రోజులలో నివేదిక పంపవలసినదని కోరాము. ఆ నివేదిక వచ్చిన తరువాత ఆలోచించి పరి ష్కారం చేస్తాం. ఆ శాసనసభ్యులుకూడా వారి వెంబడి పోవడానికి అంగీక రించారు. బహుశః నిన్ననో నేడో వెళ్ళివుంటారు. రేపో ఎల్లుండో నివేదిక వస్తుంది. నివేదిక వచ్చిన తరువాత అవసరమైతే సహాయం చేస్తారు. కలెక్టరు చెప్పిన విషయాలను బట్టి చూస్తే అక్కడ ఏమీ సహాయం చేయవలసిన అవసరంలేదు. కొన్ని రోడ్లు మాత్రం—పంచవర్ష ప్రణాళికలో అంగీరించ బడినవి—యిప్పుడే ప్రారంభం చేసినట్లయితే కొంత సహాయం జరుగు తుందని సూచించారు. అది మాత్రం జరుగుతుంది.

[At this stage, hon. Member Sri P. Narasinga Rao rose to speak.]

THE MINISTER FOR INDUSTRIES AND LABOUR: (Sri V.B. Raju) On a point of Order, Sir. I am just drawing the kind attention of the hon. Speaker to Rule 74 (3) of the Assembly Rules.

MR. SPEAKER: I have read it. But I am allowing it because today is the last day and members may like to get some information. We are practically closing today. Therefore let them have some information.

## MOTION UNDER RULE 74 RE: ELECTION OF PRESIDENT TO CUMBAM PANCHAYAT BOARD, KURNOOL DISTRICT.

మిస్టర్ స్పీకర్ :- తరువాత శ్రీ జి. యల్లమందారెడ్డి 74 వ నిబంధన క్రింద "కం భం మేజరు పంచాయతీ ఎన్నికలు జరిగినమా, దానికి అధ్యక్షుని ఎన్నిక యింతవరకు జరగడంలేదని ప్రభుత్వానికి చెప్పుకున్నా యింతవరకూ యే చర్యా తీసుకోబడలేదని" నోటీసు యిచ్చారు.

స్థానిక స్వపరిపాలనశాఖ మంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి):- నాకు అటువంటి కాగితమే రాలేదు. ఇది ఆశ్చర్యకరంగా వున్నది. వేరే ప్రశ్నవేస్తే సమాధానం చెబుతాను. దీనికి 74 వ నిబంధనక్రింద వేరే అడుగనక్కరలేదు.

మిస్టర్ స్పీకర్ :- ప్రస్తుతానికి ఇది వాయిదావేయడమైనది. దీన్నిగురించి తరువాత ప్రశ్నవస్తుంది. ఇవి ఆఖరురోజు కనుక రెండుమూడు సంగతులు చెబుతారని liberal గా వీటిని అంగీకరించాను గాని ప్రతిదినం 74 వ నిబంధనక్రింద చర్చరాదు.

## MOTION UNDER RULE 74 RE: VICTIMISATION OF AN ELEMENTARY SCHOOL TEACHER

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) :- నేను 74 వ నిబంధనక్రింద ఒక నోటీసు యిచ్చాను. ఇవాళ తీసుకుంటామన్నారు.

మిస్టర్ స్పీకర్ :- ఇదివరకు రెండు అయినవి కనుక తమది రావడానికి వీలులేదు. తరువాత ఒక ప్రత్యేకమైన case గురించి చెప్పారు. దేవమందిరము అనే వ్యక్తిని ఎవరో కాలేజినుంచి వెళ్ళగొట్టారని, అతనిని తరువాత arrest చేశారనీ అతని కేదైనా ఉద్యోగం యిప్పించవలసినదనీ ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. అటువంటి విషయాలలో మంత్రిగారికి అర్జీ దాఖలు చేస్తే వారు క్రింది ఉద్యోగస్తులకు పంపించి రిపోర్టు తెప్పించుకొని అతనికి న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తారు. అది 74 వ నిబంధన క్రిందికి రాదని నేను ruling యిస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ):- On a point of order, Sir' తమరు రూలింగు యిచ్చారు... ..............

మిస్టర్ స్పీకర్ :- రూలింగును ప్రశ్నించ కూడదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- తమరు ఇచ్చిన రూలింగును నేను ప్రశ్నించడం లేదు. నేనుచెప్పేది వినమని కోరుతున్నాను. 74 వ నిబంధన క్రిందకు రాదని నిర్ణయిస్తే మేము కూర్చుంటున్నాం కాని, ఇకముందు 74 వ నిబంధన క్రింద తోసివేశామంటే సరిపోదు. ఈ విషయం తమ దృష్టికి తెస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ఇది 74 వ నిబంధన క్రిందకు రాదని రూలింగు యిచ్చాను. ఒక ప్రత్యేకమైన case గురించి చదివి మీ విలువైన కాలాన్ని తీసుకోడం అవసరం లేదనే ఉద్దేశ్యంతో ఆ విధంగా చేశాను.

## BUSINESS OF THE HOUSE.

శ్రీ జి. యల్లమందా రెడ్డి :- అధ్యక్షా, నెల్లూరు పింగాణీ కార్మికుల సమస్య గురించి ఒక విరామ తీర్మానం 4, 5 రోజుల క్రింద పంపివున్నాను. అది సరైనది కాదని తమరు ruling యిస్తే సరే. అది వేరే విషయం. నాలుగయిదు రోజులయినా సభముందుకు రాలేదని తమ దృష్టికి తెస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- అది మంత్రిగారికి పంపించాము. వారి దగ్గరనుంచి జవాబు రాలేదు. ఆ రిపోర్టు వచ్చిన తరువాత చదువుదామని ఊరుకున్నాను. ఎప్పుడు వస్తే అప్పుడు సభముందుకు తెస్తాము.

శ్రీ ఎ. వెంకటరామరాజు (రాజోలు-జనరల్) :- అధ్యక్షా, ఎసెంబ్లీ 20 తేది వరకు వుంటుందని ప్రకటించారు. కాని ఇవాళ వెళ్ళిపోతున్నామని మాటల

సందర్భంలో అన్నారు. 20 వరకు వుంటుందా? లేక ఈనాటితో ముగుస్తుందా?

మిస్టర్ స్పీకర్ :- వీలుగావుంటే ఇవాళే పూర్తిచేస్తాను. ఇదయిన వెంటనే ఈనాముల బిల్లు వస్తుంది. ప్రతిపక్షసభ్యులు తోడ్పడి general discussion ఇవాళ పూర్తిచేసినట్లయితే, 12 గంటల లోపల ఈ చర్చ పూర్తిచేసినట్లయితే ఇవాళ పూర్తి చేద్దాము. 12 గం॥నుండి 1 వరకు గుంటూరులో యజమానుల కార్మికులమధ్య జరిగిన సంఘటనలమీద, అక్కడవున్న పరిస్థితుల గురించి చర్చ జరుగుతుంది. ఈనాముల బిల్లును సెలక్టు కమిటీకి పంపించాలని ప్రతిపాదిస్తారు, Select Committee వారు వారి రిపోర్టు పంపిన తరువాత మే నెలలో 3 వ తేదీన దానిని తీసుకొందాము. 6 వ తేదీ ప్రెసిడెంటు ఎన్నికలో పాల్గొంటాము. అవసరమైతే 7, 8 తేదీలలో సెలక్టు కమిటీకి పంపిన బిల్లులు పరిష్కారము చేస్తాము. కొద్దిలోనే discussion చాలని Leader of the opposition అంటే, ఇవాళే close చేస్తాను. లేకపోతే రేపుగూడా కూర్చోవలసి వస్తుంది. ఇవాళ వాయిదావేసి 3 వ తేదీ సమావేశం కావటానికి గవర్నమెంటువారు సిద్ధంగా వున్నారు.

## THE HYDERABAD TENANCY AND AGRICULTURAL LANDS (ANDHRA PRADESH AMENDMENT) BILL, 1957.

శ్రీ బసవ మానయ్య (అందోల్) :- అధ్యక్షా. Hyderabad Tenancy and Agricultural lands Act కు ప్రభుత్వ పక్షమునుండికూడా గౌరవనీయులైన మంత్రిగారు ఒక amendment ప్రవేశపెట్టారు. భూఖామందు స్వంత సేద్యం గురించి application ఇచ్చుకొనే గడువు 1950లో ఒక సంవత్సరము వుండేది. Prescribed form మీద ఆఖామందు application ఇవ్వలేదనే సాకు తీసుకువచ్చేవారు. యింకా 6 మాసాలు పొడిగించాలని ఏ amendment వున్నదో, దానిని సభ్యులు ఒప్పుకోకూడదు. అది కౌలుదార్లకు, బీదలకు చాలా హానికరమైనది. దానిని ఒప్పుకోకపోవటానికి గల కొన్ని కారణములు విపులముగా తెలిపాను. రక్షిత కౌలుదార్లలో నూటికి 98, 99 మంది విద్యరానివారుగా వుంటారు. ఈ భూఖామందులలో నూటికి 98 మంది చదువుకొన్నవారు. కోర్టులకు పోవటం, న్యాయం పొందటము, వకీళ్ళను నియమించటము, సిఫార్సులు చేయించుకోవటము, అన్ని సక్రమంగా, అంతర్గతముగా, బహిర్గతముగా, ఆర్భాటముగా వారు చేసుకోగల్గుతారు. పట్వారీలు ఆఫీసులలో

పహాణీ, కాల్సా మొదలైన పత్రాలలో, వ్యవసాయం చేస్తున్న అతని పేరు వ్రాయించక యింకొకరిపేరు వ్రాయిస్తారు. వారి కుటుంబములోని వారంతా ఒకే యింట్లో వున్నా, మేము వేరుపడ్డామని కొడుకుపేరో, అల్లుడిపేరో, పుట్టబోయేవారిపేరో భూమి అంతా పంచి, వారి యిష్టంవచ్చిన application ఇచ్చి ఎంతోమందిని భూమినుండి తొలగించారు. దానివల్ల రైతులు ఆర్థికముగా దెబ్బతిన్నారు. మన దేశములో వ్యవసాయముమీద ఆధారపడినటువంటివారి సంఖ్య ఎక్కువ కాబట్టి అధిక సంఖ్యాకులు ఈ విధముగా కష్టపడుచున్నారు. అధిక సంఖ్యాకులైన బీదలకు నష్టదాయకమైన ఈ amendment సభవారు అనుమతించకూడదని నిన్ననే మనవిచేశాను. ఈ విషయాన్ని దీర్ఘంగా ఆలోచించి అందరు సభ్యులు దీనిని ఒప్పుకొనరని ఆశిస్తు యింతటితో ముగిస్తున్నాను.

శ్రీ డి. కె. సత్యారెడ్డి (గద్వాల్):—అధ్యక్షా: నేను ఈ amendment కు అనుకూలముగా మాట్లాడు తున్నాను. ఈ విషయమును గురించి నేను మాట్లాడు తున్నాను కనుక నన్ను భూస్వామిగాకాని, లేదా అభివృద్ధినిరోధకుడుగా కాని భావించ వద్దని ప్రార్థిస్తున్నాను. 27 వ మార్చికి భూస్వామి భూమిని స్వంత సేద్యం క్రిందకు తీసుకోవాలా లేదా అనే అర్జీ పెట్టుకొంటానికి డిప్యూటీ కలెక్టరు కచ్చేరీలో ముద్దతు వుంటుంది. ఈ ముద్దతు 6 మాసాలకు కాదు, సంవత్సరానికి పొడిగించాలని ప్రార్థిస్తున్నాను. కాదని మాట్లాడే సభ్యులు పల్లెటూర్ల గురించి తెలిసి మాట్లాడుతున్నారో తెలియక మాట్లాడుతున్నారో నాకు అర్థం కావటములేదు. 10 ఎకరాలు, 15 ఎకరాలు, 20, 30, 50 ఎకరాలు గల పట్టాదార్లు వుంటారు. ఈ పట్టాదారులను భూస్వాములనవచ్చు, పట్టాదార్లనవచ్చు, లేదా యింకేదైనా పేరుతో పిలువవచ్చు. కాని వీరందరు తమకు వున్న 10, 20, 30, 50 ఎకరాలు స్వంత సేద్యం చేసుకోలేక వేరే భూస్వామికి ఇచ్చి వుంటారు. ఈ పట్టాదార్లంతా విద్యావంతులుకాదు. కనుక మార్చి 11 వరకు ముద్దతు వుందని వాళ్ళకు తెలియదు. కనుక ఈ బీద పట్టాదార్లకు అనుకూలముగా 6 మాసాలకు బదులు ఒక సంవత్సరము వరకు ముద్దతు ఇస్తే చాలా బాగుంటుందని నేను భావిస్తున్నాను. ఇక రెండో విషయ మేమంటే గరిష్ట పరిమాణము వరకు తీసికోటానికి పట్టాదార్లకు అధికారము వుండగలదు. అంతకుమించి ఎవరు తీసికోటానికి ఏలాటి చట్టమూ అంగీకరించదు. ఎందుకు వాళ్ళు భూస్వాములు, భూస్వాములు అని దుమ్మెత్తి పోస్తారో నాకు అర్థం కావటములేదు. ఈ భూస్వాములు, tenants అని

రెండు వర్గాలుగా భావించి వారిలో వారికి విబేధాలు తీసుకువస్తున్నారు. దాని వల్ల భూస్వాములలో, tenants లో గ్రామాలలో పార్టీలు ఏర్పడగలవు. కనుక ఈ amendment ను 6 మాసాలనుండి ఒక సంవత్సరము వరకు పొడిగించి రైతులకు, భూస్వాములకు రక్షణ కల్గించాలని నేను ప్రార్థిస్తున్నాను.

శ్రీ బి. వి. శివయ్య (మార్టూర్) :- అధ్యక్షా! యీ బిల్లుగురించి, ప్రభుత్వము మనముందు తెచ్చిన amendment గురించి కొన్ని సందేహాలు వస్తున్నాయి. స్వంతముగా పనిచేసుకొనే కౌలుదార్లను, భూఖామందులు, భూస్వాములు యింకా 6 నెలల వరకు వెళ్ళగొట్టవచ్చుని దాని తాత్పర్యముగా కన్పిస్తోంది. కాని ఈ సందర్భంలో ప్లానింగ్ కమీషన్‌వారు దేశములోని అన్ని పరిస్థితులను విచారించి, వారు పొందుపరచిన సిద్ధాంతములో ఈ విధంగా చెప్పారు.

"During the past two or three years, there have been instances in some States of large-scale ejectment of tenants and 'voluntary surrenders' of tenancies. Most 'voluntary surrenders' of tenancies are open to doubt as bonafide transactions and it is desirable that reviews of cases of alleged voluntary surrenders over a period of, say, three years, should be undertaken, and, to the extent necessary action should be taken to restore the tenants."

భూ సంస్కరణలు వస్తాయని ఎప్పుడైతే తెలిసిందో అప్పటినుంచి భూస్వాములు రైతులను వెళ్ళగొట్టుతున్నారు. కొంతమంది భూస్వాములు రైతులవద్ద నుంచి తామే బుద్ధి పూర్వకంగా తొలిగిపోతున్నామని రశీదులుకూడా తీసుకున్నారు. ఈవిధంగా ఎన్నో ఎవిక్షన్సు జరగటం సంభవించినది. కాబట్టి గత మూడు సంవత్సరములలోపల జరిగిన ఎవిక్షన్సును పునర్విచారణ చేసి తొలగింపబడిన రైతులను రెస్టోర్ చేయాలని చెపుతున్నాను. ఇటువంటి పరిస్థితులలో మనము ఈ సవరణబిల్లును పాస్ చేసినట్లయితే ఇంకొక ఆరు నెలల వరకు కౌలుదారులను భూస్వాములు వెళ్ళగొట్టవచ్చుననే తాత్పర్యము కన్పిస్తున్నది. Prescribed manner ప్రకారము యీ రూల్సును చేయక పోవడమువల్ల యీ యిబ్బంది వచ్చినదని ఈ బిల్లుయొక్క ఉద్దేశ్యములను తెలిపే స్టేటుమెంటులో చెప్పారు. రూల్సును ఇంతవరకు తయారుచేయక పోవడానికి ప్రభుత్వ యంత్రాంగములోని లోపమే కారణం. ప్రభుత్వ యంత్రాంగంయొక్క అశ్రద్ధ, అలక్ష్యం వలన వేలాది, లక్షలాది కౌలుదార్లను వెళ్ళగొట్టడం జరుగుతున్నది. ఇది చాలా అన్యాయమని మనవి చేస్తున్నాను.

దక్షిణాదినిగల ఇంకొక రాష్ట్రమైన కేరళలో ఎవిక్షన్సును అపుచేస్తూ ఒక ఆర్డినెన్సును పాస్ చేస్తే మనము యింకొక 6 నెలల వరకు రైతులను వెళ్ళగొట్టవచ్చుననేటటువంటి బిల్లును తీసుకొని రావడము ఎంతో ఆందోళనకు అశాంతికి దారితీస్తుందని మనవి చేస్తున్నాను.

ప్లానింగ్ కమిషనువారు వారినివేదికలలో ఎవిక్షన్సునుఅరికట్టాలని చెప్పారు. రైతు శిస్తు చెల్లించని పక్షంలోనే అతనిని వెళ్ళగొట్టవలెనుగాని యితర కారణాలవల్ల వెళ్ళగొట్టగూడదని ఒక పాలసీని నిర్ణయించారు. కాబట్టి గత మూడు సంవత్సరాలుగా జరిగిన ఎవిక్షన్సును పునర్విచారణ చేయవలసినదని తెలియ చేస్తున్నాను. లేనిచో యిది ఎంతో అశాంతికి ఆందోళనకు దారితీయ కలదని నాకుగల భయ సందేహాలను తెలియచేస్తున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు (మంథాని) :- అధ్యక్షా, హైదరాబాదు టెనెన్సీ ఆక్టులోని 44 వ సెక్షనుకు ప్రభుత్వమువారిచే తీసుకొనిరాబడినటువంటి ఎమెండ్ మెంటుపైన చర్చ జరుగుచున్నది. ప్రతి పక్ష సభ్యులు ప్రభుత్వమువారు యీ ఎమెండ్ మెంటును తీసుకొని రావడంలో ఏవో కొన్ని మోటివ్స్ ఉన్నాయని జమీందారులకు పెద్ద పెద్ద భూస్వాములకు భూములను కట్టబెట్టడానికి వారికి సహాయం చేయడానికి యీ బిల్లు సహకారి అవుతుందని వారి prescribed manner లో ఎన్ని తిట్లు ఉన్నాయో అన్ని తిట్లను తిట్టి పోశారు. కాని నేను మొట్టమొదట వారికి ఒక ఎప్పీలు చేయదలచుకున్నాను. మనమందరము ఇక్కడ లెజిస్లేటివ్ ఎసెంబ్లీగా ఉన్నాము. మనము ఇచటకువచ్చి శాసనములను నిర్మించవలసివున్నది. అన్ని విషయములను మనము లెజిస్లేటర్ల హోదాలో పరిశీలించవలసి ఉన్నది. ఈ విషయాన్ని గుర్తించుకుంటే యిన్ని తిట్లకు ఇన్ని దుర్భాషలకు అవకాశము ఉండకపోయేది. మనముందున్న సవరణబిల్లు ఏ పనికై ఉద్దేశింపబడి ఉన్నదో ముందుగా గమనించాలి. హైదరాబాదు టెనెన్సీ ఆక్టులోని 44 వ సెక్షనుకు ఉద్దేశింపబడిన యీ సవరణ ఎవరికొరకు చేయబడుతున్నది అనే విషయాన్ని గమనించవలసి ఉన్నది. ఈ సవరణవల్ల లాభముపొందేవారు ఎవరు? వారు జమీందారులు, మక్తేదారులు, లేక వేలాది ఎకరాలుకలిగిన పెద్ద భూస్వాములు అనేవిషయాన్ని గమనించవలసి ఉంది. ఎంతపరిమితి గల భూమి ఒక భూస్వామి ఉంచుకొనవచ్చునో అనేది యీ శాసనముద్వారా నిర్ణయింపబడిఉంది. సెక్షను 44 (1) లో యీ విధముగా ఉంది,

"Subject to the provisions of Sub-Section 8 a land holder who on the date on which the Hyderabad Tenancy and Agricultural

Lands Amendment Act of 1954 comes into force, is already cultivating personally an area equal to three times the family holding for the local area concerned, and who in good faith required land leased out to a protected tenant for cultivating personally".

ఈ మొదటి కండిషన్ ప్రకారము రెండు విషయాలు తెలుస్తున్నాయి. భూస్వామి అనే శబ్దం చాలా అన్‌హాపీగా ఉంది. భూస్వామి అనగానే పెద్ద జమీందారో, మక్తేదారో మన కల్పనా పథంలో నిలబడుతాడు. భూస్వామి అంటే ఎవరో, కౌలుదారు అంటే ఎవరో యీ శాసనములో నిర్వచింపబడిఉంది. భూమి స్వంతదారును భూస్వామి అంటారు. అతని భూమిని సాగుచేస్తున్న వారిని కౌలుదారు అని నిర్వచించారు. ఇంతేనేకాని భూస్వామి అనగానే ఏ పెద్ద జాగీరుదారో మక్తేదారో అని భావించడం పొరపాటు. భూస్వామి అనే శబ్దానికి ఎంతో ఓడియం ఉన్నది. ఆ విధమైన అభిప్రాయాలతోనే బయట ప్లాట్‌ఫారముల మీద ఉపన్యసించే తరహాలో యీ శాసనసభలోకూడా ప్రభుత్వాన్ని విమర్శించబూనడం సరిఅయిన పద్ధతి కాదని మనవిచేస్తున్నాను. ఈ శాసనం ప్రకారము మూడు కుటుంబకమతాల పరిమితికి భూమిని భూభామంతు రెజ్యూమ్ చేయడానికి వీలున్నది. ఐతే చిత్తశుద్ధితో ఆ భూమిని అతడు సాగు చేసుకోటానికి మాత్రమే భూమిని రెజ్యూమ్ చేయవచ్చునని, లేకపోతే చేయరాదని స్పష్టముగా చట్టంలో ఉంది. ఐతే మన మిత్రులు జనరలుగా భేదఖలీలు జరుగుతున్నాయని భూస్వాములు సామదాన భేద దండోపాయములను ఉపయోగించి భూములను బేదఖల్ చేస్తున్నారని విమర్శించారు. బేడఖల్ అనేది ఒక ప్రత్యేక మైన విషయం. అది ప్రత్యేకముగా టాకిల్ చేయవలసిన సమస్య. అక్కడక్కడ బేదహాలీలు జరుగుతుండ వచ్చును. గాని ప్రతిపక్ష సభ్యులు చెప్పినంత విరివిగా జరగడం లేదు. ఇది మానవ స్వభావంలో ఉన్నటువంటి విషయం. ప్లాటుఫారముల మీద కమ్యూనిష్టు సిద్ధాంతాలను ఏకరవు పెట్టేవారుకూడా తమ కౌలుదారులను బేదఖల్ చేసేటటువంటి నిదర్శనములు లేకపోలేదు. ఈ ఎవిక్షన్సు సమస్యకు, 44వ సెక్షనుకు లంకె పెట్టవద్దని కోరుతున్నాను. ఆయా విషయములను గురించి చర్చిస్తున్నపుడు సందర్భ శుద్ధి వాస్తవికతలను దృష్టియందుంచుకొని చర్చ చేయవలసినదని తమ ద్వారా మన మిత్రులకు ఎప్పీలు చేసుకుంటున్నాను.

తరువాత మూడవ సబ్ సెక్షనులో యిలా ఉంది.

"Nothing in Sub-Section (1) shall entitle the land-holder to resume more than a family holding, unless the income by the

cultivation of such land will be the main source of income of the land-holder for his maintenance."

భూస్వామికి ఇంకొక సోర్సు ఆఫ్ ఇన్‌కం ఉన్నట్లయితే అతనికి భూమిని రెజ్యూమ్ చేసుకునే హక్కు ఉండదని మూడవ సబ్‌సెక్షనులో చాలా స్పష్టముగా చెప్పబడిఉన్నది. ఐతే దీనిని అసలు చేయడంలో కొన్ని చిక్కులు ఉంటే ఉండవచ్చు. కండ్లుమూసుకొని శాసనములలో ఉన్నది గమనించకుండా పనిచేసేటటువంటివారికొరకు శాసనములను తయారు చేయరు అనే ఒక సూత్రము ఉన్నది. ఇచట ప్రభుత్వాన్ని విమర్శించే బదులు నాయకులు అనిపించుకొనేటటువంటివారు యీ శాసనముద్వారా కౌలుదార్లకు ఎంతవరకు లాభము కలుగుతుంది, అనే విషయాలను రైతాంగానికి తెలియచెప్పుటకు ప్రయత్నము చేయవలెనే కాని శాసనములు యింప్లిమెంటు కావడంలేదని శాసనసభలో కింప్లైంటు చేయడంవల్ల యీ శాసనాన్ని అమలుచేయడంలో ఏ విధమైన సౌలభ్యం కలుగదని మనవి చేస్తున్నాను. కాబట్టి యీబిల్లును ఆమోదించినందువల్ల భూస్వాములకు లాభము కలుగుతుందని అనుమానించ నక్కరలేదు. రెండుకుటుంబ పరిమితులకు లోబడి ఒక కుటుంబ పరిమితికి లోబడి భూములున్నవారు చాలామంది ఉంటారు. అట్టి వారికి యీ శాసనము వల్ల వచ్చే ప్రత్యేకమైనటువంటి లాభమేమిలేదు. జమీందారులను, పెద్దపెద్ద భూస్వాములను యింకాపెద్దగా చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నటువంటి విమర్శ అర్థరహితమైన అభియోగమని మనవి చేస్తున్నాను.

ఇంకొక మిత్రుడు 'prescribed manner' అనే పదాలను క్లాజులో నుంచి తీసివేయమన్నారు. ఈ సవరణను వారు ఎందుకు తెచ్చారో తెలియడం లేదు.

మిష్టర్ స్పీకర్ :- ఈ విషయాలన్నీ ఆ amendment వచ్చినప్పుడు మాట్లాడుకోవచ్చు.

శ్రీ పి. వి. నరశింహారావు :- సరే, amendment విషయము తరువాతమాట్లాడతాము. ఇప్పుడు ఈ 44 సెక్షనులో ఉన్నటువంటి provisions ను బట్టి "prescribed manner" అనే శబ్దాలు ఇంతకాలంవరకు ఉన్నాయి. ఈ వేళ amendment వచ్చిన తరువాత ఏమవుతాయనే విషయం శాసన సభ్యులకే వదలివేయవలసి యుంటుంది. ఈ నిమిషంవరకు 'prescribed manner, అనే శబ్దాలు ఉన్నాయి. వీటిని అవిధంగా ఉంచుతూ ఈ వేళ "prescribed manner" క్రింద కొన్ని rules అయినా గాని చేయకపోవడంవల్ల ఈ ఇబ్బందంతా వచ్చింది. ఇది నిజంగా శోచనీయమైన విషయమే. ఎప్పుడైతే

ఈ amendment (1955 amendment) 12–3–1956 తేదీగల Extraordinary Gazette లో publish అయిందో, ఆనాడే దాని rules రావలసి యుండెను. దానికి కొంతవరకు గవర్నమెంటు అధికారులయొక్క అప్రమత్తత, అజాగ్రత్త కారణమని చెప్పడానికి ఏమీ సందేహంలేదు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నేను మంత్రిగారికి ఒక విషయము మనవి చేయ దలచుకొన్నాను. ఈవేళ ఇన్ని తిట్లు మనమీద పడడానికి ఏ ఒక్క అధికారో లేకపోతే సెక్రెటేరియట్‌లో వంకాలక్రింద కూర్చొన్నటువంటి అధికారులో కారకులైనప్పుడు కనీసం అటువంటి అజాగ్రత జరుగకుండా చూచుకోవడం గవర్నమెంటుయొక్క విధిఅయి ఉంటుంది. గనుక ఈ విషయంలో మీరు తగు శ్రద్ధవహించి ఇకముందైనా గాని ఇలాంటి ఎవరో ఒక అధికారిచేసినటువంటి అజాగ్రితవల్ల పార్టీమీద కళంకం రాకుండా, మనము ఏ amendment తీసుకువచ్చినా గాని ఏదో జమిందారులను ఉద్ధరించడానికి తీసుకువస్తున్నారనేటటువంటి విమర్శకు తావు ఇవ్వకుండా మేనము ఈ కట్టుదిట్టాలు చేయాలని మనవిచేస్తున్నాను. ఒక విషయం సభవారు ఆలోచించవలె. మీకు ఈ "prescribed manner" లో rules లేవు కాబట్టి ఈవేళ కేవలం ఆరు నెలలు time ఇస్తున్నాము. నిజముగా complaint గనుక ఉంటె, ఆ భూస్వాములకు ఈవేళ ఒక writ petition గనుక High Court లోకి వెళ్ళితే ఏమవుతుందో మీరే ఆలోచించండి. ఇదివరకు "prescribed manner" అనే దానిక్రింద ఏవిధమైనటువంటి rules లేవు. ఒక భూస్వామి దరఖాస్తు పెట్టదలచుకొంటె, resumption కొరకు, 44వ సెక్షనుక్రింద అతడు ఏమిచేయవలెను? అతని దరఖాస్తు అక్కడ accept చేయరు, 'prescribed manner' లో అదిలేదు గనుక వారి దరఖాస్తు accept చేయనప్పుడు, అతను ఏమిచేయవలెను? అతను గనుక ఈవేళ High Court లోకి పోయి writ petition పెట్టుకొంటె, తప్పకుండా High Court ఇదేమాట అంటుంది. కనుక ఇందులో ఉన్నటువంటి discrepancy తప్పకుండా గమనించతగింది. అతను ఒక citizen. ప్రతి citizen కు ఉన్నటువంటి హక్కులు అతనిలో vest అయినటువంటి హక్కులు అతనికి దొరకవలెను. కాబట్టి ఏనాడైతే మీరు prescribed manner తెలుపుతారో ఆనాటినుంచి ఒక సంవత్సరంవరకు వారిapplicationsమీరు తీసుకోవలసి యుంటుందని తప్పకుండా High Court తీర్పు ఇవ్వవలసియుంటుంది. అందులో ఉన్నటువంటి natural justice, equities ని అనుసరించి తప్ప ఇంకో విధంగా చేయడానికి వీలులేదు. అందువల్ల దీనిని గంభీరంగా ఆలోచించవలసి యుంటుంది. అటువంటి సందర్భాన్ని మనము తెచ్చుకొన్నామా, ఈ

వేళ మన అసెంబ్లీలో 44ఎ సెక్షనులో వచ్చినటువంటి ఒక amendment ను pass చేయడానికి మనము వెనుక ముందు అవుతూ High Court లోకి పోయి మన Legislative efficiency ని అక్కడ చర్చించడానికి పెడతామా, దానిపైన ఏదైనా aspersion వేయడంగాని లేక దానికి వ్యతిరేకంగా High Court లో నుంచి ఒక నిర్ణయం రావడంగాని జరిగితే అది మనకు ఎంత శోభస్కరంగా ఉంటుందో మీరు దీనిని చాలా గంభీరంగా ఆలోచించవలసి యుంటుంది. కాబట్టి ఈవేళ High Court లోగాని ఇతర Tribunals లో గాని మన Legislation పైన ఏవిధమైనటువంటి ఆక్షేపణ రాకుండాలంటే ఈ amendment ను తప్పకుండా ఒప్పుకోవలసియుంటుంది. ఈ amendment ఒప్పుకోవటంవల్ల భూస్వాములు ఇంకా పెద్ద భూస్వాములు కాజాలరు. ఇంతకుముందు ఉన్నటువంటి position లో ఏవిధమైనటువంటి బేధముకూడా రాదు. ఈవేళ general discussion లో కేవలం బేదఖలీలు జరుగుతున్నా యని ఆక్షేపించుచున్నారు, కాని ఈ బిల్లువల్ల ఎవరికీ ఏవిధమైనటువంటి నష్టమూలేదు. భూస్వామికి 44వ సెక్షను ద్వారా ఇదివరలో ఇవ్వబడినటువంటి హక్కు ఏదో ఒక పొరపాటువల్ల ఇంతవరకు అతనికి సంక్రమించలేదు. ఆ హక్కును అతను వినియోగించడానికి అతనికి ఇదివరకు అవకాశము దొరకలేదు. కాబట్టి ఇదివరకు ఒక సంవత్సరం వరకు ఉన్నటువంటి అవ కాశాన్ని సగముచేసి, మొత్తానికి పొరబాటు ఎవరిదైనా గాని ఈవేళ భూస్వా మికే మనము కొంత నష్టము చేస్తున్నామన్నమాట. ఒక సంవత్సరం ఇచ్చి నటువంటి గడువును ఆరునెలలకు దించివేస్తున్నాము. దానివల్ల equities ఏవిధంగాను effect కావు. కౌలుదార్లకు ఏవిధంగాను నష్టం కలుగదు. అది కేవలం పరిహారానికి చెప్పుకొనేమాట అయితే నేను మనవిచేసేదేమీలేదు. కాబట్టి amendment లో ఏవిధమైన reactionary tendency లేదని మనవిచేస్తూ ఇందులో ప్రమాద వశాత్తు జరిగినటువంటి పొరబాటును మనము సవరించుకోకపోతే High Court సవరిస్తుంది. High Court వరకు పోయే టటువంటి అవకాశాన్ని తీసుకొనిరాకుండా, భూమిని నిర్దుష్టంగా చేసేవిధంగా దానిని ఇక్కడే సవరించవలెనని మనవిచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ సి. రాజేశ్వరరావు (చొప్పదండి):— అధ్యక్షా, ఈ సవరణ గురించి చాలామంది గౌరవ సభ్యులు తమ అభిప్రాయాలు తెలిపారు. ముఖ్యంగా Treasury Benches నుంచితెలుపబడిన అభిప్రాయాలలో కొన్ని చాలా ముఖ్యమైన అభి ప్రాయాలు ఉన్నాయి. వాటిని గురించి మా అభిప్రాయాలను సుస్పష్టం చేయడం చాలా అవసరము. కౌలుదార్లకు, భూస్వాములకు ఉన్న సందర్భా లను బట్టి, చట్టములో ఏర్పాటు చేయబడిన క్లాజులను పరిహారానికి వినియో

గించుకొంటూ ఈ విధంగా మాటి మాటికి భూస్వాములు అనే పేరట కౌలుదార్లకుకూడా రక్షణ కలిగిస్తున్నప్పుడు, దానియొక్క అవసరాన్ని, ప్రాముఖ్యతను, legal గా ఉన్నటువంటి ప్రత్యేకతను గుర్తించకుండానే తోసివేస్తున్నారనేటటువంటి ఆరోపణలు ఉన్నాయి. కాని ఈ సందర్భంలో తమకు, తమ ద్వారా Treasury Benches వారికి ఒక చిన్న విషయాన్ని మనవి చేయడం చాలా అవసరం అనుకొంటాను. ముఖ్యంగా చిన్న భూస్వాములు స్వంత సేద్యము చేయకుండా, ఒక కుటుంబ కమతము, రెండు కమతాలు మూడు కమతాలు మాత్రమే ఉంచుకొని వేరే ఉద్యోగాలు చేస్తూ ఉన్నటువంటివారికి వేరే ఇతర సౌకర్యాలు లేకపోవడంవల్ల, వారు అంతకుముందు వ్యవసాయము చేయకపోయినప్పటికినీ, తిరిగి తమ భూములను ఆక్రమించుకొని స్వంత సేద్యం కొరకు, వాస్తవంగా ఆ భూములను చేద్దామనుకొంటె, దానికి అడ్డుపడే ప్రతిపక్ష సభ్యులు ఎవరూ లేరని మీకు మనవి చేస్తున్నాను. అటువంటి సవరణలను అంగీకరించడంలోను గత చట్టములు తయారైనప్పుడు కూడా ప్రతిపక్ష సభ్యులు వాటిని అంగీకరించారు. ఇదివరలో హైదరాబాదు శాసనసభలో ఈ సవరణ వచ్చినప్పుడు, ప్రతిపక్ష సభ్యులు సుస్పష్టంగా ప్రకటించారు. ఏమని? 'మూడు కుటుంబ కమతాలవరకు బేదఖలు చేసే అధికారం చిన్న భూస్వాములకు ఇస్తున్నాము' అని. కాని దీనిని వినియోగించుకొని పెద్ద భ్వూములు తమ భార్యా పిల్లల పేరట పంపకాలు చేసుకొని అందరుకూడా చిన్న భూస్వాములుగా నటించి, నమోదులు చేయించుకొని తమకు ఇష్టం వచ్చినట్లుగా కౌలుదార్లను బేదఖలు చేస్తున్నారు. చిన్న భూస్వాములకు, వాస్తవంగా తమ భూములను స్వంత సాగుచేసుకొంటామనే వాళ్ళకు న్యాయమైన హక్కు ఏదైతే ఈ చట్టములో కల్పింపబడినదో, దానిని పెద్ద భూస్వాములు స్వార్థంకొరకు వినియోగించుకొని కౌలుదార్లను బేదఖలు చేస్తున్నారు. ఒక సంవత్సరం గడువుకూడా సరియైనది కాదని భావించవలసి యుంటుంది. ఒక సంవత్సరం గడువు పెట్టినప్పటికినీ, ఈ సమస్యను త్వరగా పరిష్కారం చేసి ఇకముందు ఈ చిక్కులు లేకుండా, శాశ్వతమైన హక్కులు వారికి సంక్రమించాలని భావించదగింది. అందరు ఆ విధంగా జరుగుతుందని ఆశించాము. ప్రభుత్వము ఒక సంవత్సరం లోగా తగిన rules తయారు చేసి, వాస్తవంగా తమ స్వంత సేద్యంకొరకు బేదఖలు చేసుకొని అనుభవిస్తామనేవారికి ఆచరణలో న్యాయమైన హక్కు సంక్రమిస్తుందని అందరం ఆశించాము. కాని జరిగింది ఏమిటి? ఆలాంటి rules ప్రభుత్వము తయారుచేయలేదు. చట్టం చేసినప్పటికినీ, ఒక సంవత్సరం కాలము గడచినప్పటికినీ, rules తయారు చేయలేదు. ఈ మధ్య కాలంలో భూస్వాములు, మొత్తం దేశ

వ్యాప్తంగా, ఇదే ఒక పనిగా పెట్టుకొని తమ భూములను పంపకాలు చేసుకొని, తమ భార్యా, పిల్లల పేరట, బంధువుల పేరట బినామీ పట్టాలు చేయించుకొని, 2, 3 కుటుంబ కమతాలకంటె ఎక్కువగా తమ పేరట నమోదు చేయించుకోలేదు. ఈ విధంగా ఒక్క కరీంనగర్ జిల్లాలోనే కాదు, మొత్తం తెలంగాణా వ్యాప్తంగా జరిగిందనే విషయం ఇంతకుముందు ప్రతి పక్ష సభ్యులపైన ఆరోపణ చేసిన మిత్రులకు తెలియనిది కాదు. ఇది అందరు చూస్తున్నటువంటి విషయమే. ఈనాడు చట్టములో ఒక technical difficulty ఉన్నది కాబట్టి Legislative Assembly యొక్క సామర్థ్యతను కోర్టులకు పోనివ్వకుండా, దానిపైన aspersions రానివ్వకుండా మనము సక్రమంగా దీనిని సర్దుకోవలెననేటటువంటి ఒక legal వాదన, ఒక academic వాదన తీసుకరావడం జరుగుతున్నదేగాని దీనివల్ల ఏమీ ప్రయోజనం లేదు. చట్టములో ఉన్న బలహీనతను భూస్వాములు ఏవిధంగా వినియోగించుకొంటున్నారో, ఈ చట్టానికి వ్యతిరేకంగా కౌలుదార్లను ఏ విధంగా తొలగిస్తున్నారో దానిని గమనించి, ప్రభుత్వము ఈ అన్యాయాన్ని అరికట్టుటకు తగిన చర్చలు తీసుకోవలసియుంటుందనే విషయాన్ని బాధ్యతగా సభ్యులు విచారించినట్లు నాకు కన్పడడం లేదు. ఈ సంవత్సరం గడువులోగా ప్రభుత్వము తగిన rules తయారుచేయకుండా దీనిని అట్లే పెట్టడంలో ఏమైన అర్థం ఉన్నదా ? ఈ విషయంలో petitions కూడా వచ్చాయి. ఒక సంవత్సరం ప్రభుత్వము ఊరకే చూస్తూ కూర్చొని, ఆలాంటి petitions వచ్చినప్పుడు, వాటిని dispose off చేయకుండా, rules చేయకుండా ఉన్నదంటె దానిలో అర్థమేమిటి ? నిజంగా, భూస్వాములు తమ భూములను పంపకాలు చేసుకొని బినామీ పట్టాలు చేయించుకొని, చిన్నచిన్న భూస్వాములుగా మారి, కౌలుదార్ల ప్రయోజనాలకొరకు చిన్న భూస్వాముల ప్రయోజనాల కొరకు ఉన్నటువంటి ఈ clause ను దుర్వినియోగం చేసి స్వార్థపరులుగా తమ కౌలుదార్లను బేదఖలు చేసి భూములను సంపాదించుకొనేటందుకు ఇది తోడ్పడుతున్నదనేటటువంటి అనుమానం కలుగక తప్పదు. కాబట్టి ఈ విషయం గురించి మనం విచారించవలసిన అవసరం ఉన్నది. ఈ విషయంలో ఏలాటి rules లేకపోవడంవల్ల, ఆచరణలో పెద్ద భూస్వాములందరు చిన్న భూస్వాములుగా మారిపోయారు. ప్రతిచోట, ప్రతి జిల్లాలో కూడా ఈ విధంగా జరుగుతున్నది. కాబట్టి ఈ పరిస్థితులలో ఈ సవరణ తీసుకరావడంవల్ల సూత్రప్రాయంగా benefit ఏమీలేదు. జమిందారీ, మక్తాదారీ విధానము ఇదంతా ఇప్పుడు పోయిదాయి. అటువంటి విధానాలకు వ్యతిరేకంగా అందరు

సభ్యులు కలిసి చర్యలు తీసుకొన్నామనే సంగతి గౌరవ సభ్యులందరికి తెలుసు ననుకుంటాను.

ఈ నాడు తీసుకొనే చర్య ఆచరణలో విఫలంచేసి భూస్వాములకు ఉపయోగపడే విధంగా తిప్పేపద్ధతిలో సాగుతూంటే, అటువంటిదానిని ప్రతిపక్షమే కాదు. ట్రెజరీ బెంచెస్‌వారుకూడా, ప్రజాస్వామ్య దృక్పధంతో కౌలుదార్ల హక్కులు రక్షించుటకు వాస్తవ పరిస్థితులు ఆలోచించి చేయవలసి యున్నది. మొన్ననే గౌ॥ మంత్రిగారు, మూడునాలుగు నెలలో సమగ్రంగా భూసంస్కరణలు తేబోతున్నామని చెప్పారు. సమగ్రంగా భూసంస్కరణలు తేవటం అవసరమే. అది చాలాకాలంనుంచి కోరుతున్నాం. తెలంగాణాలో భూసంస్కరణలు చేశారు. ఆంధ్ర ప్రాంతంలో కూడ అటువంటి చట్టం రావలసి యున్నది. ఇప్పుడు చేయవలసినది, ఈ రెండు ప్రాంతాలవి కోడీకరించి, ఏమైనా కొత్తమార్పులు ఉంటే చేసి, మంత్రిగారు ఒక సమగ్ర మైన చట్టం తీసుకువస్తే, దానిని అందరు చదివి అర్థంచేసుకొని వాటిని చక్కగా అమలు పెట్టుటకు ప్రయత్నం చేస్తాయడం. కాని యిప్పుడు ఈ సవ రణ తీసుకువచ్చి యింకొక అయిదు నెలలో, ఆరునెలలో అవకాశం యిస్తే తమ స్వంత సాగుకొరకు 3 కుటుంబ కమతాలవరకు ఉంచుకొంటున్నామని, అందులోని కౌలుదార్లను బేదఖలు చేయుటకు అవకాశం ఉంటుంది. దీనివలన కొత్తగా అటువంటి పరిస్థితి create చేసే అవకాశం ఉన్నది. ఈ విధంగా కొన్నిసంవత్సరాల తరబడి బేదఖలు చేయటానికి భూస్వాములు ఆచరణలో యీ అవకాశాలను ఉపయోగించు కొంటున్నారు. కాబట్టి ఈ పద్ధతులవల్ల జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావటానికి మేము ప్రయత్నిస్తున్నాము. అంతేగాని ఏవో సవరణలు తెచ్చి అనవసరంగా ఏవో platform ఉపన్యాసాలు యిచ్చి, గల్లంతు చేయుట మాఉద్దేశం కాదు.

ఇంతవరకు వాస్తవంగా జరుగుతున్న పరిస్థితులు ఏమిటో విచారించి గౌ. మంత్రిగారు, ట్రెజరీబెంచెస్‌లో బాధ్యతగల వారు, తగిన సమాధానం యిచ్చి, ఆ విషయాలన్ని మాకు బోధ చేయించి, ప్రజలకు అనుకూలంగా ఈ సవరణలు ఉపయోగ పడేటట్లు చేసి, ప్రజలకు విశ్వాసం కలిగిస్తే మా కేమీ అభ్యంతరంలేదు.

ఆర్థిక మంత్రి ( శ్రీ కె. వెంకటరావు ): అధ్యక్షా, ఈ బిల్లుమీద యింతవరకు 11 గురు గౌ. సభ్యులు మాట్లాడారు. దీనిని పాస్ చేయుటకు 11 నిమషాలు కూడ పట్టదనే ఉద్దేశంతో వ్యవధిలేకుండా దీనిని ప్రవేశ పెట్టడం జరిగింది, నాకు యిక్కడ ఉండే రివెన్యూ సిస్టములో అనుభవం లేక పోవటంవల్ల,

ఇక్కడ చెప్పిన ఉపన్యాసాల వల్ల, అన్యాయం చేస్తున్నామేమోనని మనస్సులో బాధ కలిగి మళ్ళీ దానికి సంబంధించిన కాగితాలన్నీ చదివి, చెప్పగలిగిన వారి సలహాలు తీసుకొని ఆలోచించాను. కాని ఇక్కడ యిచ్చిన ఉపన్యాసాలకు, ఈ బిల్లు ద్వారా చేయ సంకల్పించిన సవరణకు సంబంధం ఉన్నట్లు నాకు గోచరించలేదు. ఏ భూస్వామివద్ద ఎంతెంత భూమి ఉన్నది, రక్షిత కౌలుదార్లు ఎంతమంది ఉన్నారు, మిగిలిన కౌలుదార్లుఎంతమంది ఉన్నారు ఈ వివరాలన్నీ యిదివరకే డిప్యూటీ కలెక్టర్లవల్ల రికార్డు అయి ఉన్నవి. తిరిగి ఈ బిల్లు ద్వారా ఏర్పడే పరిస్థితులను ఆధారం చేసుకొని బేదఖళ్లు చేయుటకు ఆస్కారం ఉన్నట్లు కనిపించదు. మూడు family holdings వరకు ఒక మనిషి పెట్టుకొన వచ్చును. Family holding 20 ఎకరాలని ఉంటే, ఒకనికి మొత్తం భూమి 60 ఎకరాలున్నప్పుడు, 3 ఫామిలీ హోల్డింగ్సుకు సరిపడ అనగా $3 \times 20 = 60$ ఎకరాలు అట్టి పెట్టుకొనవచ్చును. అతని వద్ద మొత్తం భూమి 70 ఎకరాలుంటే 60ఎకరాలు అట్టిపెట్టుకొని 10 ఎకరాలు వదిలి పెట్టాలి. ఈ 10 ఎకరాలు ఏ భూమి వదలి పెట్టాలి, 60 ఎకరాలు ఏ భూమిఉంచుకోవాలి అనేది గుర్తింపులోకి తీసుకువచ్చేది 44వ సెక్షను. దీనిని exercise చేయుట తప్ప యింకొక రకంగా బేదఖళ్ళకు, ఎవిక్షన్సుకు ఈ బిల్లుదోహదం చేస్తుందని అనుకొనుట పొరపాటు అని నాకు గోచరిస్తోంది. ఇప్పుడు ఈ అమెండ్ మెంట్ ఎందుచేత కావలసి వచ్చినదంటే—ఒక సంవత్సరం లోపల ఫలాని పద్ధతిగా family holdings కు భూమిని choose చేసుకోవచ్చునని ఉంటే, ఆ ఫలాని [illegible] యింతవరకు ప్రచురించలేదు. తప్పనండి, మంచిఅనండి, ఆ పని జరగక పోవడంవల్ల ఈ అమెండ్ మెంట్ తీసుకు రావలసి వచ్చింది. ఈ సవరణ చేయకుండా ఊరుకుంటే ఏమి జరుగుతుందండీ అని నరసింహా రావుగారు అడిగారు. ఏ భూస్వామి అయినా ఏ భూమి ఉంచుకోనవలెనో, దేనిని వదిలి పెట్టవలెనో తనకు తెలియదని, ఎలా file చేయవలెనో తెలియనందున మాట్లాడక ఊరుకున్నానని చెప్పవచ్చును. తరువాత కోర్టుకు వెళ్ళితే, వాళ్ళేమో ప్రభుత్వం దీనికి సంబంధించి రూల్సు ప్రచురించలేదు గనుక ఆ భూస్వామి 10 ఎకరాలో, 20 ఎకరాలో. ఏడాదో నాలుగేండ్లో అనుభ వించవచ్చుననవచ్చును. ఏ ఉద్దేశంతో బేదఖళ్ళను ఆపి ఈ సమస్యను పరిష్కారం చేద్దామని మిత్రులు అనుకుంటున్నారో, యివాళ ఈ అమెండ్ మెంట్ పాస్ కాకపోతే, ఆ ఉద్దేశం నెరవేరటం కష్టం అవుతుందని గుర్తించగోర్తాను. ఒకసారి బిల్లు పాస్ అయి, ఇన్ని ఫామిలీ హోల్డింగ్సు ఉండాలని సీలింగు నిర్ణయం జరిగిన తరువాత procedural matters కు సంబంధించి ఈ అమెండ్ మెంటు తేబడినది. ఈ stage లో అసలు

fundamental గా మూడు family holdings ఉండకూడదని ఒక అమెండ్ మెంట్ యిచ్చారు. ఇప్పుడా ఇటువంటి అమెండ్ మెంటుకు సమయం? ఇంకొక అమెండ్ మెంట్ ఏమని ఇచ్చారంటే - అసలు 18 మాసాలు గడువు పెట్టాలంటే అది 6 మాసాలు చేయాలని, అనగా యిదివరకు ఇచ్చిన extra 7 మాసములలో 1 మాసం అయిపోయినది. ఆ 7 మాసాలు extra 6 మాసాలకు తగ్గించవలెననా యీ అమెండ్ యిచ్చినది? దేముడుఅంటే నమ్మరుగాని మిత్రులు, యిటువంటి అమెండ్ మెంటును ఆమోదించాలంటే ఇంకొకరు ఉద్భవించి కేలెండరును వెనక్కి త్రిప్పగల సమర్థత గలవారై ఉండాలి. ఇంకెవరికీ ఇటువంటి అమెండ్ మెంట్ ను ఆమోదించటం సాధ్యంకాదు. ఈ బిల్లునుగురించి యిటువంటి ఆలోచనలు చేయనవసరం లేదు. ఈ సీలింగు యివాళ నేనువచ్చి పెట్టినదికాదు. పాత శాసనసభ నిర్ణయం చేసింది. Family holdings సీలింగుక్రింద భూస్వామి ఏభూమిని తీసుకొంటాడో, అది ఒక form లో చెప్పమని అడుగుటకే యీ అమెండ్ మెంట్ ఉద్దేశింపబడింది. ఇచ్చిన కాలపరిమితి అయిపోయినందువల్ల దీనికి 5 నెలలు ఎక్కువకలపటం జరుగుతోంది. ఈ సందర్భంలో యిదివరకు చేసిన శాసనమునే మార్చుటకు ప్రయత్నించేస్తే, అది నేను అర్థంచేసుకొనలేను. ఇందులో భూములులేని బీదవాళ్ల ప్రసంగతిలేదు. భూములులేని బీదవారు కోటానుకోట్లు ఉన్నారు. వారు ఈబిల్లులోకిరారు. ఇది భూములు ఉన్నవారి కొరకే. సీలింగ్ పరిశీలన యిప్పుడుకాదు. 5 ఎకరాలు మా డెల్టాలోఉంటే భాగ్యవంతుడు. హైదరాబాదు ప్రాంతంలో 50 ఎకరాలున్నా భాగ్యవంతుడు కాడు. అవన్నీ పరిశీలించి సమగ్రంగా తరువాత ఒకచట్టం తీసుకురావలసి యున్నది.

ఆ సందర్భము వచ్చినప్పుడు యీ ఉపన్యాసాలన్నీ పనికి వస్తాయి కాని, యీ రోజున చాలా పరిమితమైన ఉద్దేశ్యముతో చేసేదానికి బహుళ వ్యాపకత్వం కలిగించి యీ బిల్లుమీద యింతవిమర్శన అవసరము ఉన్నది అని నేను అనుకోను. అందువల్ల నేను సభ్యులను కోరేది ఒకటే. ఈ Amendment, consequential amendment; ఉన్న చట్టాన్ని అమలులోనికి తీసుకుని రావటానికి ఉద్దేశించ బడింది. అందులో రూల్సు frame చేసి తీరాలి అని అదే సెక్షనులో ఉన్నది. Clause 4 చూడండి. ఇందులో "Shall frame rules" అని వున్నది. ఇది చేయకుండా ప్రభుత్వము escape కావటానికి వీలులేదు. అందువల్ల Adhoc amendment వల్ల సరిచేసే మార్గము ఏమీలేదు. దీనిని ఒక్క మార్గములోనే సరిచేయాలి.

ఆ ఒక్క మార్గము ఇది! ఇప్పుడు ప్రభుత్వం తీసుకొనివచ్చిన amendment లో ప్రత్యేక ఉద్దేశ్యములు కూడ లేవు. ఎవ్వరికినీ ప్రత్యేకమైన ఉపకారము కలిగించటానికి వీలులేదు. మామూలుగా ఉన్న భూస్వామిఅంటే ఎవరు? అలాంటి భూస్వాములు యీ దేశములో ఎంతమంది ఉన్నారు. వారిమీద చర్యతీసుకోటానికి ప్రభుత్వం సిద్ధముగానే ఉన్నదే! ఆ పరిమితి ఏదో నిర్ణయించుకో బోతున్నామే! హైదరాబాదు ప్రభుత్వమువారు ఎప్పుడో నిర్ణయించారుకదా! అంతేకాని వూరకనే భూస్వాములు, భూస్వాముల పక్షము అంటే, వీరు అందరు ఎక్కడనుంచి వస్తున్నారు? ఇప్పుడు నాకు 25 ఎకరాలు భూమి ఉన్నది. అంటే నేను భూస్వామినేనా? అయితే ఒకరి దృష్టిలో అయియుండవచ్చు. అరవై ఎకరాలు గలిగిన బస్వామనయ్యగారు ఉన్నారు. ఆయనకూడా భూస్వామేనా? అంటే వీరేకాదు. ఎదో ఉదహరణకు చెప్పాను. కాబట్టి యీ నిర్ణయానికి పరిమితి ఎక్కడ? అందుచేత ceiling అనేది నిర్ణయించుకుని, దానికి తగిన వ్యవహారము చూచుకుని బందోబస్తు చేస్తూనే ఉన్నాము. ఎక్కడైనా ఆభూమిని దుర్వినియోగము చేసిఉంటే, దానిని అడ్డుకొట్టటానికి ప్రభుత్వము సిద్ధముగానే ఉన్నది. కాని యీ amendment కు యింత విస్తృతమైన భావాన్ని కల్పించి, యిందులోనికి పేదవాణ్ణి, ప్రజానీకాన్ని, ప్రపంచములో ఉన్నవారినందరిని తీసుకొని వచ్చి, యిక్కడ ఏదోఒక పెద్దఘోరమైన ప్రమాదం జరుగబోతున్నదనేస్వరూపము కల్పించడము న్యాయము కాదని మనవిచేస్తూ యీ amendment ను సభ వారు అంగీకరించ వలసిందని కోరుతున్నాను.

MR. SPEAKER : The Question is :

"That the Hyderabad Tenancy and Agricultural Lands (Andhra Pradesh Amendment) Bill, 1957 be taken into consideration atonce."

The motion was adopted.

*Clause 2.*

మిస్టర్ స్పీకర్ : బిలులోని రెండవ క్లాజుకు కె. యల్. నరసింహారావుగారు ఒక amendment యిచ్చారు.

SRI K. L. NARASIMHA RAO (YELLANDU-GENERAL) : I am not moving my amendments.

MR. SPEAKER : The question is :

'That clause 2 stand part of the Bill.'

The motion was adopted.

Clause 2 was added to the Bill.

*Cause 1.*

MR. SPEAKER: The question is:

"That clause 1 and the Preamble stand part of the Bill."

The motion was adopted.

Clause 1 and the Preamble were added to the Bill.

SRI K. VENKATA RAO: I, beg to move Sir.

"That the Bill be passed into law."

MR. SPEAKER: The question is:

"That the Bill be passed into law."

The motion was adopted.

The Bill was passed into law.

## MESSAGE FROM THE GOVERNOR

MR. SPEAKER: I have to announce to the House that the following message dated the 14th March, 1957, has been received from the Governor of Andhra Pradesh :–

" In pursuance of clause (3) of Article 207 of the Constitution of India, I, C. M. Trivedi, Governor of Andhra Pradesh, hereby give my recommendation for the consideration of the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Amendment) Bill, 1957 by the Andhra Pradesh Legislative Assembly."

## THE MADRAS ESTATES (ABOLITION AND CONVERSION INTO RYOTWARI) (ANDHRA PRADESH AMENDMENT) BILL, 1957.

SRI K. V. RANGA REDDI: Sir, I beg to introduce the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Amendment) Bill, 1957 and move that the Bill be referred to a Select Committee.

MR. SPEAKER: The motion moved:

శ్రీ బి. శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం-జనరల్):—అధ్యక్షా, ఈ Estates Land Act కు సంబంధించిన మొదటి amending Bill ను యిప్పుడు మరల ప్రభుత్వము ప్రవేశపెట్టి, దీనిని సెలెక్టు కమిటీకి పంపవలెనని మంత్రిగారు కోరుతున్నారు. అయితే సాధారణముగా ప్రభుత్వము తరఫున ఒక బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టేటప్పుడు అది ఎందుకు ప్రవేశపెట్టుతున్నారు. దానికి గల object ఏమిటి, అనే వివరాలతో సభవారి ఎదుట పెట్టకుండానే, మీరు ముందు మాట్లాడండి, తరువాత మేము చర్చచేస్తాము అని వెంకట్రావుగారు

చెప్పడమనేది సరియైన పద్ధతి కాదని అధ్యక్షులవారి దృష్టికి తెస్తున్నాను. ప్రభుత్వము ఏదైనా బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టేటప్పుడు దానికి సంబంధించిన బోగట్టా అంతా ముందుగా సభ్యులకు అందజేయవలసివున్నది. అప్పుడే ఆ బిల్లును సమగ్రంగా చర్చించటానికి వీలు అవుతుంది. కాని యిప్పుడు అలాంటిది జరగలేదు. ఇప్పుడు యీ బిల్లుకు సంబంధించినంతవరకు 1936 వ సం॥రపు Category Estates ను abolish చేయటానికి ప్రభుత్వము అధికారము తీసుకుంటూ, 1956 వ సం॥పు యాక్టు క్రిందకు రానటువంటి estates అన్నింటికీ గూడ అది వర్తింపజేయాలని దీనిని ప్రవేశపెట్టుతున్నారు. 1936 వ సం॥లో చేసిన చట్టము ప్రకారము estates గా పరిగణించబడినవి ప్రభుత్వము తీసుకుంటామని బిల్లును ప్రవేశపెట్టినప్పుడు, 1936 Category Estates మన ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని ఉన్నవి; వాటికి సంబంధించి తెలంగాణలో ఉన్న పరిస్థితి ఏమిటి, అనే వివరాలుగల బోగట్టా మన ఆంధ్రజిల్లాలలో కూడ ఎన్నివున్నవో తెలియదు. కనీసము అటువంటి బోగట్టా అయినా సభ్యులకు అందజేయవలసిన అవసరము ఉన్నది. 1956 వ సం॥లో యీనాముల విషయములో ఒక బిల్లును సభలో ప్రవేశపెట్టినప్పుడు, వారు సెలెక్టు కమిటీలో సభ్యులు వాటి బోగట్టానుగురించి అడిగినప్పుడు, యివ్వలేదు. ఆ కారణముచేత Select Committee వారు ఆ బిల్లును సంపూర్ణముగా చర్చించటానికి అవకాశము లేకపోయింది. అందువల్ల ఒక సమగ్రమైన బిల్లు యీనాముల విషయములో ప్రభుత్వము తయారుచేయించి [illegible] పెట్టలేకపోయింది. అందులో ఆంధ్రదేశములో ఉన్న యీనాములది చాలా క్లిష్టమైన సమస్య అని అందరికీ తెలిసినవిషయమే. ఇది మన ఆర్థిక మంత్రి కళా వెంకటావుగారికి కూడ తెలియకపోలేదు. ఇలాంటి క్లిష్ట సమస్యలను గురించి ప్రభుత్వము బిల్లులను ప్రవేశపెట్టేముందు సభ్యులకు వాటిని గురించిన బోగట్టా అంతా అందజేస్తేనే, అప్పుడు ఆ బిల్లులు ఏవైనావస్తే, వాటిని సంపూర్ణముగా చర్చించటానికి అవకాశము ఉంటుంది.

ఇప్పుడు ఈ యీనాముల విషయమై 1936 చట్టానికి, 1956 చట్టానికి సంబంధించి రైతులు, సామాన్య ప్రజలు, శాసనసభ్యులు అనేక విషయాలు అడుగుతున్నారు. దానికి ప్రభుత్వం తరఫునుంచి సూటైనటువంటి జవాబు రావడంలేదు ఒక్కొక్క మంత్రిగారు ఒక్కొక్కరకమైన వ్యాఖ్యానం ఇస్తున్నారు. ఏ ఏ గ్రామాలను estate క్రింద పరిగణించడానికి వీలు ఉంటుంది, ఏ ఏ గ్రామాలు పరిగణించబడ్డాయి అని అడిగినపుడు దానికి వివిధరకాలైనటువంటి అర్థాలు కూడా ఇస్తున్నారు. అందువల్ల ఈ బిల్లు ప్రవేశ

పెట్టేటప్పుడు వీలుంటే ఈ రోజే సరైన సమాచారం ఇప్పించాలని అధ్యక్షుల వారిని కోరుతున్నాను. ఇప్పుడు ఇవ్వడానికి వీలులేకపోతే వచ్చే Select committee లో నైన సరే అటువంటి సమాచారం ప్రభుత్వము సేకరించి ఇవ్వకపోయినట్లయితే Select committee లో కూడా దీనికి సమగ్రమైనటువంటి చర్చ జరిగి ......

శ్రీ కె. వెంకటార్రావు :- Time save చేయడానికి మనవి చేస్తున్నాను. 1061 గ్రామాలు దీని క్రిందికి వస్తాయి.

శ్రీ బి. శంకరయ్య :- ఇదివరకు 1908 Estate Land Act తీసుకు వచ్చేటప్పుడు ఆ గ్రామాల అనుబంధ పరిచయ list ఇచ్చారని కళా వెంకటార్రావు గారికి కూడా తెలుసు. 1060 గ్రామాలు దీని క్రిందికి వస్తాయి అని చెప్పినపుడు ఇంకా ఏ ఏ గ్రామాలు దీని క్రిందికిరావో, ఈనాముల సమస్య ఇంకా ఏవిధంగా మిగిలి ఉన్నదో కూడా చెప్పవచ్చు. 1947లో దేశంమొత్తం కాంగ్రెసు అధికారంలోకి వచ్చిన తరువాత మిగిలినటువంటి Marginal Inams అన్నీ estates అవుతాయా, కాదా.అన్న సమస్య ఒకటివచ్చింది. 1954లో ఈనాం గ్రామాలన్నిటిలో ఉన్న రైతులందరికీ రక్షణఇస్తూ ఒక Ordinance ను ప్రకటించారు, దానికి ఇంకా సహాయంచేస్తూ ప్రెశిడెంటుగారు ఒక చట్టం తీసుకువచ్చారు. అధ్యక్షుల చట్టంలో రైతులందరికీ ఇచ్చినటువంటి రక్షణ గవర్నరు Ordinance లో ఇచ్చినటువంటి రక్షణలు ఇప్పుడు ఈ estate లన్నిటికీ ఉన్నాయా? లేదా? గవర్నమెంటు అటువంటి list ఇచ్చి, గ్రామాలపేర్లుకూడా తీసుకొని వచ్చినప్పుడు ఇంకా ఎన్ని గ్రామాలు మిగిలిపోయినాయి? ఇంకా ఎన్ని గ్రామాలలో (Marginal Inams) రైతులకు ఉన్నటువంటి హక్కులు కాపాడ బడడంలేదు? వాటికికూడా 3 (2) (d) ని amend చేసి అక్కడఉండే టటువంటి రైతులకు రక్షణ కలుగ జేయాల్సిన అవసరాన్ని గూర్చి ప్రభుత్వానికి స్పష్టంగా తెలియచేయడానికి అవకాశం ఉన్నది. ఇటువంటి గ్రామాల list శాసనసభ్యుల ముందుగాని Select committee సభ్యుల ముందుగాని లేదు. ఈ 1000 గ్రామాలేకాదు. ఇంకా 5, 6 వేల గ్రామాలు ఉండవచ్చు. అవి ఈ గ్రామాలకన్న ఇంకా క్లిష్టంగా, రైతులకు పూర్వము ఉన్నటువంటి హక్కులుకూడా తొలగిపోయేటటువంటి పరిస్థితిలో ఉంటే దానికి సంబంధించి ఏమిచేయాలో Select committee లో ఆలోచించవచ్చు. గత budget సమావేశంలో చర్చలు జరిగేటప్పుడు కూడా "రాబోయేటటువంటి ఈనామ్ బిల్లు భూసంస్కరణలో భాగము" అన్నారు. కేవలం 1936 వ సంవత్సరపు

estate లను రద్దుచేయడం అనేది ఒక చిన్న సమస్యగా కాకుండా 2, 3 మాసాలలోపల మనం తీసుకు వస్తామనేటటువంటి భూసంస్కరణలలో ఇప్పుడు తీసుకొచ్చినటువంటి బిల్లునుకూడా ఒక భాగంగా ప్రభుత్వము పేర్కొంటున్నది. అటువంటప్పుడు కనీసం భూములమీద రైతులకు ఉన్నటు వంటి హక్కులను తొలగించకుండా ఉండడం సమంజసము. Ceiling పెట్టి ఆవిధంగా పేద రైతాంగానికి వ్యవసాయ కూలీలకు భూములు ఇవ్వడానికి చట్టం తీసుకు వస్తామని చెప్పేపరిస్థితులలో పేదరైతాంగానికి ఈ రోజు భూములపై ఉన్నటువంటి హక్కులను తొలగించకుండా ఉండేందుకు ఏ సవ రణలు చేయాలో అవన్నీకూడా Select committee లో ఆలోచించవచ్చు. వచ్చేటటువంటి భూసంస్కరణలో అన్ని సమస్యలను పరిష్కరంచేసి పేద రైతాంగానికి, వ్యవసాయకూలీలకు భూములను ఇవ్వడమే కాకుండా రక్షణ కలుగజేయడానికి కూడా అవకాశం ఉంటుంది.

గత ఆంధ్ర అసెంబ్లీలో 1956 ఈనాం బిల్లుపై చర్చ జరిగేటప్పుడు గోపాలరెడ్డిగారితో వారందరితో సంప్రతించి ఈ రోజు రైతులకు ఉన్నటు వంటి కుడివరం హక్కుకు, వాళ్ళ భూములకు భంగము లేకుండా ఉండేదానికి వేరే ఒక సవరణ తీసుకు వస్తామని అన్నారు. గర్భ ఖండ్రికలు మొదలైె నటువంటి వాటిలో రైతులకు హక్కులు ఉన్నాయని ప్రభుత్వానికి కొన్ని report లు వచ్చినాయి. అవి ఎక్కడెక్కడ ఉన్నాయో వాటి సమాచారం [illegible] అడిగారు. అటువంటివాటి విషయంలో ప్రభుత్వం వాగ్దానంచేసి ఉన్నది. రైతులకు రక్షణ ఇవ్వలేకపోయినట్లయితే కేవలం 1936 Category Estate లకు సంబంధించిన abolition మట్టుకే తీసు కొన్నట్లయితే తక్కిన లక్షలాది రైతాంగానికి ఎటువంటి పరిస్థితి ఏర్పడు తుందో ఒకసారి ఆలోచించి ఇటువంటివికూడా ఈ బిల్లు యొక్క scopeలోకి వచ్చేటట్లు ప్రయత్నం చేయాలి. అట్లా రాకపోయినట్లయితే దానికి ఇంకో బిల్లు తీసుకు రావడానికయినా ప్రయత్నించాలి. ఈ లోపల అన్ని జిల్లాల నుండి సమాచారం పంపించమని జిల్లా కలెక్టర్లకు వ్రాశారు. Select committeeకు ఈ బిల్లు వెళ్ళేలోపల అయినాసరే ఆ సమాచారం అన్ని జిల్లాలనుంచి వచ్చేటట్లు చేయండి. ఇప్పుడు ఈ బిల్లు 1200 గ్రామాలకు వర్తిస్తుంది అన్నారు. వాటి పేర్లు ఏమిటి? ఇంకా వర్తించకుండా ఇంతవరకు రైతులకు భూములమీద హక్కులు ఉన్నటువంటి గ్రామాలు మన ఆంధ్ర రాష్ట్రంలోని 11 జిల్లాలలోను ఎన్ని ఉన్నాయి? ఈ విధంగా సమగ్రమైనటువంటి సమా చారాన్ని అందియ్యాలని కోరుతున్నాను. అటువంటి సమాచారం అందించ

నప్పుడు ఇది చాల పరిమితమైపోయి budget ఉపన్యాసంలో వెంకటరావు గారు ఏ లక్ష్యం అయితే చెప్పారో, గత ఆంధ్ర అసెంబ్లీలో ప్రభుత్వం తరపున ఏ వాగ్దానాలయితే చేశారో, President's Act ద్వారా ఏ హక్కులయితే కలుగజేసి ఉన్నారో అటువంటి హక్కులనుకూడా కాపాడకుండా చాలమందికి అన్యాయం జరిగేటటువంటి పరిస్థితి ఏర్పడుతున్నది. అటువంటి పరిస్థితి లేకుండా ఉండాలన్నట్లయితే తక్షణం వారం పది రోజులలో అటువంటి సమాచారం ప్రభుత్వం తీసుకొనివచ్చి, సమగ్రంగా ఈనాం సమస్య పరిష్కారం అయ్యేటట్లుగా ప్రభుత్వం తోడ్పడాలి. ఆ విధంగా తోడ్పడాలంటే ఇప్పటినుంచీ చర్యలు తీసుకోవాలి. 1956 వ సంవత్సరంలో Act ను pass చేసిన తరువాత ఆంధ్ర అసెంబ్లీలో చాల గ్రామాలు estate అవుతాయని వెంకటరావుగారు చెప్పారు. 1956 వ సంవత్సరపు Act pass అయిన తరువాత Settlement Officers గాని Tribunals గాని ఎన్ని గ్రామాలను estate ల క్రింద ప్రకటించారు? 1956 category లో కూడా మాకు abolition కు హక్కులేదు. దీని క్రింద యియ్యము అంటున్నారు. 1956 October లో pass అయి, President సంతకం అయి Act అయిన తరువాత దానిని ఎన్ని గ్రామాలకు వర్తింప చేశారు? మేము ఆ రోజున చెప్పాము. ఈ శాసనం వలన ఎక్కువ గ్రామాలు estate ల క్రిందకి రావు, 100 కి ఒకటికూడా రాదు. ఇది మీరు legislation చేశామని చెప్పుకోవడమే గాని దీనివల్ల రైతులకు మీరు చెప్పేంత ఉపయోగం కలుగజేయడానికి తోడ్పడదనే చెప్పాము. Act pass అయిన తరువాత దీని క్రిందికి వచ్చేటటువంటి estate లను స్వాధీనం చేసుకుంటామని అసెంబ్లీముందు బిల్లు తీసుకు వచ్చేటప్పుడు "1956 లో మేము చేసినటువంటి Act మీరు చాల నిరుపయోగం అన్నారు. ఎక్కువ మందికి ఉపయోగపడదని" అన్నారు "చూడండి ఎన్ని గ్రామాలను మా Settlement Officers, Tribunals Estate లుగా ప్రకటించారో" అని చెప్పి ఇవ్వాళ వెంకటరావుగారు చెప్పుకోలేనటువంటి స్థితిలో ఉన్నారు. మీరందరు మాట్లాడిన తరువాత మాట్లాడుతాను అంటున్నారు. నిజంగా ప్రభుత్వం గనుక ఆ రోజునుంచి పూనుకొని "ఇన్ని గ్రామాలను estate ల క్రింద ప్రకటించాము. ఇంకా ఏమన్నా మిగిలిపోయి ఉంటే వాటికికూడా మేము ప్రయత్నంచేస్తామని" చెప్పిఉండేవాళ్ళు. 1956 లో Act pass చేశారే గాని దానిక్రింద estate లుగా అయ్యేందుకు ఏ గ్రామాలకు scope ఉన్నదో వారు ఏవైతే అసెంబ్లీలో చెప్పారో అటువంటి గ్రామాలన్నిటికి వర్తింపచేసేదానికి ప్రభుత్వం 1956 నుంచి ఇప్పటివరకు

ఎట్టి కృషి చేయలేదనే నేను చెపుతున్నాను. దానికి వెంకటరావుగారు సమాధానం చెప్పేటప్పుడు ఏమి కృషి చేశారో, ఎన్ని గ్రామాలను estate లుగా ప్రకటించారో తెలియజేస్తే బాగుంటుంది.

శ్రీ కె. వెంకటరావు :— నేను సమాధానం చెప్పవలసిన అవసరం లేదు. మీరు ఈ బిల్లునుగురించి మాట్లాడితే ఏమన్నా చెబుతాను. ఆంధ్ర అసెంబ్లీలో ఏమి చేశామో మీకు తెలుసు నాకు తెలుసు. ఇంతవరకు ఏమిచేశామో, చెయ్యబోతున్నామో దానిని గురించి ఏమి చర్యలు జరుగుతున్నాయో వాటన్నిటిని గురించి అనేకమాటలు అనుకొన్నాము. అక్కడెక్కడో జరిగినవి ఈ ఊళ్లో ఈ సభలో ఎందుకు.

శ్రీ బి. శంకరయ్య :— అంతకుముందు తెలంగాణా చట్టానికి సంబంధించినటువంటి చర్చ జరిగేటప్పుడు దానికి సంబంధించిన విషయాలన్నిటినీ విపులంగా వెంకటరావుగారు చెప్పారు. మన ఆంధ్ర రాష్ట్రంలో 11 జిల్లాలకు సంబంధించిన విషయం వచ్చినపుడు నాకేమి సంబంధము లేదు. జవాబు చెప్పను అని అనడం న్యాయం కాదు. వారు ఇదివరకే ప్రభుత్వం తరఫున వాగ్దానం చేసిఉన్నారు.

శ్రీ కె. వెంకటరావు :— నా వాగ్దానాన్ని నేను చెల్లించి తీరుతాననే చెపుతున్నాను. కాని మీరు ఈ బిల్లు వంకపెట్టుకుని ఇదివరకు జరిగినవన్నీ చర్చచేస్తే సమా[illegible] గాని, ఇదివరకు House లో ఈ బిల్లు విషయమై ఏమిచెప్పామో అవన్నీ ఈ ప్రభుత్వం నిలబెట్టి తీరుతుంది అనేమాట underline చేసుకోవచ్చును.

శ్రీ బి. శంకరయ్య :— దీనికి సంబంధం లేదని అంటున్నారు. 1956 వ సంవత్సరపు Category estate లను abolish చేయడానికి మాకు హక్కు ఇమ్మంటున్నారు. 1956 వ సంవత్సరపు Category estate లు ఎన్ని ఉన్నాయి ? Act చేసిన తరువాత ఎన్నిటిని estates గా declare చేశారు ? ఈ విషయం అడగడానికి కూడా సంబంధం లేదా ?

మిస్టర్ స్పీకర్ :— అసలు ఇప్పుడు దీనిని Select committee కి పంపించవలెనా ? లేదా? Select committee లో ఏమి చేయాలి? దీని స్వరూప స్వభావాలు ఎటువంటివి. ఎంత విస్తరణకావాలి. అనేటటువంటి దానిమీద ఎక్కువ చెపుతున్నారు. శంకరయ్యగారు. పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు, వావిలాల గోపాల కృష్ణయ్యగారు, రత్న సభాపతిగారు నలుగురుకూడా సెలక్టు కమిటీకి పంపించవలసిందని amendments ఇచ్చారు. Government Select Com-

mittee కి పంపిస్తారని, amendments పెడతారని తెలియకముందు వారు ఇచ్చారు. ఏదైతే ఏమి, గవర్నమెంటుకూడా వారు ఇచ్చిన సవరణను అంగీకరించింది. Select committee కి పంపించడానికి 12 గంటలదాకా time ఉన్నది గనుక Select committee కి పంపకూడదనేవారు ఎవరైన ఉంటే వారు మాట్లాడితే బాగుంటుంది, Select committee కి పంపించాలనేవారు అన్ని విషయాలు అక్కడే చూచుకొంటారు. శంకరయ్యగారు చెప్పిన సంగతులన్నీ ముఖ్యమైనవే, విచారించవలసినవే, అక్కడ చెప్పవచ్చును. Select committee కి పంపవద్దనేవారు ఎవరైనా ఉంటేవారు మాట్లాడితే బాగుంటుంది. శంకరయ్యగారు తగినంత మాట్లాడారు గనుక ఇంకా రెండు నిముషాల time ఇస్తాను. మాట్లాడి పూర్తిచేయండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- On a point of information, Sir,

ఇప్పుడు మీరు కొన్ని సూత్రాలలాంటివి తెలియజేశారు. సెలక్టు కమిటీకి పంపించబోతున్నాము కనుక ఇందులో సెలక్టు కమిటీకి పంపించవలెననేవారి కంటె పంపించనక్కరలేదనేవారు ఈ జనరల్ డిస్కషన్‌లో మాట్లాడితే బాగుంటుందని తెలియచేశారు. ఇంతవరకు మనకందరకూ ఉన్నటువంటి అనుభవము వలన ఈ బిల్లుకు సంబంధించిన జనరల్ డిస్కషన్ అయిన తరువాత ఈ ఏక్టులో ఉన్నటువంటి లోపాలను, చిక్కులను తొలగించవలసినదిగా ప్రభుత్వం యొక్క కర్తవ్యమనేది వారి దృష్టికి తీసుకురావడం, ముఖ్యమైన సిద్ధాంతాలతో అంగీకరించిన తరువాత సెలక్టు కమిటీకి పోవడం ఇదివరకు మనకు సాంప్రదాయం.

మిస్టర్ స్పీకర్ :- నేను పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చెప్పినదానితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. నేను ఊరికే సలహా మాత్రం ఇచ్చినాను. సెలక్టు కమిటీకి రిఫర్ చేయాలని ఒప్పుకుంటూ దాని విషయం మాట్లాడకూడదని నా రూలింగు కాదు. గౌరవ సభ్యులు అయిన శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. కాని ఎవరైనా వ్యతిరేకులు కూడా ఏదైనా మాట్లాడితే విందాము. తరువాత మీరు మాట్లాడితే బాగుంటుందని సలహా ఇచ్చాను కాని నాకు అంతకంటె వేరే ఉద్దేశ్యమేమీ లేదు. కాబట్టి శంకరయ్యగారు రెండు నిముషములలో పూర్తిచేస్తే తరువాత వెంకటేశ్వరులుగారు మాట్లాడవచ్చును.

శ్రీ బి. శంకరయ్య :- ఇప్పుడు చెప్పిన విషయాలలో ముఖ్యమైనటువంటివి రమవలం మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ బిల్లును ప్రవేశ పెట్టినప్పుడు తగినంత ఫోగట్టా ఇవ్వలేదు. బిల్లును సెలక్టు కమిటీకి పంపేటప్పుడు తగినంత ఫోగట్టా లేకపోతే రైతులకు తగినంత న్యాయం కలగడానికి అవకాశం ఉండదనే విషయం గుర్తించి ఇప్పుడైనాసరే సెలక్టు కమిటీకి పంపేలోపున తగినటువంటి సమాచారమును సేకరించవలసినదని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వారు చేసిన వాగ్దానాలను తప్పకుండా నిలబెడతామని శ్రీ కళా వెంకరావుగారు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో కూడా చెప్పినారు. చాలా సంతోషం. ఇప్పుడు కావలసినటువంటి చట్టమును తీసుకువచ్చి సెలక్టు కమిటీలో ఏవిధంగా తమ వాగ్దానాలను నిలబెట్టుకొనేందుకు ప్రయత్నం చేస్తారో అనేది ఆలోచించి నప్పుడు నిజంగా వారి వాగ్దానాలను నిలబెట్టుకోడానికి వీలుంటుంది. మళ్లా ఈనాం సమస్యనే శాసన సభలోనికి తీసుకురావడ మనేదికాదు. వారు ఇది వరకు చెప్పినట్లుగా మార్జినల్ ఈనాములు అనేవి ఎస్టేటు ఏక్టు క్రింద వస్తాయని అనుకొంటున్నారు. మార్జినల్ ఈనాములు అనే సమస్య 1947 లో మన రాష్ట్రంలో ఉన్న 11 జిల్లాలలో ఉన్న మార్జినల్ ఈనాములు ఎస్టేట్సు అవుతాయా, కావా, అనేటటువంటి సమస్యగాని ఎస్టేటులు అయినటువంటి వాటిని రద్దు చేయాలనేది ఆంధ్రదేశంలో పెద్ద సమస్య కానేకాదు. ఈ వేళ ఈ 11 జిల్లాలోనూ ఇటువంటి గ్రామాలున్నాయి, రైతులు అటువంటి హక్కులను అనుభవిస్తున్నారు. కొనుక్కుంటూ, అమ్ముకుంటూ ఉన్నారు. అటువంటి మార్జినల్ ఈనాం గ్రామాలు ఉన్నాయి. వాటిలో 2 ఎకరములు దేమునికి ఇచ్చారనో. 2 ఎకరాలు ఇంకొకదానికి ఇచ్చారనో, కొన్ని కోర్టులు ఎస్టేట్సు కావని, హైకోర్టులు ఎస్టేట్సు అని, ఈ విధంగా ఇంకా అవి కోర్టులలోనే ఉంటున్నాయి. అటువంటి గ్రామాలను ఇదివరకు సెలక్టు కమిటీలోకూడా తగినటువంటి సూచనలు చేశారు. అట్లాంటివి ఉన్నప్పటికీ కూడ మార్జినల్ ఈనాములని వాటినన్నింటినీ కలిపి ఎస్టేటుల క్రింద తేవడానికి సెలక్టు కమిటీవారు సూచనలు చేశారు. అందులో ముఖ్యమైనటువంటివి ఈరోజు మార్జినల్ ఈనాములను రైతులు ఇదివరకే అన్ని హక్కులనూ అనుభవిస్తున్న గ్రామాలను ఈనాడు ఎస్టేటు క్రిందకు తీసుకువచ్చి - వాటిని కూడా ఎబాలిషన్ చట్టం క్రిందకు తీసుకువస్తే అప్పుడే అది సమగ్రమైనటువంటి చట్టము అవుతుంది. అట్లా చేసిననాడే భారతదేశములోని ఈనాం రైతులకు ఇచ్చినటువంటి వాగ్దానాలను నిలబెట్టుకోడానికి అవకాశం ఉంటుంది. దీనిని సెలెక్టు కమిటి లోపల పెట్టే లోపుగానే తగినంత ఫోగట్టాను సేకరించి, వారి వాగ్దానాలను

నిలబెట్టుకొనడానికి సెలక్టు కమిటీవారి రిపోర్టు ననుసరించి ఏవిధంగా చేయాలో ఇక్కడ ఇచ్చేటటువంటి సూచనలే కాకుండా ప్రభుత్వం తరఫున ఇచ్చేటటువంటి సూచనలను రెవిన్యూ మంత్రిగారు చేయాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

*మిస్టర్ స్పీకర్ :- ఉపన్యాసంలో వెంకటరావుగారి పేరు, వారుచేసిన వాగ్దానములు, పూర్వపు చరిత్ర ఇవన్నీ చెప్పినకొద్దీ, వారు జవాబు చెబుతూనే ఉంటారు. అలా కాకుండా సెలక్టు కమిటీ ముందర ఏమి జరగాలో చెబితే సరిపోతుంది ప్రభుత్వానికి. అంతేగాని పేర్లు, వాగ్దానాలు, ఇవన్నీ చెప్పడం సరైనటు వంటిది కాదని నేను సలహా ఇస్తున్నాను.

*శ్రీ బి. రత్నసభాపతి (బద్వేల్). అధ్యక్షా, ఈ రోజున ప్రభుత్వంవారు తీసుకొని వచ్చిన బిల్లును ఇదివరకు చాలా రోజులనుంచి తీసుకురావాలి, తీసుకురావాలని ప్రభుత్వం చెబుతూ వచ్చింది. ఈ బిల్లు చాలాచిన్నది అయినప్పటికిన్నీ, 1948వ సంవత్సరపు జమీందారీ రద్దు చట్టానికిచిన్నసవరణే అయినప్పటికిన్నీ, దీనికి చాలా పెద్దచరిత్ర ఉన్నది. 36 వ ఈనాములపై చాల వివాదం కూడా ఉంటూ వచ్చినది. 1869 వ సంవత్సరం నుంచీ దీనిని గురించి కోర్టులలో అయితేనేమి, ప్రభుత్వంలో అయితేనేమి చాలా ఇబ్బందులు, complications ఉంటూ వచ్చినాయి. తరువాత 1936 లో 2 వరముల హక్కులు ఉన్నటు వంటి ఈనాందారులను గురించి ఏ విధంగా చేయాలి అనే విషయమై ప్రభుత్వం ఒక నిర్దుష్టమైన అభిప్రాయానికి వచ్చి ఈ భూములపైన రెండు హక్కులూ ఉన్నప్పటికిన్నీ కుడివరం హక్కు రైతుకు ఉండాలి, occupancy right రైతుకు ఉండాలనేది 1936 లో తీర్మానించారు. తరువాత మళ్ళీ 1948 వ సం॥ లో మదరాసు ప్రభుత్వంలో, అసెంబ్లీలో ఈ బిల్లువచ్చినప్పుడు estate లతో, ఈనాములు కూడా రద్దు కావలెనా, లేదా అనే విషయమై సుదీర్ఘ మైన చర్చజరిగింది. మొట్టమొదట అప్పట్లో రెవెన్యూ మంత్రిగారు తీసుకువచ్చిన బిల్లులో ఈనాంకూడా చేర్చబడింది. తరువాత ఏ కారణాల వల్లనైతేనేమి, ఈ బిల్లులోనుంచి ఈనాములను ప్రత్యేకించారు. అట్లా ప్రత్యేకించేటప్పుడు ప్రభుత్వం వారు కొన్ని కారణాలు చెప్పారు.

ఈనాములకు ఇవ్వదలచినటువంటి నష్టపరిహారం గురించి కొంత వివాదం జరిగింది. ఆ నష్టపరిహారం జమీను ఎస్టేటులకు, ఎస్టేటులకూ సమానంగా ఇవ్వాలా, లేక ప్రత్యేకమైక విధానాలను అనుసరించాలా అనేది ఒక ప్రత్యేక సమస్యగా పరిణమించి దానిని సుదీర్ఘంగా ఆలోచించి, పరిశీలనచేసి మరొక

విధానాన్ని అనుసరించాలనే ఉద్దేశ్యంతో ఆనాడు ప్రభుత్వం దీనిని ప్రత్యేకించింది. అప్పట్లో ఉన్న రెవిన్యూ మంత్రిగారు ఆరుమాసాలలో బిల్లు తీసుకు వస్తామనిచెప్పారు. కాని ఇప్పటికి 8 సం॥లు అయినది. ఇప్పటికైనా ఈలాంటి బిల్లును తీసుకువచ్చినందుకు (ఈనాములను రద్దు చేసే బిల్లు) ప్రభుత్వానికి ధన్యవాదా లర్పించాలి. ఆనాడుఏకారణాలవల్ల ఈనాములను రద్దు చేయకుండా ప్రత్యేకించారో అకారణాలన్నీ ఈవేళకూడా ఉన్నాయి.

నష్ట పరిహార విధానములలో ఏ విధమైన మార్పులు లేకుండా ఆరోజున estates కు మినహా మిగిలిన అన్నిటికీ ఏ విధంగా నష్టపరిహారం ఇవ్వవలెనని ఏర్పరచుకున్నారో అదే విధానం అనుసరిస్తున్నారా, ఇప్పుడు వీరు అనుసరించబోయే విధానంలో తేడా ఉన్నదా అనేది బిల్లులోగాని, statements of objects and reasons లోగాని ఏమీ తెలియజేయలేదు. దానిని గురించి ఏమి చేయబోతున్నారో అనే విషయంకూడ తెలియదు.

ఆంధ్ర ప్రభుత్వము ఉండగా కర్నూలులో ఒక చట్టం తీసుకువచ్చారు. Estates అని నిర్వ చింపబడినవాటికి కోర్టులలో ఇచ్చిన తీర్పులవల్ల కొన్ని estates కావని, కొన్ని estates అని ప్రత్యేకించబడ్డాయి. పూర్తి గ్రామాలు కానట్టివి, estates లో కొన్నింటికి మాత్రమే గ్రాంటులు ఇచ్చినటువంటివి, పూర్తి గ్రామాలు కాకుండా కొత్త గ్రామాలయితే అవి, estates కావని courts లో తీర్మానించబడ్డాయి. అటువంటి గ్రామాలను రద్దు చేయడానికి ఆంధ్ర శాసన సభలో ఒక బిల్లు పెట్టారు. దాని ప్రకారంగా ఈనాం గ్రామాల్లో రైతులు అనుభవిస్తున్న భూమిలో ఒక భాగం ఈనాందారున్నూ, మిగతా రెండు భాగాలు రైతు తీసుకోవడం, తరువాత అదే నష్టపరిహారంగా పరిగణించాలని ఒక చట్టం చేశారు. 1936 వ సంవత్సరం ఈనాములన్నిటికీ కూడా ఒక విధంగా నష్టపరిహారం చూపించుతూ ప్రత్యేకంగా, part inam villages కు మరో రకంగా ప్రభుత్వంవారు తీర్మానించడంలో చాలా అన్యాయంగా ఉన్నది. కాబట్టి ఈనాం రైతులకిచ్చినట్లు వీరికికూడా సరిసమానమైనటువంటి హక్కులను కల్గించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది. ఈరెండు రకముల ఈనాం రైతులను ప్రభుత్వము రెండు రకాలుగా చూడటం చాలా అన్యాయమని తెలియ జేస్తున్నాను.

కనుక యీ బిల్లు Select Committee కి పోయినప్పుడు Select Committee సభ్యులకు estates కానటువంటి గ్రామాలను ఈ బిల్లులో చేర్చమని సలహా యిస్తున్నాను. ఒక వేళ ఆ చట్టాన్ని amend చేయవలసి వస్తే మరొక సవరణ తీసుకొనివచ్చి బిల్లును ప్రతిపాదించి అది శాసనము

చేయవచ్చును. అందరు ఒకేరకమైన రైతులు కాక, కొంచెం స్వల్పమైన భేదము వున్నందువల్ల వాళ్లను ఒక దృష్టితో చూడడము, వీళ్లను మరొక దృష్టితో చూడడము చాలా అన్యాయం. అందుచే Select Committee వారు దీర్ఘముగా ఆలోచించి రైతునుగూడా యీ బిల్లులోనికి తీసికొని వచ్చేటట్లు ప్రయత్నము చేస్తారని చెపుతూ విరమిస్తున్నాను.

*శ్రీ ఆర్. వి.వి. కృష్ణంరాజబహద్దూర్ (తుని):- అధ్యక్షా, ఇప్పుడు గవర్నమెంటువారు ప్రతిపాదించిన 3 (2) (d) estates abolition బిల్లు Select Committee కి వెళ్లాలి అని అంతా ఏకగ్రీవముగా అంగీకరించిన విషయమే. అయితే ఇది Select Committee ముందుకు వెళ్లేటప్పుడు యీ బిల్లు ఎందుకు తీసుకొని వచ్చారు, Select Committee లో యే విషయాలను గురించి సాకల్యముగా చర్చించాలి, అనే విషయము గురించి general గా యీ బిల్లుయొక్క ఉద్దేశ్యాన్ని నాకు తెలిసినంతవరకు House కు తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఇంతవరకు నా మిత్రులు ఈనాందార్లకు వ్యతిరేకంగా మాట్లాడినారు. ఎందుకు మాట్లాడినారో నాకు అర్థం కావడం లేదు. ఈ 36 ఈనాములు ఎప్పుడు పుట్టాయి, ఈ ఈనాములు ఈ రోజున సభవారి ముందుకు తీసుకొని వచ్చి ఎందుకు abolition చేయవలసి వచ్చింది, అనే విషయములను గురించి నేను మనవి చేస్తున్నాను. ఈనాము అనే పదము అరబిక్ మాట. ఇది హిందూ రాజుల కాలములోను ముస్లిముల కాలములోను ఈనాములు ఆయా ప్రభువులవల్ల, దేశానికి, సమాజానికి, చేసిన సేవలకు మెప్పుదలపొంది తద్ద్వారా బహూకరణగా పొందినవని నేను మనవి చేస్తున్నాను. అలా ప్రభువులు బహూకరణగా ఇచ్చినప్పటికి యీ యీనాము పొందినటువంటి యజమాని మరణించినప్పుడు తిరిగి వారి సంతానానికి యివ్వాలా అన్నది వచ్చినప్పుడు వారి నడతను, ప్రవర్తనను తెలుసుకొని, వారి సంతానము కూడా వారికి భృత్యులుగా వుంటారని తెలుసుకొని అప్పుడు తిరిగి యిస్తూవుండడము ఆచరణగా జరుగుతూ వుండేది. 1802 సం॥లో కారన్‌వాలీసు ఈ estates కు Permanent settlement చేశారు. తదుపరి కూడా ఈనాములకు మాత్రము యీ సంప్రదాయమే జరుగుతూవుండేది. అపుడు, మనం పెద్దజమీందారులకు permanent Settlement చేశాముగదా; ప్రతి వ్యక్తి పోయినప్పుడు తిరిగి పుచ్చుకోవడము సమంజసముగా లేదు, ఎందుకు వీరిని సుస్థిరము చేయకూడదు; అని పెట్టుకొని, 1862 సం॥లో ఈనాము కమిటీని పెట్టుకొని ఇలాంటి ఈనాములు ఎన్ని ఉన్నవి? వీటిని ఏ రూపములో ఏమి చేయాలి? అనే ఉద్దేశ్యము పెట్టుకొని, ఆ రోజున ఈనాములు, minor ఈనాములుగా

ఏర్పాటు చేసి enquiry committee వారు రెండు రకాలు అయిన వాటివిగా తీసుకొని వచ్చారు. గ్రాంటు పెట్టబోయే సరికి గ్రామం వున్నదా, గ్రామం కనుక వున్నట్లయితే యీ గ్రామంలో వుండే భూభాగము రైతుద్వారా ఎంత సాగుబడి చేయబడుతూ వుండేది. Named village అంటే గ్రాంటు యివ్వ బోయే ఉద్దేశ్యముమీద జమీందారీ రైతులకు ఏమి హక్కుయివ్వాలి అనే అభిప్రాయాన్ని బొబ్బిలిరాజాగారు ఒకటి తీసుకొని వచ్చారు. గవర్నమెంటుకు ఉన్న నిర్ణీత షరతులను తీసుకొని అప్పుడు rent కట్టారు. గవర్నమెంటువారు తిరిగి పుచ్చుకొనే హక్కులు quit చేసి rent కట్టిఫైసలా చేశారు.ఇదే క్విట్ రెంటు ఫైసలా ఈనాములు అంటే అని మనవిచేస్తున్నాను. అట్టి పరిస్థితులలో బొబ్బిలిరాజాగారు 1933 సంవత్సరములో జమీందారీ, రైత్వారీ రైతులకు హక్కులు యిచ్చి వేశాము కాబట్టి. ఈనాంగ్రాంటు పుట్టబోయేసరికి గ్రామంవుంది, కనుక అచ్చటి రైతులకు కూడా అట్టి హక్కులు కల్పించాలనే ఉద్దేశ్యముతో అప్పుడు బిల్లును తీసుకొని వచ్చారు. బిల్లును House లో pass చేశారు, అది Viceroy వద్దకు వెళ్లేసరికి Regulation 31 ప్రకారముగా సరైన నష్టపరిహారం ఇస్తేనేకాని అది చెల్లదని చెప్పారు. రైతులకు మనం హక్కు ఇస్తున్నాము. కాని హక్కు ఇచ్చేసందర్భములో.జమీందారీ రైతులకువలె హక్కులు యివ్వడానికి అధికారం లేదు. కనుక అది సరిదిద్దుకోవాలి అని చెప్పి తిరిగి 1933 సం॥లో మద్రాసు కౌన్సిల్‌కు పంపించివేశారు. పంపిన కారణముగా అప్పుడున్న Justice పార్టీవారు ఏదో nominal rent వెయ్యాలి కదా అది కూడా technical గా పోదాము. అని ఇదివరకు వుండే ఆచారాలు తీసుకొని యీ బిల్లు వెనక్కు తిరిగివచ్చిందనే ఉద్దేశ్యముతో ఒక సంవత్సరం రైతు సాగు పొందుతుంటె. ఒక సంవత్సరం శిస్తు కట్టినట్లయితే సరిపోతుందని తిరిగి 1936 సం॥లో బిల్లు pass చేసి ఆ బిల్లు Viceroy వద్దకు వెళ్ళడం, అది sanction పొందడం జరిగింది. 1936 Act క్రింద ఈనాములు అని చెపుతున్నారు 1936 ఈనాములు అంటే 1933 సం॥నాటివి అని చెప్పి అప్పుడు వుండే శిస్తు అప్పటి గవర్నమెంటు ఒప్పుకొని, 1948 వ సం॥లో జమీందారీabolition చేసినప్పుడు rent reducttionచేసినట్లు కాకుండా 1933 సంవత్సరములోని శిస్తుకు మాత్రం ఒప్పుకొన్నారు. తిరిగి 1948 సంవత్సరము జమిందారీరద్దు బిల్లు పెట్టినపుడు ముందు rent reduction పెట్టి తద్వారాతిరిగి abolition చేద్దామనే ఉద్దేశ్యముతోనే బిల్లు పెట్టామని శ్రీ వెంకట్రావుగారు చెప్పారు. దానికానాడు కొంతమంది ఆక్షేపించారు. ఒక హక్కును పుచ్చుకొనే ముందు భూములను కొనుక్కొనేవాడు ఇచ్చిన దాని విలువను

తగ్గించ రాదు, ఈ రెండూ చేయడం చాలా ఆక్షేపణకరమైనదని అన్నారు. అయినప్పటికి అప్పుడు కాంగ్రెసుకు వుండే బలముచేత, పలుకుబడి చేత Rent Reduction Act కూడా apply చేస్తూ తదుపరి abolition జరిగింది. ఆ సందర్భములో యీనాముదారులు ఏమిచెప్పారంటే వారికి గ్రామాలు వందలకొద్ది వున్నాయి. మమ్ములను వారితో ముడిపెట్టడం చాల అన్యాయం, కనుక 1933 వ సంవత్సరములో గవర్నమెంటువారు ఒప్పుకొన్నారు. కనుక దానిమీద full compensation యివ్వవలసినదిగా కోరారు. '933 వ సంవత్సరానికి, మాకు both warms వుండెను. Full Ownership మాది. అట్టి పరిస్థితులలో రైతులను ఈనాందార్లను half and half చేయమనిచెప్పి అప్పటి గవర్నమెంటువద్దకు వెళ్ళడం తిరిగిపటేల్ అపుడు జమీందారులతో వీరినిచూడ కూడదు, సగానికి సగము యిచ్చినాసరే లేదా 33వ సంవత్సరము ప్రకారము full compensation యిచ్చినా సరే అని. వీరిని జమీందారులతో ముడిపెట్టడం చాలా అన్యాయమని, కాబట్టి ఈ ప్రశ్నను దానిలోనుంచి తప్పించవలసినదిగా ruling యిచ్చారు. ఆ సందర్భములోనే Congress పార్టీవారు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఇది ఏమి చేయాలి, ఏ స్థాయిలో చూడాలి, చెప్పమన్నారు. అప్పుడు శ్రీ కరంత్ వగైరాలు ఆ కమిటీలో వున్నారు. శ్రీ ఎన్. ఎస్. వరదాచారిగారు ప్రస్తుత ఆర్థిక పరిస్థితులనుచూస్తే ఆమాత్రం full compensation ఇవ్వడానికి అవకాశంలేదు; లేదా సగానికి సగము చేద్దామంటే రైతుల తాలూకు భూములు పంపకం పెట్టమంటే గలాటా అవుతుంది, అనే వుద్దేశ్యముమీద ఆనాడు జమీందారీ బిల్లులలోనుంచి ఈనాములను తప్పించారు. జమీందారీ బిల్లు పెట్టేముందు వెంకటార్రావుగారు minimum 12½ రెట్లు పెట్టి maximum 30 రెట్లు పెట్టారు. ఈనాముదారుల విషయములో 12½ minimum పెట్టి, maximum 35 పెట్టారు. అంతేకాక Rent Reduction Act apply చేసిన సందర్భములో ¼th basic annual sum మీద జమీందార్లను ఏర్పాటుచేశారు. ఈనాందారులను ⅓ మీద ఏర్పాటు చేశారు. ఇది చాలా అన్యాయమని ఈనాందారులు కోరిన కారణముగా దానిని తప్పించారు. ఈ రోజున చూస్తే జమీందారి బిల్లుతోపాటు 30 రెట్లు యిస్తామని Rent Reduction Act apply చేస్తామని తిరిగి ఈ బిల్లును తీసుకొని వచ్చారు. "మమ్ములను జమీందారులతో ముడిపెట్టకండి. మమ్ములను వేరే రూపములో చూడండి, మాకు ఎకరానికి 6 రూపాయలు compensation యివ్వడం అన్యాయం" అని కోరినకారణముగా 1936 ఈనాములను ఆబిల్లులో నుంచి ఆరోజున తప్పించారు. తిరిగి ఇన్నాళ్లకూడ తక్కువ rent ఇస్తున్నారు. కాని abolition కాలేదు. Abolish అయిన వాటికి అప్పుడేకొంత compensation యిచ్చారు. Interim payment

వస్తూవుంటే వారుమరొకవ్యాపారం చేసుకొంటు వుండేవారు. Rent reduction అప్పుడేపోయింది. గవర్నమెంటువారు డబ్బులు వసూలుచేయడం 10 % తగ్గించడం వారి దయాధర్మము మీద జరుగుతూవుంటే యీనాందారులు ఘోషిస్తున్న సందర్భములో తిరిగి యీబిల్లును తీసుకొనివచ్చారు. అంతేకాక ఏ దృష్టితోవద్దన్నారో, యేదృష్టితోవారు ప్రాధేయపడినారో అనికూడ ఆలోచించకుండా తిరిగి పెద్దజమీందారులతోపాటే యీనాందారులకుకూడ compensation యివ్వడానికి, ఆబిల్లుతో కలిపితీసుకొని రావడం చాలా శోచనీయం. ఈ compensation వారికి యిచ్చేసందర్భములో మాత్రం కొంత ఉదారముగా చూడాలని పదేపదే మనవి చేస్తున్నాను. ఐతే ఈనాముల గురించి శంకరయ్యగారు మాట్లాడారు. ఏరోజున అయితే ఈనాములనేవి రద్దుచేసినామో, అప్పటినుంచి ఈనామనే పదమే పోయింది ఎస్టేట్లు అనేవిపోయినాయి. Permanent Settlement అయిపోయిన తరువాత subsequent estates కూడా రద్దు అయిపోయినాయి, 1948 చట్టంలో మైనరు ఈనాములుకూడా పోయినాయి. Quit rent or jodi కట్టే మైనరు ఈనాములను కూడా నష్టపరిహారం లేకుండానే రద్దుచేసి రైత్వారీ క్రింద మార్పుచేసి రైత్వారీ రేట్లప్రకారం శిస్తు ఏర్పాటు చేస్తున్నాము. ఇక 1936 ఈనాములు మాత్రం ఉన్నాయి. వేరే ఈనాములనేవి లేవు. ఇంకా ఈనాములనేవి ఏవో ఉన్నాయన్నట్లు ఎస్టేట్లుకాని ఈనాములున్నట్లు చెప్పేమాటలు సరిఅయినవి కావు. వాటినన్నింటిని రద్దుచేస్తూ బిల్లు ప్యాసయిపోయినది. ఇంక prejudicial గా చెప్పేమాటలు సరిఅయినవికావు. ఈనాముల ఉత్పత్తి గురించి తెలంగాణ సభ్యులు గుర్తించాలని కోరుతున్నాను. తెలంగాణాలో ఉన్న జాగీరులు. తాలూకాలు. ముఠాలవంటివికావు. ఈ ఈనాములు. ఈనాములనేవి వేరే రూపంలో వచ్చాయి. స్వాతంత్ర్య పోరాటంలో త్యాగం చేసినవారిని రాజకీయ బాధితులుగా భావించి ఏ విధముగా సౌకర్యములు కలిగిస్తున్నామో. అదే విధముగా ఈనాములనేవి ఆరోజులలో సమాజక్షేమానికి త్యాగం చేసినవారికి బహూకరణ చేయబడ్డాయి మరొక రూపంలో ఇచ్చినవికావు. రాజకీయ బాధితులను ఏస్థాయిలో చూస్తున్నామో అదే రీతిగా ఆరోజులలో సమాజానికి సేవచేసిన వ్యక్తులనుకూడా ఏ prejudice లేకుండా చూడవలసియున్నది. తెలంగాణాలోని జాగీరులు, ముఠాలు వంటివికావు. కౌటిల్యుడు ప్రప్రథమంగా భారతదేశంలో దేశవ్యాప్తంగా గ్రామాలనేవి ఎట్లా ఏర్పడినాయి, ప్రజానీకం ఎట్లా ఉండినది మొదలైన విషయాలన్నీ అర్థశాస్త్రములో వ్రాసినారు. అందులో ఏ విధంగా సామాజికాభివృద్ధిని, ఆర్థిక వైజ్ఞానికాభివృద్ధిని కోరుతూ వచ్చారో తెలియగలదు. ఈనాము లనేవి అనేక రకాలుగా

ఉంటూ వచ్చాయి. ద్విజునికై పుట్టిన ఈనాము శ్రోత్రియం ఈనాం అని, దేశబంధు ఈనాం అని భటవృత్తి ఈనాం అనే పేర్లతోఉండేవి. అబ్రాహ్మణులకై (Non-Brahmins) పుట్టిన ఈనామును కడజాతి ఈనాము అన్నారు. దేశబంధు ఈనాం అంటే ఏమిటో మనవి చేస్తాను. ఈ రోజున ఇంజనీర్లు ఉన్నారు. అనేక కట్టడాలుకడుతున్నారు. ఆ రోజులలో గ్రామంలో ఉండే నీటిసరఫరా, కాలువలు, చెఱువులు మొదలైన ఇరిగేషన్ వ్యవహార ములు చూడడానికి దేశబంధు ఈనాము అనేది పుట్టింది. భటవృత్తి ఈనాము గురించికూడా కొంచెము చెబుతాను. భట్టు అంటే బ్రాహ్మణుడు—వైదిక కర్మ చేయించేవాడు. గ్రామంలోని ప్రజలకు ఏ రోజున ఏమి జరుగుతుంది, ఈ సంవత్సరం ఏ పంటవేస్తే వ్యవసాయం చేస్తే బాగా జరుగుతుంది, ఏ క్రిముల ఉత్పత్తివల్ల వ్యవసాయానికి అరిష్టం కలుగుతుంది, ఏ రూపంలో ఏ మూలనుంచి శత్రుబాధ వస్తుంది, ఏ వ్యవసాయం పుష్కలంగా జరుగు తుంది మొదలయిన విషయాలన్నీ తెలియజేసేవారు. ఈనాము లనేవి ఈ విధంగా భారత దేశ సంస్కృతి సాంప్రదాయములకు అనుగుణంగా సమాజానికి సేవచేసిన వారికై ఏర్పడినాయికాని వేరే రూపంలో కుషామతు చేసి పుచ్చుకున్న ఈనాములు కావని మనవి చేస్తున్నాను. 1936 ఈనాములకు, తెలంగాణాలోని ఎస్టేట్లకు సంబంధం లేదని తెలంగాణా సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. ఇటువంటి బీద ఈనాందారులకు నష్టపరిహారం ఇచ్చే సందర్భములో జమీందారులతో వీరిని చేర్చకుండా వేరే విధంగా ఉదారంగా నిర్ణయించాలని సెలక్టు కమిటీ వారిని కోరుతున్నాను.

*శ్రీ ఎల్. లక్ష్మణదాసు (పాతపట్నం-జనరల్):- అధ్యక్షా, ఈనామునమస్య విషయంలో చాలాసంవత్సరాలనుంచి—1936 వ సంవత్సరంనుంచి— ఈనాందారుకు రైతుకు ఉండవలసిన సంబంధ బాంధవ్యాల విషయంలో అభి ప్రాయ భేదాలు ఏర్పడుతూ వచ్చాయి. సామాన్యరైతులకు ఉపయోగకరంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వంచేసిన శాసనాలు అమలుజరగడం వచ్చేసరికి కోర్టు తీర్పులవల్ల ఆటంకం కలుగుతూవచ్చింది. కోర్టు తీర్పుల ఫలితంగా ఈ సమస్యపై ఎప్పటికప్పుడు సవరణశాసనాలను ప్రభుత్వం చేయవలసి వచ్చింది. నామిత్రుడు శ్రీకృష్ణంరాజబహదూరుగారు చెప్పినట్లు ఈనాందారుల పట్ల ప్రభుత్వానికి గాని, ఎవరికిగాని ఎటువంటి ద్వేషమూలేదు. ఈనాందారులలో దెబ్బతిన్నవారు, నష్టపోయినవారు ఎవరైనా ఉంటే ప్రభుత్వం ఇతరత్రా సహా యం చేయవచ్చును. అలాచేయడానికి ప్రభుత్వం వెనుదీయదని నేను అను కుంటున్నాను. రైతాంగానికి సంబంధించినంతవరకు, ఉపకారం జరుగవలసిన చట్టంవల్ల కోర్టు తీర్పుల ఫలితంగా ఉపకారం జరుగలేదు: శాసనాల అమలుకు

ఆటంకాలు వచ్చాయి. ఎప్పటికప్పుడు ప్రభుత్వం మరల చట్టాలుచేయవలసి వచ్చింది. రక్షణ కల్పించ దలచుకున్న వారికి రక్షణకలుగకపోయిన కారణంగా ఈ అవకతవకలను సరిదిద్దడానికి ప్రభుత్వంవారు 10, 15 సార్లయినా సవరణ చట్టాలు తీసుకువచ్చి ఉంటారు. ఇంకా ఈసమస్య అలాగే వున్నది. నేను సెలక్టు కమిటిలో ఉండేసభ్యులకు హృదయ పూర్వకంగా విజ్ఞప్తిచేసేది ఒకటే. నాలుగైదు దినాలు అవసరమైతే కూర్చుని అయినాసరే, రైతులుకాని, ఈనాందారులు కాని తిరిగి కోర్టులచుట్టు తిరుగవలసిన అవసరం లేకుండా సమగ్రమైన సవరణలతో కట్టుదిట్టంగా బిల్లు తయారుచేయవలెనని నాకోరిక. భూములు పోవడంమూలంగా ఈనాందారుల కుటుంబాలకు నష్టం వాటిల్లినప్పుడు వారివిషయములో ప్రభుత్వంవారు వేరే ఇతరత్రా సహాయం చేయవచ్చును. దానికి సభ్యులెవరూ ఆక్షేపణ చెప్పరు. వారుకూడా మనందరి మాదిరిగా జీవిస్తున్నమానవులే. పూర్వం పెద్ద ఈనాములుగా ఉన్నా, ఈనాములు పోవడంతో వాటిమీద ఆధారపడి జీవిస్తున్న కొన్ని కుటుంబాలకు నష్టంవచ్చిన సంగతి తెలుసు. వారి విషయంలో ఇతర విధాలుగా సమగ్రమైన భూసంస్కరణల బిల్లు తెచ్చిన తరువాత క్రొత్తగా పంపకం చేయడానికి ప్రభుత్వం చేతులలోనికి వచ్చిన భూములలోనుంచి ఇతరత్రా జీవనాధారంలేని వారికి కొన్ని భూములు ఇవ్వవచ్చును. ఇటువంటి సౌకర్యం ఈనాందారులకు కల్పించవచ్చును. ఈనాం రైతులకు సంబంధించి ఏంతవరకు ఈనాం సమస్యను సమగ్రంగా పరిష్కరించవలసియున్నది. దానిని ప్రక్కదారి పట్టించడం సరిఅయిన పద్ధతికాదు. ఒక ఈనాం రైతు అనుభవిస్తున్న సౌకర్యం, ప్రక్క ఈనాం రైతుకు లేకపోవడం అన్యాయం. కోర్టు తీర్పులు మూలంగా ఎటువంటి ఆక్షేపణ రాకుండా వారిహక్కులకు ఆటంకంకలగని పద్ధతిలో క్షుణ్ణంగా ఆలోచించి ఈ సమస్య మరల కోర్టులకు పోకుండా సమగ్రమైన శాసనాన్ని తయారు చేయవలసిందిగా సెలక్టు కమిటీవారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భములో ఈనాం రైతులకు అనేకసార్లు హామీయిచ్చాము. నష్టపరిహారం ఇచ్చే విషయంలోకూడా చిన్న ఈనాందారులకు జమీందారులకు ఇచ్చిన పద్ధతిలో కాకుండా హెచ్చుగా నష్టపరిహారం ఇచ్చే విషయమై సభ్యులందరూ ఏకీభవిస్తున్నారు. ఈనాంభూమి రైతునకు పోయిన తరువాత కేవలం భూమిమీదనే జీవించే ఈనాందారు పరిస్థితి, అతడు జీవితం నడుపుకోవడమే కష్టమై పోతుంది. అటువంటి వారికి హెచ్చు నష్టపరిహారం ఇవ్వవచ్చును. పెద్ద ఈనాందారుల విషయంలో ప్రభుత్వం కొంత పరిహారం తగ్గించవచ్చును. మరీ నష్టపడినవారికి, ఇదివరలో చెప్పినట్లు, ఇతర సౌకర్యాలు కల్పించవచ్చును. భూసంస్కరణల

తరువాత హెచ్చుగా మిగిలిన భూములను ఇటువంటి కుటుంబాలకు ఇవ్వవచ్చును. ఈనాందారులుకూడా దేశానికేమీ అన్యాయం చేసినవారుకారు. నాకు తెలుసును. చాలామంది ఈనాందారుల కుటుంబాలకు చెందినవారు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని ఎన్నో త్యాగాలుచేశారు. వారిత్యాగాలను దేశం ఎన్నటికీ మరచిపోదు. అయితే, ఒక శాసనం తయారుచేసేటప్పుడు ఆశాసనం అమలులో కొంతమందికి నష్టంకలుగుతుందనే కారణంతో పక్షపాతంవహించడంసరికాదు. కాంగ్రెసు సంస్థలోపనిచేసి ఈనాందారులు త్యాగాలుచేశారనేకారణంతో కాంగ్రెసు ప్రభుత్వం వారి రక్షణకు పూనుకోకుండా సామాన్య ప్రజానీకాన్ని దృష్టిలో పెట్టుకుని శాసన నిర్మాణం చేయవలసియున్నది. దీని ఫలితంగా నష్టపడిన వారికి ఇతరత్రా సహాయం చేయవలసియున్నది. ఈసంగతి చెప్పియేయున్నాను. సెలక్టు కమిటీవారికి మరొకసారి విన్నవిస్తున్నాను. ఈ సమస్య సందర్భంలో ఈనాందారులు, రైతులుకూడా కోర్టులకుపోయి చాలా నష్టపడ్డారు. ఈఖర్చు లెక్కవేస్తే ఈనాందారులు రైతులుకూడా ఆస్థుల విలువకంటె ఎక్కువగా కోర్టులకు ఖర్చు చేసినారనిపిస్తుంది. చాలామంది, ఉభయపక్షాలలోను, సర్వనాశనం అయిపోయారు. Settlement Officer దగ్గరనుంచి హైకోర్టుకు వెళ్ళడానికే ఎంతో ఖర్చులు అయిపోతాయి. ఇంతలో క్రొత్త తీర్పులు క్రొత్త చట్టాలు రావడం, మరల కోర్టులకు పోవడం ఈరకంగా ఎంతైనా నష్టపోయారు. సెలక్టు కమిటీ ఈసమస్యను పూర్తిగా చర్చించాలి. మనం తిరిగి మే నెలలో సమావేశం అవుతున్నాము. అప్పుడు ఈ బిల్లును సమగ్రంగా చర్చించి తిరిగి ఈ సమస్య కోర్టులకు ఎక్కకుండా చట్టం చేయవలసియున్నది. ఆ చట్టంలో రైతుల హక్కులను స్థిరపరచి కోర్టుకు వెళ్ళవలసిన అవసరంలేకుండా చేయాలి. దెబ్బతిన్న చిన్న ఈనాందారులకు సరిఅయిన నష్టపరిహారం ఇవ్వడానికి ఇతరత్రా సహాయం చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని మనవి చేస్తున్నాను. నేను చెప్పిన విషయాలు సెలక్టు కమిటీవారు దృష్టిలో పెట్టుకుని ఆలోచిస్తారని మే నెలలో దీనిని సమగ్రంగా బిల్లుచేసి సభముందుకు తీసుకురావటానికి పూనుకుంటారని ఆశిస్తున్నాను.

*శ్రీ బసవ మానయ్య:—పూజ్యులైన గౌరవ అధ్యక్షా! ఈ ఈనాందారీ విధానమును మార్చుటకు ప్రభుత్వము తెచ్చిన సవరణను పురస్కరించుకొని కొందరు తమ అభిప్రాయములను తెలిపారు. ఈ ఈనాములు, జాగీరులు మొదలైన భూముల సనదులన్నీ చూస్తే అప్పుడు వారు చేసినటువంటి త్యాగంతో కూడిన పనులకు, సేవకు ప్రతిఫలంగా ఆయా ప్రభుత్వాల శాసనాలద్వారా వారికి యివ్వబడినట్లు తేలుతుంది. వారి హక్కులు ఏవిధంగా వుండాలి, ఏ విధంగా రక్షించబడాలనే విషయాలను విశదీకరిస్తూ శ్రీ కృష్ణంరాజు బహదూరుగారు విపులంగా

తెలిపారు. ఆ కాలంలో ఆ పరిస్థితులలో అవి అనుగుణంగా
వుండేవి. ఒక రాజుంటే ఆయన తరువాత ఆయన కొడుకే రాజవుతాడని
నమ్మకం వుండేది. ఆ రాజుల రీవులు, ప్రభుత్వాలు నడిచే కాలంలో ఒక
వ్యక్తి 50—60 గ్రామాల పన్నులు పంపించితే అక్కడి ప్రభుత్వం ఊరు
కుండేది. వారికి ఈనాంలు, జాగీర్లు, డబ్బులో భాగం వచ్చేవిధంగా
యంత్రాన్ని దేశంమీద నడిపించేవారు. కాని, యీనాడు ఎన్నో సంవత్సరాలు
గడచిన తరువాత, ఎంతో మార్పువచ్చిన తరువాత, ఆ విధంగా మాట్లాడి
ప్రయోజనంలేదు. మన దేశ సాతంత్ర్యంలో కూలీలు, రైతులు, బీదలుకూడా
సత్యాగ్రహాలుచేసి ప్రాణదానం చేసిన సంగతి అందరకూ తెలిసినదే.
ఆ రోజులలో నిరంకుశ ప్రభుత్వానికి బాసటగా నిలచి, ప్రభుత్వ యంత్రాం
గంలో పనిచేసిన వారికి ఈనాములు, జాగీరులు యిచ్చినట్లే దేశ స్వాతంత్ర్యం
కోసం పాటుపడి త్యాగంచేసిన రైతులకు, కూలీలకుకూడా భూములను పంచి
యివ్వాలి. 'దున్నేవాడికే' భూమి యివ్వాలి. వారి జీవన ప్రమాణం పెంచేం
దుకే ఈ విధానం అనుసరించ బడుతున్నదని నేను భావిస్తున్నాను. మన
దేశం ఆస్తికుల దేశం. ఉదాత్తమైన నైతిక విలువలు మన సొమ్ము. అనేక
మైన మతాలున్నాయి. దీర్ఘంగా ఆలోచిస్తే ఒక విషయం స్పష్టం అవుతుంది.
ఒక పూటకు సరిపోయినదానికంటే ఎక్కువ దాచడం మహాపాపం అని
మతములయొక్క సారాంశం. మనకు అవసరమైన దానికంటె ఎక్కువ
సంపాదించి దాచుకోవడం మహాపాపం. వారు వైదికులైనా, అద్వైతులైనా,
విశిష్టాద్వైతులైనా, మహమ్మదీయులైనా వారియొక్క అవసరాలకుమించి—
అవి బట్టలు అయినా భోజనమైనా—ఎక్కువ ఉంచుకోవడం నరకానికి
మార్గమవుతందని, హెచ్చుగానున్న సంపదను దేశ అవసరాలకు వినియో
గించాలనేదే సకల ధర్మములయొక్క సారాంశము. ఈ మహాధర్మమును
బోధించు పూజ్యులైన వినోబాభావేగారు భూదాన యజ్ఞం నిమిత్తం దేశంలో
కాలి నడకను బయలుదేరారు. ఇది మహా విచిత్రమైన యజ్ఞమని
మనవి చేస్తున్నాను. ఆ మహా కార్యంలో పూజ్యులయిన జయప్రకాశ
నారాయణగారు ప్రవేశించారు. భారతదేశంలో పూజ్యులయిన శ్రీ నెహ్రూ
తరువాత ఎక్కువ పలుకుబడికలిగిన శ్రీ జయప్రకాశనారాయణ గారు రాజ
కీయ రంగంలో విలువైన, తమ అమూల్యమైన కాలాన్ని భూదానయజ్ఞము
కొరకు వినియోగించుచున్నారు. నిత్య జీవితావసరాలకే లేక మలమలమాడే
రైతుల సమస్యను పరిష్కరించడానికి భూదానంలో వారు ప్రవేశించారు.
వినోబాభావే గారు చెప్పిన రెండవ దానం సంపత్తిదానం. మనదేశం నీతికి
పెట్టింది పేరు. యజ్ఞాలంటే ఒకవిధమైన పరివర్తన. ఆర్థిక సమానత్వాన్ని,

ప్రభుత్వానికి సంబంధంలేకుండ, మానసిక పరివర్తనద్వారా సాధించాలనేది సంపత్తిదాన తాత్పర్యం. పూజ్యులైన జవహర్లాలు నెహూౄగారుకూడ ఆర్థిక సమానత్వం మనదేశంలో కావాలని రోజూ సమావేశాలలో, పార్లమెంటులో, బహిరంగసభలలో, పత్రికలలో పదేపదే తెలుపుతూ వుంటారు. సోషలిష్టు సామాజిక వ్యవస్థపై దేశం పునర్నిర్మింప బడినప్పుడే దేశప్రజల అవసరాలు తీరి, దేశం సుభిక్షంగావుంటుంది. అయితే ఈనాందారులు, జాగీర్దారులు దేశ స్వాతంత్ర్యం కొరకు కాంగ్రెసు ఉద్యమంలో పాల్గొని త్యాగం చేశారని కొందరుమిత్రులు చెప్పారు. అది చాలాసంతోషకరమైన విషయము. చేయ దగినటువంటిదే. చాలా మంచిది. దేశానికి అవసరమైనటు వంటి త్యాగం అందరూ చేయవలసినటువంటిదే. ఏతీరున యింతకు పూర్వం ఈనాందారులు త్యాగం చేశారో, అదే తీరున యిప్పుడు కూడా ప్రభుత్వం కోరినట్లు తమ భూములను త్యాగం చేయాలి. అప్పుడే దేశం సుభిక్షంగా వుంటుంది. అంతేగాని ఆదర్శానికి విరుద్ధంగా ఏదో పైపూత మార్పు చూపించి స్వార్థాన్ని లోపల యిమిడ్చి నడిపించేతంత్రం అంతా దేశాన్ని వెనుకకు తీసుకొనిపోయే మెట్టుమాత్రం అవుతుందని నేను మనవి చేస్తున్నాను. తన స్వార్థాన్ని సాధించ్చడానికి అవసరమైన వీక్షు కల్పించటంతప్ప వేరే ఏమీ భావన వుండదు. కనుక యీ విషయాలను దృష్టిలో వుంచుకొని యీ చట్టాన్ని సవరణ చేయబోయే దానిని ఈనాం దారులు, జాగీర్దారులు విశాలమైన హృదయంతో నైతికంగా శాసనరూపంగా వస్తున్న యీ మార్పులను ఒప్పుకుంటారని నేను ఆశిస్తూ యీ సవరణ బిల్లును బలపరుస్తున్నానని అధ్యక్షులద్వారా ప్రభుత్వానికి తెలుపుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- ఇప్పటికి చర్చ బాగానే జరిగింది. ఇంక చర్చ ముగించి తరువాత అంశమునకు పోతే బాగుంటుంది.

*శ్రీ ఎస్. కె.వి. కృష్ణావతారం (తాడేపల్లిగూడెం-జనరల్):-అధ్యక్షా! ఈనాముల గురించి ఈనాంఎస్టేటులగురించి, వాటికిసంబంధించినశాసనములలో ఇది ఆఖరు శాసనము. ఈ శాసనమును తీసుకురావలసిన అవసరము ఎంతయినావున్నది. 1936 ఈనాము గ్రామాలు ఇప్పటివరకుకూడా ఈ Estates Abolition Act క్రిందకురాలేదు. 1908 ఇనాములు మాత్రము Abolition Act క్రిందకువచ్చాయి, దానివల్ల కొన్ని చిక్కులు ఏర్పడుతున్నవి. అసిస్టెంటు సెటిల్ మెంటు ఆఫీసరు చేసే విచారణలో, 1908 ఎస్టేటు యాక్టు క్రిందకు యీ ఈనాం గ్రామంరాదు, అందుచేత ఇది Abolition Act క్రిందకురాదు. 1936 inam villages అయితే అయివుండవచ్చని, ప్రతితీర్పులోకూడా వ్రాయటం

జరుగుతుంది.ఇదికాకుండా 1936 ఈనాం Villages కుRent Reduction Act ఎప్లై చేస్తోంది. ఈ Rent Reduction Act వల్ల చాలాతక్కువ మొత్తము రైతు ఈనాందారుకు ఇచ్చేటట్లు నిర్ణయించారు. దానివల్ల ఈనాందారుకు చాలా నష్టంవుంది. కాబట్టి అలాంటిశాసన్నాని ఒకసారి Abolition Act క్రిందకు తీసుకువచ్చినట్లయితే ఇది రైతుహక్కుగా స్థిరపడుతుంది. ఈనాం దారుకు కొంత స్థిరత్వముంటుంది. ఇట్లా సంవత్సరానికి ఒకేసారి కొద్ది మొత్తము ఈ Rent Reduction Act క్రింద రైతుచేత ఈనాందారుకు ఇప్పించేదానికన్న, దీనికి ఈనాందారు అసంతృప్తిపడటంకంటే ఒక్క సారి compensation గా ఇవ్వటం అనేది—ఒక్కసారిగా ఇవ్వనివ్వండి - అంచెలవారిగా ఇవ్వనివ్వండి - ఎట్లాగైనా ఈ compensation నిర్ణయించి ఈనాందారుకు ఇచ్చినట్లయితే అది చాలా సంతృప్తి కరముగా వుంటుంది. కాని compensation ఇచ్చే విషయములో మాత్రం 1948 Act లోని రేట్లను అనుసరించి నట్లయితే ఇనాందారుకు చాలా నష్టం వస్తుంది. 1908 ఈనాం గ్రామములు వేరు. 1936 Amendment Act క్రిందకు వచ్చే ఈనాము గ్రామములు వేరు. అది 'ఎనగ్జర్' లో వుంది. ఈ బిల్లు లోగడ వున్న existing section లో ఎలావుంది? దీనికి ఒక మార్పు సూచించారు, existing section 3 లో

"It applies to all estates as defined in section 3, clause (2), of the Madras Estates Land Act 1908, except Inam villages which became estates by virtue of the Madras Estates Land (third amendment) Act, 1936 and hamlets or Kandrigas in Inam villages which became estates by virtue of the Madras Estates Land (Andhra amendment) Act, 1956, but in respect of which both the Melwaram and the Kudiwaram were granted in inam or the Melwaram was granted to a person owning the Kudiwaram there of"

అని వుంది. కాని 1396 చట్టం క్రింద వచ్చే ఈనాం గ్రామాలకు, ఇటీవల Andhra State లో పాస్ చేసిన Madras Estates Land Act, (Andhra amendment) Act 1956ఇంతవరకు apply కాలేదు. 1956 Act. వల్ల ఈనాం గ్రామాలకు 1956 వరకు విస్తరించబడినా, hamlets, కంద్రికలు దానిలోకి తీసుకువచ్చి 'Inam' యొక్క definition ను విస్తరింప జేశాము.

కాని 1908 ఈనాం villages లో ఈనాందారులకు ఒక్క మేలువరం హక్కుమాత్రమే వున్నది. అప్పటివారికి ఈనాంకు ఇచ్చినపుడే శిస్తు వసూలు చేసుకునే హక్కు గూడా ఇచ్చారు. "And a person not owning

Kudiwaram" అని 1908 Madras Estates Land Act నిర్వచనములో ఉంది. అప్పుడు కుడివరములేదు. పూర్వం ఈనాందారుకు భూమిమీద position లేదు. కేవలం మేలువరం హక్కు మాత్రమే వారికి ఇవ్వటము జరిగింది. 1908 లో మాత్రమే శిస్తు వసూలు చేసుకొనే హక్కు రైతుకు వున్నది. 28 సంవత్సరముల తరువాత ఈనాం Village నిర్వచనములో కాలాన్నిబట్టి, గుణాన్ని బట్టి, with the progress of the times and ideas, ను బట్టి 1936 లో కూడా రెండు వరములు (మేలువరము, కుడివరము) శిస్తు వున్నప్పటికి, శిస్తు వసూలు చేసుకొనే హక్కు కాకుండా, కుడివరం హక్కు కూడా ఈనాం ఎస్టేటులక్రింద పరిగణించటానికి ఆ category లోని ఈనాములను 1936 Amendment Act క్రిందకు తీసుకు వచ్చారు. కాబట్టి ఈశాసనమువల్ల మేలువరం, కుడివరం హక్కులు రెండూ వున్న ఈనాం గ్రామాలలో, ఈనాందార్లకు, abolition వల్ల మేలువరం వున్నవారికి 1908 ఈనాం గ్రామాలకు, ఈనాందారులకు సంబంధించిన compensation ఇచ్చినట్లయితే వారికి నష్టం వస్తుంది. కాబట్టి compensation ఇచ్చే విషయములో Select Committee వారు, సభవారు, ప్రభుత్వమువారు విశాల దృష్టితో చూచి, reasonable compensation ఇచ్చే ఏర్పాటుచేస్తే బాగుం టుందని మనవి చేస్తున్నాను. ఏ శాసనములో గూడా right of resumption మనం provide చేసి వుండలేదు. హైదరాబాదు Tenancy legislation లో right of resumption కూడా వుంది. ఈనాందార్లలో కొద్దివసతి కలిగిన వారు, అనాథలు, మైనర్లు, యింకా ఏవిధమైన ఆధారము లేనివారు చాలామంది ఉన్నారు, కాబట్టి వారికి ఎక్కువ మొత్తం compensation ఇవ్వాలని నిర్ణయించినట్లయితే ఈనాం దార్లకు తృప్తికరంగా వుంటుంది. ఆఖరకు ఈ శాసనమువల్ల రైతుకు సుస్థిరత ఏర్పడుతుంది. ఈనాందార్లకు, ఈనాం గ్రామాలకు సంబంధించిన శాసనాలలో ఇది ఆఖరుది కనుక ఆ విధముగా చేసినట్లయితే ఉభయతారకముగా ఉంటుందని, దానివల్ల రైతాంగమునకు గొప్ప హక్కులు, లాభాలు సంక్రమిస్తాయని తెల్పుతూ, ఇలాంటి legislation తెచ్చినందుకు మంత్రివర్గాన్ని అభినందిస్తూ నేను ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

శ్రీ కె. వెంకటరావు:- అధ్యక్షా, ఈ బిల్లులో ఈనాముల సమస్యకు తుదిఘట్టము పూర్తి అవుతుందని అనుకుంటున్నాను. దీనిని గురించి సుమారు 1908 వ సంవత్సరమునుంచి అనగా దాదాపు 50 సం॥ల నుంచి చర్చ నడుస్తూనేఉన్నది. 1908 వ సంవత్సరములో ఎస్టేట్సు లాండు యాక్టు పాస్ చేసినప్పుడు ఏయే

ఈనాములలో మేలువరము హక్కు ఉన్నదో వాటిని ఎస్టేట్సుక్రింద పరిగణించారు. 1936 వ సంవత్సరం వచ్చేసరికి ఏయే ఈనాములలో కుడివరం, మేలువరం హక్కులు ఉన్నవో అటువంటి ఈనాంగ్రామాలను ఎస్టేట్లక్రింద ప్రకటించి, ఈనాందారుకు కుడివరం హక్కు ఉన్నదని నిరూపణ చేసుకొన్నట్లయితే వాటికి అపుడు ఉన్న ఒక ఏడాది శిస్తు చెల్లించినట్లయితే వాటిపై ఈనాందారుకు ఉన్న హక్కు రద్దుఅయిపోతుందని ఒక చట్టం చేశారు. 1945 వ సంవత్సరంలో ఏప్రజాప్రభుత్వం పరిపాలనలో లేకుండా, అడ్వైజరుల పరిపాలన ఉన్నప్పుడు ఒక సమస్యవచ్చింది. అప్పుడు హోల్ ఈనాం విలేజ్ అంటే ఏమిటనేది చర్చకు వచ్చింది. హోల్ ఈనాం విలేజ్ అంటే ఊళ్లో 500 ఎకరాలు ఉంటే, ఆ 500 ఎకరాలు ఈనాం పట్టాక్రింద ఉన్నప్పుడే హోల్ ఈనాం విలేజి అవుతుంది కాని కొంత పట్టావున్నా, పోరంబోకు ఉన్నా, గయా ఉన్నా, ఇద్దరకు ఒకమాటు ఇచ్చినా, ఇద్దరు పంచుకున్నా అది హోల్ ఈనాం విలేజి అవుతుందా, లేదా అనేసమస్య వచ్చింది. దానికి హైకోర్టువారు కొన్ని జడ్జిమెంటులు చెప్పడంవల్ల వాటికి అనుగుణంగా ఈ చట్టాన్ని సవరించి, అవన్నీ ఈనాములేనని నిర్ణయించారు. కాని, శివారు గ్రామాలుగా ఉన్నటువంటి కంద్రికలు, వగైరా ప్రాంతాలు ఈనాం ఎస్టేటులు కావని ఇంకొక తీర్పువచ్చింది. ఈ విషయమై చట్టాన్ని సవరించడానికి 1956 వ సంవత్సరములో కర్నూలులో ఒక చట్టం పాస్‌చేయడం జరిగింది. కాని 1948 వ సంవత్సరంలో ఎస్టేటులను రద్దుచేసినప్పుడు 1936 వ సంవత్సరంలో ఈనాం ఎస్టేట్లుగా పరిగణింపనటువంటి గ్రామాలను రద్దుచేయలేదు. ప్రతి ఈనాంగ్రామములోను, ప్రతి ఈనాం ఎస్టేటులోనూ కూడ శిస్తుతగ్గింపు చట్టము అమలు చేశాము. రైతుకు సంబంధించినంతవరకు భూమిపై అధికారము ఎవరికి ఉన్నప్పటికీ అతనికి ఫరవాలేదు. ఆ అధికారి ఈనాముదారా, జమీందారా, ప్రభుత్వమా అనేది ఒక సిద్ధాంతానికి సంబంధించినటువంటిదే కాని, నిజముగా రైతుకు కావలసినది తాను చెల్లించే పన్ను తగ్గడం మాత్రమే. 10 బస్తాలు ఇచ్చేశిస్తును 2 బస్తాలు చేస్తే రైతు సంతోషిస్తాడు. అది ఎవరికి ఇవ్వమంటే వారికి ఇవ్వడానికి సిద్ధంగా ఉంటాడు. కాబట్టి మొదట శిస్తుతగ్గింపు చట్టము అమలు పరచి ఎబాలిషనును కొన్ని స్టేజీలలో చేశాము. శిస్తుతగ్గింపుచట్టము అన్ని ఎస్టేట్లకు వర్తిస్తుంది. ఈ బిల్లుకు సంబంధించిన ఈనాంగ్రామాలలో శిస్తు తగ్గింపు చట్టము ఇదివరకే అమలులో ఉన్నది. ఇక మిగిలినది అబోలిషన్ మాత్రమే. ఈ అబోలిషనును పూర్తిచేయడం కోసమై ఈ బిల్లును తీసుకువచ్చాము.

అన్ని తరగతుల ఈనాములను ఒక ఎర్రసిరా గీతతో మా రంగారెడ్డిగారు రద్దు చేస్తున్నారు. ఇంక ఈనాం ఎస్టేటులు అనేవి రద్దు కాకుండా ఉండవు.

ఇక మిగిలినదల్లా మా బసవారెడ్డి శంకరయ్య గారికి ఉన్నబాధ. ఆయన ఎంతసేపు మాట్లాడినా, ఒక గంటసేపు మాట్లాడినా ఒకే విషయము చెపుతూ ఉంటారు. నెల్లూరు జిల్లాలో ఒక ఊరువుంది. అది ఈనాం ఎస్టేటు అవునో కాదో అనుమానం వచ్చింది. అది మాకూ అనుమానంగానే ఉంది. అది యీనాంఎస్టేటు కాకపోయినట్లయితే దానికి ప్రత్యేకంగా లెజిస్లేషన్ పెట్టి దానిని రద్దుచేస్తామని క్రిందటి సంవత్సరం శాసన సభలో వాగ్దానం చేశాము, విచారణ జరుగుతున్నది. దానికి సంబంధించిన విషయము లన్నిటినీ పరిశీలిస్తున్నారు. దానిపై వచ్చే జడ్జిమెంటు ప్రకారము ఏమైనా తేడావుంటే ఉంటుంది కాని, లేకపోతే ఎస్టేటు రద్దుచట్టం దానికి వర్తిస్తుంది.

రెండవ విషయం కాంపెన్‌సేషన్‌కు సంబంధించినది. 1948 వ సంవత్సరపు చట్టంక్రింద బేసిక్ యాన్యువల్ సమ్ నిర్ణయించాము. వసూలు చేసే టటువంటి శిస్తుమీద కాకుండా ఫలానా ఫలానా వాటికి నూటికి 33 వంతులు బేసిక్ యాన్యువల్ సమ్ అని నిర్ణయించాము. అలా నిర్ణయించిన వాటికి యిన్నిరెట్లు కాంపెన్‌సేషన్ అని చెప్పాము. తక్కువ పన్నెండున్నర రెట్లు, ఎక్కువ ముప్ఫయిరెట్లు. అపుడు దీనిని గురించి ఒక తీవ్రమైన చర్చ జరిగింది. దానికి ఒక రాజీపద్ధతిని నేను సూచించాను. బేసిక్ యాన్యువల్ సమ్ ఎక్కువ చేసి మల్టిపుల్సు 35 గాని 40 గాని యిస్తాము. అది పుచ్చుకొని వెళ్లిపొండి అని చెప్పినపుడు యీనాందారు లయినటువంటి వారు అడ్డురావడము వల్ల అపుడు యీ అబోలిషన్ జరుగలేదు. ఇన్నాళ్లు దానికి ఒప్పుకోక పోవడమువల్ల యీనాం దార్లకు వచ్చిన లాభమిది. ఆ బేసిక్ యాన్యువల్‌సమ్ అలాగే వుంచి ఆ 30 రెట్లే లెక్కగట్టి ఎబాలిషన్ చేస్తున్నాము. అందుచేత యీ 10 ఏళ్లూ అనుభవించారు కనుక మీకేమీ లేదనీ వాళ్లకి చెప్పవలసి వస్తున్నది. మొదట యే సిద్ధాంతం ప్రకారముగా ఎస్టేటు యబోలిషన్ తల పెట్టామో ఆ సిద్ధాంతం ప్రకారమే యిపుడు యీ యబోలిషన్ చట్టమును పాస్ చేస్తున్నాము. అందుచేత యీ బిల్లును అందరూ ఆహ్లాదంతో అంగీకరించటమే కాకుండా దానిని అందరూ వెల్‌కం చేయవలసిన తరుణంయిది. ఇక మిగిలివున్నది రైత్వారీగ్రామాలలో భూ సంస్కరణ. తెలంగాణాలో అది కూడా పూర్తి అయినది. ఈ చట్టాలన్నీ సమన్వయం చేసి, యింకో మూడు నెలల్లో భూ సంస్కరణల చట్టాన్ని కూడ అమలుచేస్తే ఇక ప్రతిరోజూ బీద ప్రజానీకం, పేద ప్రజానీకం అని యీ సభలో అనవలసిన అవుసరం

ఉండదు. వాళ్లు యీ శాసనసభలోనుంచి బయటకు వెళ్లిపోతారు. యీ బిల్లుతోటి, వచ్చే బిల్లుతోటి భూ సంస్కరణలు పూర్తి అవుతాయి. శ్రీ శంకరయ్యగారు చెప్పినదానిని గురించి తప్పక ఆలోచిస్తామని ఇంకొకసారి వారికి చెబుతున్నాను. ఈ బిల్లు సెలెక్టు కమిటీకి వెళ్లవలసిఉన్నది. సెలెక్టు కమిటీలో యీ బిల్లుకు ఏవైనా అవసరమైన చిన్న మార్పులు సూచిస్తే వాటినికూడా ఈ బిల్లులో చేర్చవచ్చును. యీనాటితో ఇంటర్ మీడియర్‌లను రద్దుచేయడమనేది పూర్తి అవుతుంది. 1937 వ సంవత్సరం నుంచి దేనికై కృషిచేశామో దాని పర్యవసానము యీవాళతో పూర్తి అవుతుంది. యీ బిల్లును సెలెక్టు కమిటీకి పంపించి దానిని సమగ్రంగా చర్చించిన తరువాత ఆమోదించ వలసినదని సభవారిని కోరు తున్నాను.

శ్రీ కె. వి. రంగారెడ్డి :- ఈ బిల్లుకు సంబంధించిన వివరాలను చెప్పకుండానే మమ్మలను యీ బిల్లును చర్చించమన్నారని కొందరు గౌరవ సభ్యులు అన్నారు. ఈ బిల్లుకు సంబంధిన వివరాలు నా దగ్గర ఉన్నవి. కాని మొట్ట మొదటనే చెప్పేఅవకాశము కలుగనందువల్ల నేను వాటిని గురించి చెప్పలేదు. ఇపుడు వారు రెండు దృక్పధములను సూచించారు. జమీందారులు ఏవిధంగానైనా భూములను తన స్వాధీనములో పెట్టుకోవటానికి ప్రయత్నం చేస్తున్నారని ఒక వైపున చెపుతున్నారు. ఇది సరిఅయినదికాదు. కాలం మారినదని జమీందారులు త్యాగం చేయవలసినదని చెప్పినారు. నా అనుభవ [illegible] యీ ప్రశ్నలు యిపుడులేవు. జమీందారులు భూములను ఉంచుకొనడానికి ప్రత్నము చేయడములేదు. వారిని త్యాగం చేయాలని కోరవలసిన అవుసరంకూడాలేదు. అందరూ ఒకే అభిప్రాయానికి వచ్చారు. దేశాభివృద్ధికొరకు యీనాములు మొదలయినవాటిని ఉంచుకొనకూడదనే అభిప్రాయము అందరకూ కలిగినది. పూర్వము జమీందారు, రాజా, నవాబు అని పిలువకుంటే ఎంతో ఉద్రేకానికి వచ్చేవారు. యీనాడు ఎవరినైనా రాజా, దొర, నవాబు అంటే, నన్ను తిడుతున్నావా అని ప్రశ్నిస్తారు. ఈవిధంగా కాలం మారిపోయింది. శిస్తుచెల్లించకుండా భూమి అనుభవములో ఉండాలంటే, నేను దేశద్రోహినా అని ప్రశ్నిస్తున్నారు. ఎవరునూ ఈనాములు ఉండవలెనని కోరడంలేదు కనుక చర్చించవలసిన విషయం అదికాదు. కాని ఒక విషయము మాత్రము చెప్పవలసి యున్నది. ఈ చట్టం ఏవిధంగా అమలు పర్చాలనేదానిని గురించి కొన్ని భేదాభిప్రాయాలున్నవి. ఒక వ్రణం పుట్టినపుడు దానిని కోయవలసిన అవసరం ఉన్నదని అందరూ అనుకొన్నపుడు నొప్పించి కోయవలెనా, నొప్పించకుండా కోయవలెనా అన్న

ప్రశ్నమాత్రం ఆలోచించదగినది. ఈ విషయమును గురించి ఆలోచించ వలసివున్నపుడు చరిత్ర మొదలయినవాటిని మనము తిరుగతోడనక్కరలేదు. ఒకప్పుడు ఆంధ్రప్రదేశమంతా నైజాం పరిపాలనలో ఉండేది కనుక, దాదాపు ఈనాంల పద్ధతి తెలంగాణాలోను, ఆంధ్రలోను ఒకే విధముగా ఉన్నదని కొన్ని ఫైళ్ళనుంచి కనబడుతున్నది. అది దాదాపు ఒకే విధంగా ఉంటున్నది. ఈనాములుగాని, జాగీరులుగాని ఎన్నోవిధాలు ఉన్నవి. తెలంగాణాలో మాత్రము అల్తంగా అనే యీనాములున్నాయి. దానిలో ప్రభుత్వము తరపున ఒక ప్రామిస్ ఉంటుంది. పరంపర, ఎల్లపుడు కూడా మేము యీనాములను స్థిరముగా ఉంచుతామనే ప్రామిస్‌కూడా ఉంటుంది. వాటిలో ఎన్ని లోపాలున్నా తప్పకుండా వాటిని ఉంచవలెననే అభిప్రాయము అపుడుఉండిఉండేదే కాని యిపుడు వాటినిరద్దుచేసే సమయంలో ఈనాంగాని, జాగీరుగాని వాటిని యిచ్చేటప్పుడు ఏఏ వాగ్దానాలు చేయబడినవి అనే వాటిని చూడడంలేదు. రద్దుచేయటానికి అందరూ సిద్ధంగా ఉన్నారు. ఇప్పుడు ఈ బిల్లును అంగీకరించేకొరకు కొందరు సభ్యులు ఇది రైతులకు నష్టం కలిగించేదిగా ఉన్నదని, మరి కొందరు సభ్యులు ఈనాందార్లకు నష్టం కలిగించేదిగా ఉందని, రెండు విధములుగనూ మాట్లాడినారు. అయితే యీ రెండు విషయములనుకూడా దృష్టియందుంచుకొని యీ బిల్లు సిద్ధం చేయబడినది. ఈనాందార్లకు యిచ్చే నష్టపరిహారంకూడా ఎస్టేటురద్దుచట్టంలో ఉండే 37 వ సెక్షను ప్రకారమే యివ్వవలసివున్నది. ఆ సెక్షనులో ఎట్టి మార్పూతేలేదు. ప్రభుత్వం యీ యీనాములకుగాను రూ. 141 లక్షల పైచిల్లర కాంపెన్‌సేషన్ యివ్వవలసివున్నదని లెక్కతేలినది. అయితే యీ పరిహారం 1061 గ్రామాలకు చెందివున్నదని ప్రభుత్వ లెక్కల ప్రకారము తేలింది 1061 గ్రామాలే కాక అనేకవేల గ్రామాలున్నాయని అన్నారు. జిల్లాల వారీగా లెక్కలు నా దగ్గర ఉన్నాయి. ప్రతి జిల్లాలో ఉన్న వాటినన్నిటినీ కలిపి లెక్కపెడితేనే 1061 అయినది. ఒకవేళ 1061 గ్రామాలే కాక 4, 5 వేల గ్రామాలు ఉన్నవనుకొందము. 4, 5 వేల గ్రామాలు ఉన్నప్పటికీ అన్నిటికికూడా యిది వర్తిస్తుంది. అన్నీకూడా రద్దు అవుతవి. అన్నిటికీ కూడా సమానంగానే హక్కులు యివ్వబడుతాయి కనుక గ్రామాదులు ఎక్కువ ఉన్నాయా తక్కువ ఉన్నాయా అన్న విషయం అంత ముఖ్యమైనదికాదు. 1936 వ యీనాములని ఏవి అనబడుతున్నవో వాటికి మేలువారం, కుడివారం రెండు హక్కులుకూడా ఈనాందార్లకు ఉన్నాయి. వాటిపై రైతుకు పట్టాదారీ హక్కులేదు. వాటినన్నిటినీ రద్దుచేసి రైతుకు పట్టాదారీ హక్కు కలిగించుట కొరకే యీబిల్లు ప్రవేశపెట్టబడినది.

కనుక, దీనివల్ల రైతులకు లాభము కలుగదని ఏ కారణములనైతే వారు సూచిస్తున్నారో, అవి సరియైనవి కావు. కేవలం రైతుల ఉపయోగంకొరకే ఈ బిల్లు ప్రవేశపెట్టబడినది. రెండవ వైపు ఈనాందార్లకు compensation కూడా ఇదివరకు 37 Section లో చూపబడిన నియమముల ప్రకారం, ఇచ్చే అవకాశం ఇందులో కలుగుతుంది. కనుక దీనివలన ఉభయులకు నష్టముండదు. ఉభయులకు ఉపయోగంగా ఉంటుంది. ఈ ప్రకారంగా ఎస్టేట్, ఈనాములు అనేవి రద్దుచేసే అవకాశము ప్రభుత్వానికి కలుగుతుంది. ఇంకేమైనా సందేహాలు ఉంటె, Select Committee లో చెప్పే అవకాశం ప్రతివారికీ ఉంటుంది. సభ్యులు చెప్పే సూచనలు సమంజసమైనవైతే, ఆ విధంగా Select Committee లో మార్పులు తీసుకరావచ్చు. కనుక దీనిని Select Committee కి పంపించుటకు అందరు ఏకగ్రీవంగా అంగీకరించవలెనని కోరుతూ నేను సమాప్తి చేస్తున్నాను.

MR. SPEAKER: The question is:

"That the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Amendment) Bill, 1957, be referred to a Select Committee consisting of the following members":—

1. Sri K. V. Ranga Reddi, Minister for Revenue.
2. ,, Kala Venkata Rao.
3. ,, E. Ayyapu Reddi.
4. ,, T. Veeraraghavulu.
5. ,, K. V. Ramanayya Naidu.
6. ,, V. V. Krishnam Raju Bahadur.
7. ,, M. S. Rajalingam.
8. ,, P. Rajagopal Naidu.
9. ,, M. Narsing Rao.
10. ,, G. Latchanna.
11. ,, A. Yeruku Naidu.
12. ,, B. Sankaraiah.
13. ,, Pillalamarri Venkateswarlu.
14. ,, C. V. Suryanarayana Raju.
15. ,, K. Koti Reddi.

The motion was adopted.

MR. SPEAKER: Sri K. V. Ranga Reddi will be the Chairman of the Select Committee.

## IMPROVEMENTS TO ACOUSTIC AND SEATING ARRANGEMENTS IN THE HOUSE.

మిస్టర్ స్పీకర్:- ఇక, గుంటూరులో మిల్లు యజమానులు, workers విషయమై Industries & Labour Minister గారున్నూ Home Minister గారు కూడ చెప్పారు. దానివిషయమై ఇప్పుడు మనం ఒక గంట చర్చ పెట్టుకున్నాము. ఈచర్చ ప్రారంభించేముందు మరొక విషయం చెప్ప వలసియున్నది. ఒక గౌరవసభ్యుడు ఈ అసెంబ్లీ building అంతా ఎప్పుడు repair చేస్తారని, అందరికిబాగావినపడేటట్లుsound improvement, lighting improvements, గోషా తెరలు వేయేటట్లున్నూ, seating arrangementలో కొంతimprove చేసిఇంకాఎక్కువseats arrange చేసేటట్లు, ఇదంతాఎప్పుడు చేస్తారనిఅడిగారు. ఈవిషయం బాగా ఆలోచిస్తున్నాము. మొన్ననే ఆఫీసర్లకమిటీ కూడా ఒకటి పెట్టాము. నరసింగరావుగారు నేనుకూడా ఉండి అంతాచూచి ఆలోచించాము. ఇంకొక పదేళ్ళపాటు ఏమీ ఇబ్బంది లేకుండా చక్కగా ఉండేటట్లు చేద్దామనే అభిప్రాయంఉన్నది. దానికి సుమారు రెండులక్షలు అవుతుంది. ముఖ్యమంత్రి గారు, ఆర్థికమంత్రిగారు కూడా దీనికి సంసిద్ధంగానే ఉన్నారు. 100 Microphones, 200 loud speakers పెట్టేవిషయంలో ఒక కంపెనీ quotations ఇచ్చారు. దీనికి నాలుగు నెలలు పడుతుందట. ఇంక ఇతర కంపెనీలు కూడా quotations ఇవ్వవచ్చు. మొత్తంమీద 100 Microphones, 200 loud speakers పెడితే sound బాగా వస్తుంది. ప్రతిధ్వని లేకుండా చేసుకోవచ్చును. తరువాత Press వారికిని, సెక్రటరీలకును ప్రక్కనే arrangements చేస్తామని అభిప్రాయం ఉన్నది. Air condition ఏర్పాటు కూడా చేయవలెనని యున్నది. గాని దీనికి రెండు మూడు లక్షలు అవుతుంది. కనుక అది తరువాత చూచుకోవచ్చును, ముందు అవసరమైనవి ముఖ్యమైనవి చేసుకొందామని అనుకొంటున్నాము. రేపు మళ్ళీ జూలై ప్రారంభంలో బడ్జెట్ సమావేశము అయ్యేలోగానే సాధ్యమైనంత త్వరగా ఈ repairs, ఏర్పాట్లు చేయాలని ఆలోచిస్తున్నాము. ఈ విషయం అందరు గౌరవ సభ్యులకు తెలియ పరుస్తున్నాను.

శ్రీ పి. రామాచార్లు :- ఈ సమావేశము ఈ నాటితో ముగుస్తుందా ? లేకపోతే ఎప్పుడు ముగుస్తుంది ?

## DISCUSSION UNDER RULE 70 RE: STRIKE IN GUNTUR RICE MILLS.

మిస్టర్ స్పీకర్ :- గుంటూరు మిల్లు యజమానులు, workers విషయం గురించి చర్చ అయిపోవడంతోటే ఈ సమావేశం ఈ వేళతో ముగుస్తుంది. మళ్ళీ మేనెల 3వ తారీఖున ఉదయం 8-30 గంటలకు సమావేశ మౌతాము. అప్పుడు 4, 5 రోజులు సమావేశము ఉండవచ్చును, పనిని బట్టి. ఎట్లాగూ 6వ తారీఖునే ప్రెసిడెంటు ఎన్నిక సందర్భంలో ,అందరు రావలసి యుంటుంది. కనుక 3వ తారీఖున సమావేశమౌతాము. ఇప్పుడు గుంటూరు విషయమై చర్చ 12 మొదలుకొని 1 గంటవరకు జరుగుతుంది. అది కావడంతో సభ ముగుస్తుంది. ఈ చర్చను పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ప్రారంభించ వలసిందని కోరుతున్నాను.

*శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు:-అధ్యక్షా, గుంటూరులో ఉన్న rice mills తగాదాల గురించి నిన్న Labour మంత్రిగారు ఒక ప్రకటన చేశారు. వారు చేసినటువంటి ప్రకటనలో ప్రధానమైనటువంటి విషయాలతో మేము ఏకీభవించలేకపోతున్నాము. అసలు కార్మికులు తమ జీతాలను ఎక్కువ చేయమని కోరడంవల్ల ఈ తగాదా వచ్చిందని చెప్పారు. తరువాత, గవర్నమెంటు ఎంతవరకు అయితే చేయటానికి అవకాశమున్నదో ఏ కార్యకలాపాలు చేసినట్టయితే తగాదా పరిష్కారం కావడానికి వీలున్నదో ఆకార్యకలాపమంతా గవర్నమెంటు జాగ్రత్తగా ముగించింది. అయినప్పటికిని తగాదా అట్లాగే ఉన్నది. దానికి బాధ్యత కొంత కార్మికులది, కొంత మిగిలిన వారిది అనే విధంగా కార్మికుల నెత్తిమీద ఆరోపణ చేయడం జరిగింది. నేను ఈ అభిప్రాయంతో ఏ మాత్రం ఏకీభవించలేక పోతున్నాను.

SRI V. B. RAJU : It is the contention of the millers. That is what I said.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు :-"It is the contention of the millers" అనికూడ చెప్పలేదు. వారుచెప్పింది మేము జాగ్రత్తగా follow అయినాము. ఒకవేళ అది contention of the millers అయినట్లయితే, మంత్రిగారి అభిప్రాయమేమో అదికూడ చెప్పలేదన్న మాట.

శ్రీ వి. బి. రాజు:- నిన్న "point of fact" చెప్పాను గాని నా opinion చెప్పలేదు.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు :- అందువల్ల ప్రధానంగా ఈ తగాదాకు కారణం ఏమిటి అనేది ముందు ఆలోచించాలని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

అసలు ఈ తగాదా రావడానికి కారణం, mills అన్నీకూడా 11-11-1956 తేదీన మూసివేయడం జరిగింది. ఈ విషయం Labour Officer మొన్న ప్రభుత్వానికి పంపిన జవాబులోనే ఖచ్చితంగా తెలియజేశారు. దాని తరువాత 24-11-1956 తేదీన Millers' Association తరఫున ఒక statement పంపించడం జరిగింది. దాని ప్రకారం, 'అక్కడ ఉండేటటువంటి రేట్లు ఎక్కువగా ఉన్నాయి. అవి తగ్గించాలంటే కార్మికులు అంగీకరించలేదు, అవి మేము ఇచ్చుకోలేము, తగ్గించాలని' చెప్పారు. దాని మీదట ఈ mills అన్నీ, గుంటూరులో ఉన్న 9 rice mills అన్నీ మూసివేయడం జరిగింది. దాని ద్వారా 400 మంది కార్మికులు, ముఖ్యంగా daily labour 300 మంది, ముతాలేబర్ 90 మంది నిరుద్యోగులైనారు. అంటె దీనిని బట్టి మనకు ఒక విషయం స్పష్టంగా బోధపడుతుంది. మిల్లు యజమానులు ఎక్కువ లాభాలు సంపాదించడానికి, కార్మికుల యొక్క పరిస్థితి రోజు రోజుకూ అధ్వాన్నము అయిపోతున్నప్పటికీ కూడా జీవన ప్రమాణము రోజు రోజుకు పెరిగి పోతున్నప్పటికి కూడా, కార్మికులకు వచ్చేటటువంటి సంపాదన తగ్గించాలనేటటువంటి పట్టుదలతోనే ఈ విధమైనటువంటి చర్యలకు దిగారు. అందువల్ల ప్రథమముగా ఎవరిది తప్పు, ఎవరు ఈ వివాదాన్ని కల్పించారు అని మనము ఆలోచించినప్పుడు దీనికి గుంటూరు మిల్లు యజమానులే కారకులు అని చెప్పడానికి ఎవరికీ ఏ విధమైన అనుమానం కూడా లేదు. ఏ విధంగాను adjudication ముందుకు పోకుండా వాళ్ళు చనువు తీసుకొని ఈ విధంగా mills అన్నీ మూసివేశారు అంటే, ప్రభుత్వం ఈ విషయంలో కదలకుండా ఉండడంవల్ల వారు ఏ రకమైన చర్యలు తీసుకొంటారు, అనే విషయం మనకు స్పష్టంగా బోధపడుతుంది. తరువాత 12-12-1956 తేదీన అక్కడ ముఠాదారులమేస్త్రీల నందరిని మేము dismiss చేస్తున్నామని నోటీసులు పంపించారు. 11-11-1956 తేదీన lockout చేస్తే 12-12-1956 తేదీన ముఠాదారుల మేస్త్రీలను dismiss చేసున్నామని నోటీసు పంపించారు. ఎందువల్ల డిస్మిస్ చేస్తున్నారు? Lock out ఒక కారణమువల్ల చేశారు. డిస్మిస్ ఒక కారణంవల్ల చేస్తున్నారు. డిస్మిస్ చేసి కొత్తవాళ్ళను black legs ను పెట్టుకొనుటకు పూనుకొన్నారు. black legs ను పెట్టుకొనుటకు, వాళ్లమీద పెత్తనం చేయుటకు ఒక మేస్త్రీని తెచ్చారు. ఆ మేస్త్రీకి మిల్లు యజమానులు డబ్బుయివ్వరు. కార్మికుల జీతాలలో నుంచి అతనికి నెలకు రు. 100 లు ముట్టజెప్పాలి. ఆ మేస్త్రీయిష్టంవచ్చిన వాళ్లను అట్టేపెట్టుకొని మిగిలిన వాళ్లను తీసివేయటం, labour officer ను సంప్రదించటం, ఈఅధికారం మేస్త్రీ చేతులలో పెట్టుకుంటాడట. దీనికి కార్మికులు

అంగీకరించలేదు. అక్కడ daily paid staff ఉన్నది. 22-12-1956 తేదీన వాళ్లను తొలగిస్తూ మిల్లు యజమానులు, గేటుకు నోటీసులు కట్టారు. వాళ్లను ఎందువల్ల తొలగించ వలసి వచ్చిందో చెప్పలేదు. వారుచెప్పిన కారణం ఏమంటే, ఆ యూనియన్ కమ్యూనిస్టు నాయకత్వం క్రింద ఉన్నదిగనుక తొలగిస్తున్నామని చెప్పారు. సరిగా పనిచేయుటలేదని చెప్పారు. ఈ విషయం lock out కు పూర్వమే చెప్పియుండ వలయునని, lock out సిన తరువాత ఈ కారణాలు చెప్పటంలో అర్థం ఏమిటో మంత్రిగారు గ్రహించాలని కోరుతున్నాను. 11-11-1956 న, తగాదా ప్రారంభమైనా, మిల్లు మూసినప్పుడు Conciliation ఆఫీసరు ప్రత్యక్షంగా ఉండి, యిది సంప్రదింపుల ద్వారా పరిష్కారం కాలేదని తెలిసి, దానిని పరిష్కారం చేయటానికి వీలు లేనప్పుడు adjudication కు refer చేయాలి, Industrial Tribunal కు refer చేయాలి అనే నిర్ణయానికి రాలేదు. అలాంటి నిర్ణయానికి రాకుండా కొత్త labour ను పెట్టుకొనుటకు అవకాశం యిచ్చారు. కొత్తలేబరును police సహాయంతో పోలీసు vans లో ఎక్కించుకు తీసుకువచ్చారు. కార్మికులు తప్పు చేసినట్లయితే నిర్దాక్షిణ్యంగా శిక్షిస్తున్నారు, యజమానులు notice లేకుండా lockout చేసి మళ్ళీ మిల్లును నడిపించటానికి కొత్త labour ను police vans లో ఎక్కించుకు తీసుకు వచ్చి పని చేయించటానికి తయారయితే, యిది ఏమి న్యాయమో, ఏచట్టం అంగీకరిస్తుందో నాకు బోధపడుట లేదు. 400 మంది కార్మికులను నిరుద్యోగులుగా చేయటానికి పోలీసు vans, పోలీసులు ఉపయోగ పడేటట్లయితే, అలాంటి పోలీసులు అక్కడ ఉండుట అనవసరమని తెలియ జేయవలసిన అవసరం ఉంటుంది. Lockout అయిన 14 రోజుల తరువాత Conciliation Officer, Conciliation ప్రారంభించాడు. అది విఫలమయినది. Conciliation జరగలేదు. Labour Commissioner వచ్చాడు. ఆయనను కొత్తగా appoint చేశారు. ఆయనకు ఈ డిపార్టుమెంటుతో పరిచయంలేదు. కొత్త ఆఫీసరు అగుటవలన వారు యీ సమస్యను పరిష్కరించే బదులు యింకా క్లిష్టము చేశారు. 28-12-1956 తేది నుంచి పని చేస్తూ ఉన్న black legs ను (దొంగ కూలీలను) ఎవరినైతే కార్మికుల మధ్య చీలికలు కలుగ జేసేందుకు తీసుకు వచ్చారో వాళ్ళను కూడా గుర్తించాలన్నారు. Lockout న్యాయమైనప్పటికీ తిరిగి పని చేయదలచుకొన్నప్పుడు పాత వాళ్ళను పెట్టుకొంటారు. ఇటీవల హైదరాబాదులో Electricity, P. W. D. వర్కర్సు ఆ సమ్మె జరిగినప్పుడు కూడా, ఆ సమ్మెకాలంలో ప్రభుత్వం పని జరగటానికి గాను కొంతమంది labour ను employ చేసింది. సమ్మె పూర్తి

అయి తిరిగి పాత వాళ్ళను పెట్టుకున్నప్పుడు కొత్త వాళ్ళకు ఉద్వాసన చెప్పి పంపివేశారు. ప్రభుత్వమే ఆపని చేసింది. ఈ మంత్రిగారు కూడా చాలాకాలం లేబరు నాయకులుగా ఉన్నారు. వారికి తెలుసు. తిరిగి పని ప్రారంభించినప్పుడు black legs ను తొలగించటం జరుగుతుంది. కాని ఈ private management మాత్రం అల్లాకాదు. వారికి యిష్టంవచ్చిన black legs ను పెట్టుకోవాలని కోరుతోంది. ఇది న్యాయమా? మంత్రిగారు తీవ్రంగా ఆలోచించారా అని అడుగుతున్నాను. ఈ సందర్భంలో మరొక విషయం మంత్రిగారి దృష్టికి తీసుకరావలసిన అవసరం ఉన్నది. ఈ ముఠా కార్మికులను కాంట్రాక్టు లేబరుఅని మంత్రిగారు వాడారు. వారు ఈ విషయం పూర్తిగా పరిశీలించ లేదేమో. దీనికి సంబంధించిన judgments, adjudication awards కొన్ని ఉన్నాయి. అవన్నీ తెప్పించి చూడమని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఏ సంవత్సరమో exact గా జ్ఞాపకం లేదు— ఏలూరు రైస్‌మిల్ డిస్ప్యూట్‌లో ప్రభుత్వం award యిచ్చింది. ముఠా వర్కర్సును కంటాక్టు లేబరుఅని అంగీకరించలేదు. యజమానులు ఆ ప్రతిపాదన చేస్తే ఆ ట్రిబ్యునల్, కంటాక్టు లేబరు అనే నిర్వచనాన్ని నిరాకరించింది. This is a type of special labour. అందరూ కలసి ఉమ్మడిగా చేస్తే పని పూర్తిఅవుతుందని నిర్వచనం యిచ్చారు. దానికి కంటాక్టు లేబరు అని నిర్వచనం యివ్వలేదు. కాని కొత్తగా ఉద్యోగం స్వీకరించిన Labour Commissioner దాని కిచ్చిన నిర్వచనం దురదృష్టవశాత్తు మంత్రిగారు అంగీకరించటం జరిగింది. యీ ముఠా లేబరు గురించి రైస్‌మిల్స్ సందర్భములో Government of India ఒక విచారణ కమిటీ వేస్తే, ఆ కమిటీ ఒక రిపోర్టుయిచ్చింది. ఇది Contract labour కాదని, ఒకspecial labourఅని piece-rate labour క్రిందకు వస్తుందని వ్రాసింది. ఆ labour కు Industrial Relations Act వర్తించదు. కాని మంత్రిగారు ఆ నిర్ణయానికి ఎందుకు రావలసి వచ్చిందో బాగా ఆలోచించాలి. ముఠా labour కంటాక్టు లేబరు కాదు అని "it is a special type of labour which we call piece-rate labour" అని అనేకచోట్ల ఉన్నది. ఈ ప్రభుత్వం వేరే attitude తీసుకుంటే దానివల్ల వచ్చే కొత్త ఫలితాలు ఆలోచించవలసి యుంటుందని మంత్రిగారిని కోరుతున్నాను. మంత్రిగారు ఒక విషయం చెప్పారు. ప్రభుత్వం ఎప్పుడూ లేబరుకోపమే ఉంటుందని, ఒకవేళ తప్పు చేస్తే labour side నే తప్పు చేస్తుందని చెప్పారు. దానిమీదే నిలబడి ఉండమని కోరుతున్నాను—ఎందువల్లనంటే యీ ముఠా లేబరు, కంటాక్టు లేబరో, piece rate లేబరో తేలలేదు. అది adjudication కు పోవలసిన విషయం. ఆ విధంగా మంత్రిగారు అభిప్రాయం చెప్పకూడదు.

శ్రీ వి. బి. రాజు:—మంత్రిగారి అభిప్రాయమని ఎప్పుడు చెప్పారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- నిన్న యిచ్చిన ఉపన్యాసం చదవండి.

SRI V. B. RAJU:— I am only just stating the point of facts. I am not giving any opinion.

SRI PILLALAMARRI VENKATESWARLU :— Whatever it may be, I accept that. యీ ముఠా లేబరు కంట్రాక్టు లేబరుకాదు-ఇది పీస్ రేట్ లేబర్ అని మేము చెప్పుతున్నాం. మిల్లు యజమానులు contract labour అని contest చేసే టట్లయితే the matter is to be decided by a Tribunal. ప్రభుత్వం ఏమి చేసి ఉండవలసిందనేదికూడ నేను deal చేస్తున్నాను.

20 వతేదీన మంత్రిగారు గుంటూరు వెళ్ళారు. కార్మికుల ప్రతినిధులను కలుసుకొన్నారు. మూడువేల కార్మికులను మంత్రిగారు బహిరంగంగా address చేశారు. కార్మికులకు ప్రభుత్వం ఎప్పుడూ సహాయం చేస్తుందని, కార్మికుల జీతాలు తగ్గించుటకు గాని, పనులనుంచి తొలగించుటకు గాని ప్రభుత్వం అంగీకరించదని ఖచ్చితంగా చెప్పారు. ఆ విధంగా decision ఇచ్చారు. కార్మికులుకూడ హర్షించారు. ఆప్రకారం పరిష్కారం జరుగుతుందని అందరూ ఆశించారు. అక్కడ మంత్రిగారిని award యివ్వమని కోరారు. రైస్‌మిల్ యజమానులు, బాధ్యత కలవారంతా ఉండి సంతకాలుపెట్టారు. అందులో కొత్తవి, technical ponits ఏమీ లేవు మంత్రిగారి decision ను ఆధారంచేసుకొని కార్మికులచేత. యజమానులచేత ఒప్పించి శాంతిని ఏర్పాటు చేయటం మంత్రిగారి విద్యుక్త ధర్మం అయివున్నది. దురదృష్టవశాత్తు అది జరగలేదు. మూడు రోజులలో award పంపిస్తామని చెప్పారు. నెల రోజు లయినా award పంపలేదు. ఈ లోపున జరిగిన దేమిటి? రైస్‌మిల్ యజమానులు పాతవాళ్ళను తొలగించి, కొత్తవాళ్ళను చేర్చుకొన్నారు. లేబరు కమీషనరు ఉత్తర్వులు పంపారు. (Daily rate labour) రోజు కూలి తీసుకొని మస్తరు వేయించుకొనే వారిని తీసుకోవాలని, వారిని ఎందుకు తీసుకొనరో చెప్పమని కోరారు. లేబరు కమీషనరు అభిప్రాయాన్ని మిల్లు యజమానులు ఖాతరు చేయలేదు.

దానిమీద చర్య తీసుకున్నారా? అదైనా ఒప్పించటానికి ప్రయత్నము చేశారాంటే, అదేమీ చేయలేదు. ముఠా కార్మికులు వచ్చారు. వారిద్వారా యీ తగాదా పరిష్కారము కావాల్సి ఉంది. ఈ విషయము మంత్రిగారికి చెప్పారు. మంత్రిగారు యిచ్చిన award చూడండి. మంత్రిగారు అక్కడికిపోయి యదార్థ పరిస్థితులు చూచి వచ్చారు గనుక తెల్సుకపోలేదు.

ఈ పరిస్థితులలో ఎవరిది న్యాయమో ఎవరిది అన్యాయమో ఎవరికైనా బోధ పడుతుంది. ఆంధ్రనుంచి యిక్కడికి హైద్రాబాదు వచ్చాము. హైద్రాబాదు వచ్చినతరువాతకూడ వారు యిచ్చిన award వారే చెప్పారు. ఇందులో జరిగే ముఖ్య విషయము ఏమిటంటే పాత కూలీలను రెండు వందలు, కొత్త కూలీలను ఒక వంద అట్టే పెట్టుతారట. ఈ కూలీలమీద ఎవరినో ఒక మేస్త్రీని నెలకు నూరు రూపాయల జీతము యిచ్చి అట్టే పెట్టుతారట. అలాంటి సందర్భములో ఏదైనా disciplinary action తీసుకోవలసి వస్తే, యీ మేస్త్రీతో, లేబరు కమిషనరుతో సంప్రదించిన తరువాతనే disciplinary action తీసుకుంటారట. తీసివేసినవారికి మాత్రము ఒక నెల జీతము యిస్తారట. నేను చెప్పేది ఒక విషయము ఆలోచించండి. ఇందులో వున్న వివాదగ్రస్థమైన విషయము ఏమిటి? ఈ విధముగా Lock out చేయడము న్యాయమా, అన్యాయమా? lock out చేయడను అన్యాయము అయితే కార్మికులను మరల పనిలో పెట్టవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నదా, లేదా? Lock చేసిన రోజులకు వారికి జీతము యివ్వాలా? లేదా? ఈ విషయాలన్నీ మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తే, యిందులో లేనటు వంటి విషయాన్ని తీసుకొని వచ్చి చెపుతూ ఉంటారు. ఆ ముఠాదారునిక్రింద వారు ఉన్నారు. అనేకమంది black legs గా ఉన్నవారు ఉన్నారు. వీరిలో కాంగ్రెసు పార్టీవారుకూడ ఉన్నారు. Black legs యొక్క తోడ్పాటులేని సమ్మె ఎక్కడైనా ఉన్నదేమో ఆలోచించండి. Black legs సమ్మెను విచ్ఛిన్నము చేయటానికి, దురదృష్టవశాత్తు ఈ రోజులలో కార్మికులలో ఉన్న పరిస్థితులనుబట్టి కొంతమంది కార్మికులు blak legs లోనికి వెళ్లుతారు. అయితే అది ఒక పెద్ద సమస్యగా ఉంటుందా అని అడుగుతున్నాను. ఏ factory dispute విషయములోను యిచ్చిన award ను బట్టి అయినా చెప్పగలమా? వారియొక్క grievances ఏ విధంగానైనా adjust చేయడము, ఇంక ఏమి చేయాలిఅనేదివేరే విషయము. ఏదైనా ఒకవిషయమువచ్చినప్పుడు, దానిమీద సమ్మె ప్రారంభించారని ఒక పెద్దసమస్యగాచేసిఅక్కడ ఉన్న ముఠా దారుని తీసుకొనిపోయి ఒక నూరు రూపాయలు కట్టి బెట్టండి అని, ముఠా దారుడు అనే పేరుతో ఒక పెద్ద మనుష్యుని, వారి నెత్తిమీద పెత్తనం సాగించటానికి తీసుకుని వచ్చి పెట్టారు. మంత్రిగారు ఇచ్చిన award లో ఏవైనా పొరబాట్లుంటే మీరందరుప్రధానంగా చూడమని కోరుతున్నాను. సమస్య పరిష్కారము కావటానికి ఉపయోగపడలేదు. మిల్లు యజమానులు యీ awards ను అంగీకరించలేదు. ఎవరైతే ఒకరు బాధ్యత తీసుకొని యీ సమస్య పరిష్కరించటానికి ఒక ఒడంబడికకు వచ్చినప్పుడు ఎప్పుడైతే ఆ

ఒడంబడిక పత్రముమీద సంతకము చేశారో, అదిఎవరుచేశారో వారి పేరు చెప్ప డము నాకు యిష్టము లేదు. ఆ పేరు మంత్రిగారికి తెలుసును. వారు దీనితో సంబంధము లేదని ఎందువల్ల ప్రకటించ వలసి వచ్చింది ? అది ఆమోదించి సంతకము చేసిన తరువాత, ఆ ఒడంబడికను అమలులో పెట్టుతారా, లేదా ? లేకపోతే నేను యిదివరలో పోలీసుల సహాయము యిచ్చి, black legs ను పంపించానో, అదేవిధముగా యిప్పుడు factory లోనికి క్రొత్త labourers ను పంపించటానికి తయారవుతానని అయినా ప్రభుత్వము చెప్పిందా అంటే, అదేమిజరుగలేదు. ఆవిధముగాకూడ చేయకుండా, వారందరినీ తొలగించడము జరిగింది. ఈరోజున నాలుగువందలమంది, తిండితిప్పలులేక అల్లాడిపోయే పరిస్థితులు వచ్చినవి. అలాంటి సందర్భములో ప్రభుత్వము ఏమిచేయవలసి యుండును అనేసమస్యవచ్చేటప్పటికి, మేము చేయగలిగినదంతయు చేశాము అని చెబుతున్నారు. చేయవలసిందిఅంతా చేయలేదనే నావాదన. ఎప్పుడైతే తగాదావచ్చిందో, lock out చేయడం ఏమిఆలోచించకుండానే illegal అని declare చేయవలసియుండెను. అదిచేసినప్పుడు, దానిని వెంటనే ఏట్రిబ్యు నలుకో రిఫర్ చేయటానికి ప్రభుత్వము అంగీకరించిందా? అదికూడ చేయలేదు.

(Mr. Deputy Speaker in the Chair)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మీరు యిప్పటికి 15 నిమిషాలు మాట్లాడారు. ఇంక 45 నిమిషములలో దీని discussion పూర్తి చేయవలసియున్నది. మీ తరు వాత యింకా యిద్దరు discussion లో పాల్గొనేవారు ఉన్నారు. ఇంకా ఎక్కువ మంది మాట్లాడదలిస్తే యీ discussion కు టైము ఎక్కువ కావాలంటే, ఆ విషయము తెలుపగలరు. లేకపోతే యిప్పుడు మనకు ఉన్న టైమునే limit చేయవలసియుంటే, ఒక్కొక్కరికి అయిదు నిమిషములకంటే యివ్వ టానికి వీలుండదు. ఇంకనుఎవరైనా మాట్లాడేటట్లైతే వారికి ఒక్కొక్కరికి మూడునిమిషములే యివ్వబడుతుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- ఇప్పటికైనా మేము ఒక సూచన చేస్తున్నాము. గుంటూరులో ఒకటి Industrial Court అని పెట్టారు. క్రొత్త చట్టము ప్రకారము ప్రభుత్వము యీలాంటి తగాదాలు పరిష్కరించటానికి ఆ కోర్టు ద్వారా అవకాశములున్నవి. ఇవి అన్నికూడ ఆలోచించి చేయమని ప్రభు త్వాన్ని కోరుతున్నాము. మరొక విషయము చెప్పి ముగిస్తాను. ఈ తగాదాల వల్ల అక్కడ తీవ్రమైన పరిస్థితులు ఏర్పడినవి. దీనివల్ల కార్మికులలో చాలా అసంతృప్తి ఏర్పడియున్నది. ఒక వేళ కార్మికులకు ఆ ఫ్యాక్టరీలో ఈనాడు పనిచేస్తున్న black legs కు, ఒకవేళ ప్రభుత్వం జోక్యం కలుగజేసుకుని యీ award ను అమలు జరిపిస్తామని అనుకుంటే, యీ రెండువందల

మంది లేచిపోతారేమో అని, ఫ్యాక్టరీ అంతా ఖాళీ అయిపోతుందేమో అనే భయము ఫ్యాక్టరీ యజమానులకు ఉన్నది. ఈ award ను బట్టి ప్రభుత్వము చర్య తీసుకుంటారేమో నని భయముకూడ వున్నది. ఈ రెండు ఆధారముగా తీసుకుని అనేక రకముల ఘర్షణలు జరిపారనేది ఇక్కడ వున్న సభ్యుల కందరికినీ తెలుసు. ఇది అంతా మొన్నమొన్నటి విషయముకాదు. మొన్న జరిగినది చాలా విచారకరమైన విషయము. అంతా ఒకరోజున జరిగిందికాదు. ఏరెండు, మూడు మాసములుగానో జరుగుతూ వచ్చిన పరిస్థితుల వల్ల, వాటి యొక్క కల్మషమువల్ల జరిగినవి తప్ప, వేరేమి కాదు. Black legs అయిన వారు, మిల్లు యజమానులు, మిగిలిన కార్మికులను రెచ్చగొట్టటానికి అనేక విధములైన ప్రయత్నాలు చేశారు. వాటి అన్నింటికీ ఉదహారణలు కావా లంటే ఎన్నో చెప్పగలను. ఈ దెబ్బలాటలన్నీ జరగటానికి ప్రయత్నము చేసింది వారు తప్ప మరెవ్వరు కారు. కొన్నికొన్ని చోట్ల ఎక్కువగా జరిగిన మాట వాస్తవమే జీపులు తగలపెట్టడము, యిలాంటివికూడ జరిగాయి. కాని వాటి అన్నింటికీ కారకులు ఎవరో గుర్తించాలని అంటున్నాను. జరుగ వలసినవి కావు. నిజమే కాని వాటిఅన్నింటికీ కూడ బాధ్యత పూర్వం పనిచేసి యీరోజున నిరుద్యోగులుగా ఉన్న కార్మికులది అని చెప్పడము సంమైనదికాదు. ప్రభుత్వము యీ సంఘటనలు అన్నీ జరుగకముందే ఏదైనా ఒక నిర్ణయ మునకు వచ్చి, ఆ award ను అమలు జరిపియుంటే యిది జరిగియుండేది కాదు. ఏదైనా ఒక సక్రమమైన విచారణ జరిపి, సమ్మతమైన నిర్ణయా నికి వచ్చిఉంటే, యీ తగాదాలు రాకపొయ్యేవే. కాబట్టి జరిగిన incidents అన్నీ ప్రభుత్వము పూర్తిగా విచారణ చేసి, ఆలోచించండి. ఆలోచించిన తరువాతనే ఏనిర్ణయానికైనా వస్తే ఉపయోగముగా ఉంటుంది. కాబట్టి యీ రోజున అయినా సరే, మంత్రిగారు ఏనిర్ణయమునకైనా రానియ్యండి. కార్మి కులకు ఏఅన్యాయము జరిగినా సరే, award ను అమలు జరపండి అని ఎన్నో విజ్ఞప్తులు, టెలిగ్రాములు పంపించారు. అది అయినా అమలుజరప మని విజ్ఞప్తిచేస్తూ, నాకు యీ అవకాశము యిచ్చినందులకు అధ్యక్షుల వారికి నాకృతజ్ఞత తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :- నిన్నటి దినము ఒక issue raise అయింది. అధ్యక్ష స్థానములో అధ్యక్షుల వారు కూర్చున్నా, ఉపాధ్యక్షులు కూర్చున్నా Panel of Chairmen లో ఎవరు కూర్చున్నా, ఏమని address చేయాలి అనే issue వచ్చింది. ఇదివరకు హైదరాబాదు ఎసెంబ్లీలో యిదే పాయింటు వచ్చి నప్పుడు, అధ్యక్ష స్థానములో ఎవరు కూర్చున్నా అధ్యక్షా, అనే పిలపవలసిన దనే రూలింగు యివ్వబడ్డది. ఆ విషయము నా దృష్టిలో ఉన్నందువల్ల,

శ్రీగోపాలరావు ఎక్కోటేగారు ఉపన్యసించేటప్పుడు, వారు డిప్యూటీ స్పీకరు, అని address చేయగా, 'అధ్యక్షా', అనే పిలవవలెనని వారికి తెలియ జేయ వలసి వచ్చింది. మరల యిదే పాయింటు నిన్నటి దినము శ్రీరత్నసభాపతిగారు మాట్లాడేటప్పుడు వచ్చింది. అందు మీదట నేను యీ విషయమై యీ దినము రూలింగు యిస్తానని చెప్పాను. Parliamentary Procedure ను దృష్టిలో పెట్టుకుని అందులో ముఖ్యంగా ఇండియా పార్లమెంటులో ఏ procedure అయితే అనుసరించడం జరుగుతున్నదో, అదే మనము కూడ adopt చేస్తే బాగా ఉంటుందని నా అభిప్రాయము. అక్కడ ఢిల్లీలో అధ్యక్షులవారి స్థానములో ఎవరు కూర్చునిఉంటే వారిని address చేయడము జరుగుచున్నది. గనుక యిక్కడ మనముకూడ యీ శాసనసభలో అదే procedure, అదే convention adopt చేయవలసిఉంటుంది. గనుక, యికముందు ఆ procedure ను గమనించే సభ్యులందరు Chair ను address చేయవల సిందిగా సభ్యులందరికి రూలింగు యిస్తున్నాను.

*శ్రీ బి. రత్నసభాపతి:—ఉపాధ్యక్షా, ఇప్పుడు మనముందు యివ్వబడిన motions లో శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు గుంటూరులోని మిల్లు వర్కర్లను గురించి తీర్మానం యిచ్చారు. నేనుకూడా National Tobacco Company workers విషయము, వారియొక్క grievances ను గురించి యిచ్చాను. నేను యిచ్చిన motion లో "Calling the Minister's attention" అని ఉన్నదని, ఆ పదములు సరికాదని దానిని disallow చేశారు. అందుమూలంగా మంత్రిగారు ఒక statement యివ్వడముగాని, దానికి సంబంధించిన ఫోగట్టా మాకు తెలియజేయడముగాని జరగలేదు. గనుక అది ఒక disadvantage సంభవించింది. నేను మాట్లాడదలచుకున్న విషయము మంత్రిగారికి తెలుసునో తెలియదో, లేకపోతే వారివద్ద దానికి సంబంధించిన information ఉన్నదో లేదో, నాకు తెలియదు. దానికి నేను notice ఇచ్చిన తరువాత ఏమి జరిగినదోకూడ నాకు తెలిసే అవకాశములేకపోయింది. అయినప్పటికినీ ఈ National Indian Tobacco workers ను మంత్రిగారు క్రిందటిసారి ఒంగోలులో కలుసుకుని, వారితో ఏవో సంప్రదింపులు జరిపారు అనే విషయము ఒకటి ఉన్నది. అది వారికి జ్ఞాపకము ఉంటుంది, అనే విషయము మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

SRI V. B. RAJU: Sir, it would be profitable if the discussion is confined only to the rice mill labour. If the hon. Member would like to go on debating on a matter which refers to the tobacco workers, I have no information at the moment and it will be very difficult for me to answer what he alleges here.

Therefore, if the hon. Member prefers a suitable date at some other time in the next session either by way of a short notice question or any thing of that nature, I would be able to give him the information That is my request to the House, Sir.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఇప్పుడు యివ్వబడ్డ noticeలో National Industries tobacco విషయం కూడా పేర్కొన్నారు. ఈ విషయమై మంత్రిగారికి notice ఇవ్వబడలేదని వారు సెలవిస్తున్నారు. Discussions యొక్క ఫలితం వస్తుందా లేదా అనే విషయం notice ఇచ్చినవారు గమనించి, వారు agree అయ్యేటట్లుంటే ఈ discussions ను వాయిదా వేయవచ్చును. ఈ విషయమై notice ఇచ్చినవారు తమ అభిప్రాయమును తెలుపగలరు.

శ్రీ బి. రత్నసభాపతి :- నిన్నటిరోజున motion లో కూడా clear గా తెలియచేశాము. దానిపైన వారు information తెచ్చుకోకుండా పోవడం అనేది నిజంగా కూడా.. ... ....

శ్రీ వి. బి. రాజు :- Notice లేకుండానే debate తీసుకురాబడింది. Still we are obliging.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మాట్లాడతారా ?

Do you want to speak, or you want to take another chance? That is the question.

*శ్రీ బి. రత్నసభాపతి:- వచ్చే session లో మీరు నాకు వేరే chance ఇస్తానని హామీ ఇచ్చినట్లయితే నేను వారికి కావలసిన motion ఇస్తాను. వారు information తెచ్చుకొంటారు. ఇప్పుడు నేను మాట్లాడి కూడా ఉపయోగం లేదు. 3వ తారీఖునో, 4వ తారీఖునో మీరు నాకు chance ఇస్తానంటే వారికి నేను notice ఇస్తాను. ఆరోజు నాకు half-an-hour discussion కు chance ఇవ్వండి.

శ్రీ వి. బి. రాజు:- Short notice question కయితే జవాబు ఇవ్వడానికి తయారుగా ఉన్నానని వారికి నేను ఇదివరకే చెప్పాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- 3వ తారీఖు చాలాదూరం ఉన్నది. కనుక మీరు మళ్లీ notice ఇవ్వండి.

శ్రీ బి. రత్నసభాపతి:- ఉపాధ్యక్షా, మీకుమనవిచేసుకుంటున్నాను. half-an-hour discussion కు అవకాశం ఇచ్చేటట్లుగా మీరు ruling ఇచ్చి వారికి తెలియజేసినట్లయితే ఇప్పుడు నేను మాట్లాడకుండా ఉంటాను.

శ్రీ వి. బి. రాజు:- Next Session లో short notice question కు answer ఇవ్వడానికి తయారుగావున్నాను.

మిస్టర్ డిప్యూటి సీకర్:- మంత్రిగారు notice ఇవ్వలేదు అంటున్నారు. మీరు notice ఇచ్చినట్లు office లో అందింది. ఇది controversial issue గా ఉన్నది. మీరు మళ్లీ notice ఇచ్చినట్లయితే discussions కు అవకాశం తప్పకఇవ్వబడునని నేను మీకు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి:- కనీసం పరిస్థితులుచెప్పడానికైనా కొంచెము time తీసుకొంటాను.

*శ్రీ ఎన్. సంజీవరెడ్డి :-ఉపాధ్యక్షా, ఇప్పుడు వారు notice ఇచ్చారు. వారి subject కు reply చెప్పలేనంత వరకే ఇప్పుడు ఉన్న ఇబ్బంది. వారు subject matter ను గురించి చెబితే we should not object. మళ్ళీ ఇంకోనాడు 1/2 గంట కంటె ఇప్పుడే వారి ఇష్టము వచ్చినట్లు చెప్పడానికి అనుమతి ఇవ్వవలసిందని నేను మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి:-ఉపాధ్యక్షా, Next time నాకు chance ఇస్తానని మీరు ruling ఇచ్చారు గనుక నేను విరమించుకొంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- If you want to say anything about Guntur affair, you may speak.

శ్రీ బి. రత్నసభాపతి:-నేను మాట్లాడనండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :-First I received a chit from Mr. Nagi Reddi.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి (మాచర్ల):-ఉపాధ్యక్షా, ఈ వైపునుంచి ఒకసారే అందరిని వరుసగా పిలిచేదానికంటె Treasury benches వైపునుంచి ఒకరిని మాట్లాడించిన తరువాత పిలిస్తే మంచిదేమోనని నా అభిప్రాయం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :-మీరు మొదలులో రారు గనుక మీకు chance ఇవ్వబడింది If you want, you can take the chance, otherwise you have to loose.

*శ్రీ ఎమ్. నాగిరెడ్డి:- అలాగైతే chance తీసుకుంటాను. ఉపాధ్యక్షా. నిన్నమంత్రి గారుఇచ్చినటువంటి statement లో facts కూడ సరిగాలేవేమోనని నాఅభిప్రాయం. గుంటూరు rice మిల్లుల యజమానులు కూడ "మేము ఏవో sales tax లెక్కలు చూచుకోవలసిన పని ఉన్నది. అందుకని రెండు మూడురోజులు మిల్లులు మూసేస్తున్నామని మొట్టమొదట చెప్పారు. తరువాత మీరు కూలి తగ్గించుకొనేట్లయితే మేము మిల్లులు తెరుస్తామని" చెప్పారు. అది వాస్తవమైన విషయం. ఈ నాడు గుంటూరు పట్టణంలో విచారిస్తే ఏ ఒక్కరూ కూడా కాదనలేనటువంటి, సత్యమైనటువంటి విషయం. "మేము కూలీలు ఎలా తగ్గించుకొంటాము ? జీవిత పరిమాణం పెరిగిపోతున్నందున ఎక్కువ

కావలెనని కోరవలసిన పరిస్థితిలో మేము ఎక్కువ కోరకపోగా దానికే చేస్తాము అని అన్నప్పటికీ మూసేశారు, అనేటటువంటి దానిమీద ఈ వాదం ప్రారంభం అయినది. Rice millers lockout చేసిన తరువాత దీని విషయమై labour officer కు, వీరికి తెలియపరచడం, ఇటు rice మిల్లు యజమానులు కూడా labour officer గారికి వ్రాశారు ఇందులో కార్మికుల తప్పు ఏమిఉన్నదో పరిశీలించవలసిన అవసరం ఉన్నది. Rice మిల్లు యజమానులు వాళ్లకై వాళ్ళే మిల్లులు మూసేశారు అనేదిస్పష్టంగా కనపడుతున్నటువంటి విషయం. దీనివిషయమై తారీఖుల వారీగా నాకు ముందు మాట్లాడిన వెంకటేశ్వర్లు గారు చెప్పారు. Labour Officer గారికి వ్రాసిన తరువాత వారు వచ్చి ముఠా మేస్త్రీలను, workers ను, మొత్తము 400 మందిని dismiss చేసిన తరువాతనైనా Commissioner గారు వచ్చి conciliation proceedings జరపకుండానే దొంగ కూలీలుగా వచ్చినటువంటి వాళ్లను, వాళ్ల మేస్త్రీలనుకూడా దగ్గర పెట్టుకొని ఏవో సంప్రదింపులు అనే విధంగా మాట్లాడడం తప్పితే conciliation proceedings అనేటటువంటిది జరపలేదు. ఈ దొంగకూలీలను పోలీసుమద్దతుతో తీసుకువచ్చి ప్రవేశపెట్టినపుడు, ఒంగోలులో మంత్రి గారిని కలుసుకొని ఆందోళన జరిపిన తరువాతనయినా వారు ఈ ప్రధానమైన సమస్యలను అంటే 10-11-1956 నుంచి మిల్లులు మూసేశారు. Lock out జరపడం న్యాయ సమ్మతం అవునా, కాదా ? Lock out కాలంలో విచారణ లేకుండానే కూలీలను పని నుంచి తొలగించడము సక్రమము అవునా ? కాదా ? Lock out కాలంలో కార్మికులకు ఇవ్వవలసిన compensation ఎంత ? Lock out ను రద్దు చేయకుండానే క్రొత్త కూలీలను మిల్లులో ప్రవేశ పెట్టడం చట్ట సమ్మతమా ? కాదా? అనేటటువంటి సమస్యల మీద మంత్రిగారు చర్యలు తీసుకోవడముగాని విచారణ జరపడం గాని, ఏమీ జరగకుండానే కొత్త కూలీలను తీసుకొచ్చి దానిలో ప్రవేశ పెట్టినపుడు కొత్త కూలీలు, వీళ్లు అందరు కలిసి agreement కు రావాలి అని వారు ఇచ్చినటువంటి తీర్పు ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తున్నటువంటి కార్మికులకు చాల అన్యాయం కలుగ చేసిందనేది చాల స్పష్టమైనటువంటి విషయం. Social justice ప్రకారం అయినా పాత కూలీలను పెట్టుకొని తీరాలని మంత్రిగారు అంగీకరిస్తున్నారు. రెండు వంతుల పాత కూలీలు ముఠా మేస్త్రీల క్రింద పని చేయాల్సి వచ్చినపుడు ఒక వంతు క్రొత్త కూలీలు ( దొంగ కూలీలు ) పని చేస్తున్నపుడు, ఈ రెండు వంతుల కూలీలు, రెండు వంతులకు సంబంధించినటువంటి మేస్త్రీలు ఉండేటటువంటి పరిస్థితులకు అను

గుణంగా మంత్రిగారి తీర్పు లేదు. రెండు వంతుల పాత కూలీలు, ఒక వంతు దొంగ కూలీలు కలిసి 100 రూపాయలు ఆ దొంగ మేస్త్రీకి జీతమివ్వా లనేటటువంటిది ఇవ్వాళ ....

శ్రీ బి. జి. ఎమ్. ఎ. నరసింగరావు (కణితి):- ఉపాధ్యక్షా, 'దొంగ కూలీలు' అన్న పదము తరచుగా వాడ బడుతున్నది. ఇది చాల ఆక్షేపణీయ కరమైన మాట దొంగ కూలీలు ఎవరో, వారు చేసిన దొంగతనం ఏమిటో, దొంగ కూలీ అన్న పదానికి నిర్వచనం ఏమిటో పూర్తిగా తెలియవలసి ఉన్నది. ఈ పదాన్ని explain చేయవలసిందని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ఉపాధ్యక్షా, వారు చాల కాలంనుంచి Labour Leader గా పని చేస్తున్నారు. Labour సంగతులన్నీ వారికి కూడా తెలుసు. దానిని ఇంగ్లీషులో 'Black legs' అంటారు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— దొంగ కూలీల విషయం స్పష్టీకరణ చేయమంటున్నారు.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :- అదేనండి, ఇంగ్లీషులో 'Black legs' అంటారు. ఎప్పుడైతే ఒక సమ్మెలో ఉన్నటువంటి కూలీలకు వ్యతిరేకంగా కొత్త కూలీలను తీసుకొచ్చి పెడతారో వారిని ఇంగ్లీషులో 'black legs' అని అంటారు. దానికి తెలుగులో ఎన్నో సంవత్సరాలనుంచి కార్మికులు, కార్మిక నాయకులు కూడా వాడేటటువంటి పదం దొంగకూలీలు అని.

MR. DEPUTY SPEAKER: Is the hon. Member Sri Narasinga Rao satisfied?

శ్రీ బి. జి. ఎమ్. ఎ. నరసింగరావు :- 'దొంగ కూలీలు' అ పదం వాడబడు తోందని ఇప్పటివరకు, ఇంతకాలం నుంచి నాకు తెలియదు. 'Black legs' కే దొంగ కూలీ అన్న అర్థం ఎక్కడా లేదు. అది ఏవిధంగా 'దొంగ కూలీ' అయిందో నాకు బోధపడడం లేదు. దొంగకూలీ అనేది black legs అనే పదానికి ఎలా అర్థం ఇస్తుందో మీరే చెప్పవచ్చు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :- అది Technical word. దానికి తెలుగులో ఏమి అర్థం ఉన్నదో వారు చెప్పారు. ఒకవేళ అది సరైన Translation కాక పోతే ఇంగ్లీషులో చెప్పారు గనుక అదిమాత్రమే మీరు భావించండి. Books refer చేసి సరైన translated తెలుగు శబ్దము కాదని ఋజువు చేసినట్లయితే అది కొట్టివేయబడును.

శ్రీ వి. బి. రాజు :- మన House యొక్క dignity మీద ఆధారపడి ఉంటాయి మనం ఉపయోగించే పదాలు. Worker is a worker. దొంగకూలి, దొరకూలి అంటూ ఎవరూ లేరు. అందుచేత ఈ పదాన్ని .... ... .... ....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- వారుఇంగ్లీషులో చెప్పిన పదంపైన మీకు objection ఉన్నదా ?

శ్రీ వి. బి. రాజు :- Objection లేదు.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :- ఈ సందర్భంలో మరొకటి కూడా తీసుకు రావలసిన అవసరం వున్నది. "Black legs" అనేటటువంటి దానికి "దొంగకూలి" అని ఎట్లావస్తుందో చెబుతాను. "Black market" అంటే "దొంగమార్కెటు" అని అందరు ఒప్పుకొంటున్నారు. అందువల్ల ఇదేమీ తప్పుకాదని నేను న్నాను.

దీని విషయంలో మంత్రిగారు ఇచ్చినటువంటి తీర్పు కార్మికులకు సక్రమ మైనటువంటి న్యాయాన్ని కలుగజేయలేదని మా అభిప్రాయము. పారిశ్రామిక వివాద చట్టం 12 (3) ప్రకారం Union representatives, అదేవిధంగా యజమానుల representatives కూడా ఆనాడే మంత్రిగారికి ఒక agreement వ్రాసి యిచ్చారు. వారు ఇచ్చేటటువంటి తీర్పుకు, ఇచ్చేటువంటి arbitration కు మేము కట్టుబడి ఉంటాము, అమలుపరచండిఅంటే ఆనాడు ప్రకటించారు. ఈ వేళవచ్చేటప్పటికి ఒకతీర్పును ఇచ్చారు. అది సక్రమ మైనదా, కాదా ? కాక పోతే వేరుగా ఆలోచించవలసిన లోతుపాతులున్న ప్పటికిన్నీ వారు ఒక తీర్పును ఇచ్చినప్పుడు అమలు జరుప వలసిన బాధ్యత మంత్రిగారి మీద, లేబర్ డిపార్టుమెంటుమీద ఉన్నది. అది అమలు జరుపడానికి కూడా తయారయి మంత్రిగారు ఒకవిషయాన్ని కూడా తీసుకవచ్చారు. కార్మికుల representatives కూడాఒప్పుకోలేదని చెప్పారు. ఒకసారిఒప్పుకొని మీరుఇచ్చే టటువంటి decision కు మేము బాధ్యులము, మీరు అమలు జరుపండి అని మేముఅంతా కలసి వ్రాసిఇచ్చాము. దానిని అమలు జరిపించవలసిన బాధ్యత తీర్పు ఇచ్చినటువంటి మంత్రిగారి మీద, వారి క్రింద పనిచేస్తున్న లేబర్ డిపార్టు మెంటు మీదఉన్నది. యీ నాడు అమలుజరిపించవలసిందెవరు ?

అదిఅన్యాయంగాజరిగినా, సక్రమంగా జరిగినా అమలు జరిపించవలసినది ప్రభుత్వం, మంత్రిగారు. అమలు చేయవలసినవారు Millers. ఇది గుంటూరు జిల్లాకు సంబంధించినది.

శ్రీ పి. సుందరయ్య :- కూలీలను దొంగకూలీలనడం సరైన తర్జుమా అని తెలియజేస్తున్నాను.

Mr. Deputy Speaker:- There is no question of your opinion now.

శ్రీ బి. జి. యం. ఎ. నరశింగరావు :— ఉపాధ్యక్షా, నేడు జరుగుతున్న discussion లో చాలా ముఖ్యమైన విషయాలున్నాయి. అవన్నీ చాలా తీవ్రమైన విషయాలు. అందరూ గమనించదగ్గ విషయాలు. కాంగ్రెసుకు గాని, ప్రభుత్వానికి గాని, ఎవ్వరికీ కూడ కార్మికులకు న్యాయం కలుగజేద్దామనే విషయంలో ఎప్పుడు కూడా ఏమీ అభిప్రాయబేధాలు లేవు. ఈ ప్రభుత్వం వారు కార్మిక శాసనాలను తీసుకువచ్చి అమలు జరిపి కృషి చేస్తున్నారని నేను గట్టిగా చెప్పగలను. ఆవిధంగా rice mill లో పనిజేస్తున్న వారికి Minimum Wages Act క్రింద నిర్ణయించ బడ్డ విధానాలను అమలు జరుపడంలో ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి జేస్తూనే ఉన్నది. అయితే జరిగిన పనంతా న్యాయానుసారంగా జరగకపోవడానికి అనేక కారణాలున్నాయి. అసలు ఎక్కువగా కార్మిక తగాదాలు లేనేలేవు. అవన్నీ రాజకీయ తగాదాలనే స్పష్టంగా తెలుస్తూనే ఉన్నది. వచ్చిన తగాదాలన్నింటి లోనికి మూల కారణం ఎక్కువగా రాజకీయ ప్రమేయమే తప్ప కార్మిక తగాదా ఏమాత్రమూ లేదని నేను చెప్పగలను. కార్మికులకు, యజమానులకూ అక్కడ ఉండే తగాదా, కార్మిక సమస్యల విషయమై కాకుండా రాజకీయ ప్రయోజనంకోసమే కార్మిక నాయకులనబడే వారు చేస్తున్న హంగామా తప్ప మరేమీ కాదు. యజమానులంతా మంచివారని, వారి దోషమేమీ లేదని నేను చెప్పడం లేదు. కాని చిన్న చిన్న అవకాశాలు తీసుకొని మిల్లులన్నీ మూత బడేటట్లు చేయాలనే దుష్టతలంపుతో రాజకీయ ఆందోళన సాగించి మిల్లులను ఏవిధంగా నైనా సరే మూత వేయించి, ప్రతిష్టంభన కలిగిద్దామనే ఉద్దేశ్యంతో కార్మిక నాయకులు చేయించిన ఆందోళన ఇది. ఈ ప్రతాప కారణానికి, ఆందోళనకూ కూడ ముఖ్యమైన కారణం వీరేతప్ప ఇది కార్మిక సమస్యలకు సంబంధించిన విషయం కాదని నేను మనవి చేస్తున్నాను. కార్మిక తగాదా అయినట్లయితే చట్టరీత్యా జరుగవలసిన కార్యక్రమం జరుగకుండా ఏదో రాజకీయాందోళన కలిగించి అలజడి లేవదీయడం ఈ సంగతి గుంటూరుకు సంబంధించినది. ఇది అందరకూ తెలిసిన విషయమే. ఈ విషయమై ముఖ్యంగా ఒకటున్నది. ప్రత్యేకించి కార్మికుల కోసమే పని చేస్తున్నామని చాటుకునే ఈ రాజకీయ నాయకులు ప్రతిచోట చేస్తున్నటువంటి పనులను చూసినట్లయితే ఇక్కడ జరిగినవి, మిగతా చోట్ల జరిగినవి ఒకేమాదిరిగా ఉండడమే తార్కాణం. అదేవిధంగా కొన్ని సంవత్సరాల క్రిందట చిట్టివలసలో జరిగిన ఆందోళన, బీభత్సం, దౌర్జన్యాలు కూడా పరిశీలించి చూచినట్లయితే దానికి నేడు గుంటూరులో జరిగిన దానికీ ఏమాత్రం కూడా తేడా లేదు. టెలిగ్రాపు తీగలను కత్తిరించారు. కార్మికులను కొట్టినారు. ఇటువంటి దౌర్జన్యాలు అనేకంచేసి మిల్లు

లను కూడా తగులబెట్టుటకు ప్రయత్నం చేశారు. ఎక్కడ చూసినా సరే రాజకీయ ప్రయోజనాలకోసం ఇటువంటి దౌర్జన్యాలు చేయించినట్లు తెలుస్తుంది. కార్మిక లోకంలో శాంతి అనేదానికి ప్రయత్నించకుండా ఎక్కువగా అలజడి లేవనెత్తి అరాజకాన్ని ప్రబలించి, మిల్లులను ధ్వంసంచేసి కార్మికులకు అసలు చేసేందుకు పనిలేకుండా చేద్దామనే తలంపు తప్ప, ఆవిధంగా రాజకీయ ప్రయోజనాలను సాధిద్దామనే తలంపు తప్ప నిజంగా కార్మికులకు, యజమానులకు మధ్య శాంతిని నెలకొల్పుటకు కృషి చేయలేదు. ఏమాత్రం కొద్ది అవకాశమున్నా రాజకీయ ప్రయోజనాలకోసం ప్రయత్నించుకుంటూ, కార్మిక సమస్యలను ధృడతరం చేసుకుంటూ, ఎంతసేపూ అలజడి, ఆందోళనలను కల్పించుతూ, తమ పార్టీ వెనుకనే త్రిప్పుకుందామనీ, వారి స్వంత ప్రయోజనాలకొరకు చేస్తున్న కుట్ర తప్ప మరేమీ కాదు. లోతుగా ఆలోచించినట్లయితే నిజస్వరూపం కనబడుతుంది. అంతేకాకుండా ఇటువంటి ఆందోళనలను లేవదీసి అన్నిచోట్ల కూడ ప్రయత్నం చేస్తున్నట్టి విషయాలు స్పష్టంగా బోధపడతాయి. ఈ techinic కొత్తదేమీ కాదు. ఇదివరకు జరిగిన పాత పద్ధతిలోనే ఇటువంటి ప్రయత్నాలన్నీ జరుగుతున్నాయి. దానిని తీసుకువచ్చి కార్మిక శాసనాలకోసం, కార్మిక చట్టాలకోసం వీరు ఈనాడు మాట్లాడుతున్నారంటే చాలా హాస్యాస్పదంగానూ. నవ్వుగానూ ఉన్నది. అన్నిచోట్ల దౌర్జన్యాలు చేస్తూ, తగాదాలు లేవదీస్తూ ఉండే వీరు ఈ విధంగా మాట్లాడుతోంటే చాలా నవ్వుకు కారణం అవుతోంది. కాని ప్రభుత్వం ప్రతి కార్మికునికి రక్షణకోసం పని చేస్తున్నది. చాలా శాసనాలు చేస్తున్నది. వాటిని అమలు జరిగేటట్లు చేస్తున్నారు. కాని కొన్నిచోట్ల జాప్యం కావచ్చు.

చట్టరీత్యా ఏ విధమైన కార్యక్రమం చేయాలో ఆ విధంగా చేసినట్లయితే బాగుంటుంది కాని దౌర్జన్యానికి దిగి పనిచేస్తున్న కార్మికులకు దొంగ కార్మికులు అని పేరు పెట్టి అసలు పని కాకుండా అడ్డుపడుతున్న వీరు దొంగ కార్మికులా ? లేక Mills లో పని చేద్దాము. మనం బ్రతుకుదాము, ప్రజల నందరినీ బ్రతికిద్దాము అని పనిచేస్తున్నవారు దొంగ కార్మికులా ? ఎవరు దొంగ కార్మికులో నిర్ణయించవలసిన బాధ్యత మీకే వదలుతున్నాను. గుంటూరులో జరిగిన తగాదాలో కార్మిక మంత్రిగారు కల్పించుకొని out of the way కూడా పోయి కార్మికులకు, యజమానులకు రాజీ చేద్దామని ప్రయత్నించి, చివరకు కార్మికులపట్ల పక్షపాతం కూడా చూపించారని చెబుతున్నాను. మిల్లులను నడవనీయకుండా ప్రతిష్టంభన చేద్దామనే ఉదేశ్యంతో. అటువంటి ప్రతిష్టంభన చేసి కార్మికులకే ఎక్కువ అవకాశం కల్గించారేమోనని నా అనుమానం. ఇంక, కొత్త కార్మికులకు 3 భాగాలిచ్చి మిగతా పాత కార్మికులకు

రెండు వంతులు ఇవ్వడమనేది చాలా అన్యాయమని నేను భావిస్తున్నాను. పనిని కల్పించేటటువంటి మిల్లులనే మూసివేయిద్దామనే దుష్ట తలంపుతో పనిచేస్తున్న కార్మికులకు ఇటువంటి రక్షణకూడా ఉండదనే విశ్వాసం మాకు ఉన్నది.

శ్రీ యం. వెంకటరాజు;- ఉపాధ్యక్ష మహాశయా ! కార్మిక తగాదాల విషయంలో పాత కూలీల మీదగాని, కొత్త కూలీలమీదగాని ఎవరిమీద, ఎలాంటి ద్వేషమూ ఎవ్వరికీ లేదు. ముఖ్యంగా కూలీలు పనిచేసేటప్పుడు పాత కూలీలు అనుకునేవారు, వీరిపై అనేక దౌర్జన్యాలుచేసి, రాళ్ళతో కొట్టి, మిల్లులకు పోనీయకుండా బండలతో బాది, కత్తులతో పొడిచినప్పుడు ప్రభుత్వంవారు, కలెక్టరుగారు, D. S. P. గారు, లేబర్ ఆఫీసర్‌గారు కలిసి ఐక్యంచేసుకొని ఇటువంటి దౌర్జన్యాలు లేకుండా చేయడానికి D. S. P. గారు 144వ section అమలు జరపడానికి పూనుకొన్నప్పుడు ఒక రాజీ ప్రయత్నం చేశారు. లేబర్ ఆఫీసర్‌గారు, కలెక్టరుగారు, డి. యస్. పి. గారు కూడ ఏన్నో విధాల ప్రయత్నాలు చేశారు. ఎన్ని విధాల ప్రయత్నించినా పాత కార్మికులు రాజీకి ఒప్పుకొనలేదు. నేను వారిని పాత కార్మికులనను, వారిని రాక్షస కూలీలు అని చెప్పినప్పటికినీ పాపం లేదు. వారు ఏ రాజీకి ఒప్పుకోని కారణంచేత ప్రభుత్వంవారు 144వ సెక్షను అమలు జరిపి, పనిచేయడానికి ఇష్టమున్న కూలీలను పనిచేసుకోమని చెప్పారు. దానికి ప్రతిపక్ష పార్టీలోని గౌ॥ సభ్యులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు కూలీలను పోలీసువారు లారీలలో తీసుకొని వచ్చి ఫ్యాక్టరీలో పెట్టి పనిచెయించారని చెప్పారు. అది పచ్చి అబద్ధం.

*శ్రీ జి. ఎల్లమందా రెడ్డి;-ఇక్కడ పచ్చి అబద్ధమని వాడారు. అబద్ధమని వాడటమే పార్లమెంటరీ సంప్రదాయం కాదు. పచ్చి అబద్ధమని వాడటం అసలు కూడదు. అందుచే అది ముందు ఉపసంహరించుకోవాలి. లేదా expunge కావాలి అని కోరుతున్నాను.

శ్రీ యం. వెంకటరాజు;- మొన్న వారు ఉపయోగించినారు కనుక నేను ఉపయోగించాను. వారు with draw చేసుకొంటే నేను with draw చేసుకుంటాను.

శ్రీ జి. ఎలమందా రెడ్డి ;- మేము with draw చేసుకొన్నాము.

శ్రీ యం. వెంకటరాజు;-అయితే, నేను with draw చేసుకొన్నాను. Factory లో పని చేయడానికి పూనుకున్న కూలీలను రక్షించుట కొరకు వారిని కొట్టకుండా, వారి ప్రాణాలు తీయకుండా పోలీసువారు కాపలా కాశారే కాని, ప్రభుత్వంగాని ఎవ్వరుగాని బలవంతముగా పని చేయించాలని ఎప్పుడూ ప్రయ

త్నము చేయలేదు. ఆ రోజున నేను గుంటూరులో వున్నాను, రాజీ కొరకు చాలా ప్రయత్నం చేశాము. రాజీ కుదరలేదు. క్రొత్తకూలీలు పనిచేస్తున్నారు. కూలీలు కూలివిషయములోకాకుండా, బియ్యంఅమ్మే విషయములోను, తవుడు, చిట్టు అమ్మే విషయములోను నిర్బంధాలు పెట్టి, వారికి ఇష్టములేనిదే బల్లల మీద సామాను మొయ్యకూడదని అనేక బాధలు పెడుతున్నారు అని యజమానులు చెప్పారు. సత్యాసత్యములు ఎట్లా వున్నప్పటికి కూడా కూలీలలో కూలీలకు పార్టీ పెట్టడము అన్నది ఎవ్వరికి న్యాయముకాదు. అయినా తప్పని సరి అవడముచేత యీ విధముగా వచ్చింది. అప్పుడు మంత్రిగారు అక్కడకు వచ్చి, నేను రాజీ చేస్తానన్నారు. మీరు రాజీ చేయవలసినదని అందరు ఒప్పుకొని వారికి సంతకాలు పెట్టి యిచ్చారు. అందులో ఆ రోజున నష్టము వున్నా, లాభము వున్నా పెద్దలు చెప్పిన దాన్ని వింటామని వ్రాసి యిచ్చిన తరువాత. వారు చెప్పినట్లు వినవలసినదే. 9 factories లో వున్న కూలీలందరను తీసివేసి, యే 30 మందినో పెట్టుకొని, ఫలానా వానిని మేస్త్రీగా పెట్టుకొనమని వారు decision పెట్టినప్పుడు తప్పకుండా అంగీకరిస్తామని అంగీకరించాము కూడా. మా వల్ల ఏమీ పొరపాటు లేదు. అవాళ అంగీకరించని వారు పాత కూలీల తరఫువారు. లేకుంటే కమ్యూనిస్టుల తరఫున వచ్చినవారే. ఎవడీ మేస్త్రి? వీడి కేమున్నది హక్కు? అని కోపగించి అంగీకరించకుండా పోయింది వారే. నష్టము వున్నా. కష్టము వున్నా కొంతమందిని తీసివేసినా, వుంచినా- ఏమైనప్పటికి కూడా ఒక పెద్ద మనిషి చెప్పినట్లు వింటామని మాట యిచ్చిన తరువాత వారు ఏమి చెప్పితే అది ఒప్పుకోవడం న్యాయం కాని, conditions మాకు న్యాయముగా లేవు, సక్రమముగా లేవని ధిక్కరించి వెళ్ళి పోయారు. వారువెడితే వెళ్లారు. మీరు న్యాయముగా మీ పని నిర్వర్తించండని అన్నాము. శ్రీరామ మందిరములో వుత్సవం జరుగుతూవుంటే కత్తులతోను, లాఠీలతోను, కర్రలతోను వెళ్ళి కూలీలను హింసపెట్టి కొట్టారు. యజమానులను కొట్టితే మా కేమీ బాధలేదు కాని, సోదర కూలీలను హింసపెట్టడమనేది అన్యాయం. దీనికి సంబంధం లేని వారి జీప్‌ను తగులబెట్టారు. దౌర్జన్య కారణాలచేత లొంగతీద్దామనివున్న వుదేశ్యం కేవలం చాలా అన్యాయం. దౌర్జన్యంచేసిలొంగతీద్దామంటేమాత్రంలొంగరనినేనుమనవి చేస్తున్నాను. దౌర్జన్యం చేస్తూ రాజకీయముగా వారే చెపుతున్నారు. "దౌర్జన్యము మీద మాకు విశ్వాసం పోయింది. కేరళలో మేము ప్రభుత్వమును స్థాపించాము. సక్రమమైన, శాంతి యుతమైన పద్ధతులతో మేముకూడా సోషలిజమును స్థాపించగలమనే నమ్మకము మాకు కలిగింది" అని అన్నారు. అయితే labour తగాదా వద్ద యీ దౌర్జన్యాలు, హత్యాకాండలు, తగులబెట్టడాలు నాకేమీ అర్ధం కావడంలేదు.

ఈ విధముగా దొంగదీసి factory లో ప్రవేశిస్తామంటే అది ఎప్పుడూ జరిగేది కాదు. న్యాయం చేసేదానికి దేనికైనా సరే కూలీల తరపున నేను హామీ యిస్తున్నాను. కూలీలు అంతా ఒప్పుకొంటారు. మమ్ములను ఫ్యాక్టరీలలో పని చేయమన్నా చేస్తాము. వద్దని అంటే మానుకుంటాము. ప్రభుత్వం స్థంభించి పోకుండా అక్కడ బిల్లును తయారుచేసి. ఆ పట్టణములో వుండే బీదలకు ప్రధానంగా కూలీలకు న్యాయంచేద్దామని కాదు వారి ఉదేశ్యము.

*శ్రీ కె. సీతయ్యగుప్త(ముషీరాబాద్):- గౌరవనీయులైన సభ్యులు దొంగ కూలీలు అని ఉపయోగించినపుడు దొంగ కూలీలు అనవద్దని చెప్పినాగాని, దానిని రూలింగ్ ఇవ్వమని మీకు చెబితే black list లో వున్నవారు దొంగ వారు అని మనవిచేశారు. ఆ black list లో వున్నవారెవరో గవర్నమెంటు నిర్ణయము చేసినదా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- వారు ఒక ఇంగ్లీషు శబ్దమే వాడారు. అది వాడుకలో వుందని అంటున్నారు. అది దానికి సరియైన translation అని వారు అంటారు. సరియైన translation అని రుజువు చేయకపోయినట్లయితే కొట్టివేయబడుతుందని చెప్పాను. Secretariat కి note కూడా యిచ్చేశాను. Translation సరియైనది కాదని తెలిపినప్పుడు House లోనే ఆ విషయం తెలియజేసి కొట్టివేయబడును.

శ్రీ వి. బి. రాజు:-ఉపాధ్యక్షా, అటువైపునుంచి గౌరవనీయులైన సభ్యులు, ప్రభుత్వం తన విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించలేదు అంటున్నారు. దీనివల్లే కార్మికులకు కష్టము కలిగింది, ప్రభుత్వము యింకా చేయవలసిన పని వుంది, అంటూ కొంత విమర్శన చేశారు. మొట్టమొదట ఈ సమస్యను అర్థం చేసుకోవాలంటే రాజకీయాలను దూరంగా వుంచాలి. కార్మిక నాయకులతో యీ విషయాలు పదే పదే చెపుతూ వచ్చాను. కార్మిక సమస్యలు పరిష్కారము చేసేటప్పుడు వాటిని trade union దృష్టితో trade union సిద్ధాంతము మీద ఆలోచించాలి. అవి అప్పుడే పరిష్కారమవుతవి. ఈ సమస్యలో రాజకీయ పార్టీలు వచ్చి పక్షాలు తీసుకొన్నా, ఆ సమస్యలు ఎన్నటికీ పరిష్కారం కావు. పరిశ్రమ దెబ్బ తింటుంది. ఉద్యోగము తక్కువ అవుతుంది. బలవంత పెడుతున్నారు కనుక ప్రభుత్వం తరపున నేను మంత్రిగా నా అభిప్రాయము యివ్వక తప్పదు. నా అభిప్రాయము ఏమంటే, గుంటూరు కార్మిక సమస్యలో కొద్దిగా రాజకీయాలు వచ్చినవి. బాగా వున్నప్పటికికూడా నేను వెళ్ళినప్పుడు నాకు బాగా కనపడలేదు. అది మరచిపోతున్నట్లుగా నాకు కనపడ్డది. ఈ సమస్య చిన్నదైనప్పు

టికీ నాయకులందరు ఒకచోట కూర్చొని సిద్ధాంతానికి దెబ్బ తగులుతుంది కనుక వారు ఒక మార్గాన్ని చూస్తారని అనుకొన్నాను. అది అట్లా వుండ నివ్వండి. ఇప్పుడుకూడా కేవలము శాసన సభలో దానిని గురించి చర్చ జరిపినట్లయితే బయట వున్న కార్మికులకుగాని, పరిశ్రమకుగాని లాభము కలుగదు. ముఖ్యమైన విషయాన్ని సభ దృష్టికి తీసుకొని వచ్చారు. ఆంధ్రలో వున్న rice mills లోను, oil mills లోను ఏ ముఠా పద్ధతి వున్నదో, దానికి piece rate system అనో లేక contract system అనో పేరుపెట్టండి. అక్కడ ముఠా కూలీలు అంటారు. ఈ పద్ధతి దేశం అంతటా లేదు. దేశములోని కొన్ని ప్రాంతాలలో మాత్రమే వుంది. దానిమీద ఒక విష యము నా దృష్టిలోనికి తీసుకొని రాబడినది. ఒక award లో యీ విష యము గురించి సూచన ప్రాయంగా చెప్పబడివుంది. మన రాష్ట్రములో యింతవరకు యీ సమస్యపై Tribunal వారు award యివ్వలేదు. ముఠా కూలీలనే వారు direct కూలీలు అవుతారా, కారా? వారు permanent employees క్రిందికి వస్తారా, రారా? అనే దానిని గురించి తీర్పు ఇవ్వబడలేదు.

ఈ విషయమై ప్రభుత్వంకూడా ఒక నిర్ణయానికి రాలేదు. ఎందుకు అంటే [illegible]త్వం తనకు తానై ఒక నిర్ణయం చేయదు, ఒక కోర్టు కాని, ఒక ట్రిబ్యునలు కాని [illegible] వీని పరిష్కారం చేసినప్పుడు అభిప్రాయం ఇచ్చినప్పుడు దానిని ప్రభుత్వం స్వీకరిస్తుంది. ప్రభుత్వం Executive line లో ఎటువంటి తీర్పులు, అభిప్రాయాలు ఇవ్వదు. గౌరవ నీయసభ్యుల దృష్టిలో ప్రభుత్వం బాధ్యత తీసుకొని ఈ విషయమై నిర్ణయం చేసినది అని అనుకుంటున్నట్లయితే అదిసరికాదని చెప్పవలసి యున్నది. ప్రభుత్వం ఈ విషయంలో ఏ నిర్ణయమూ చేయలేదు, చేయదు, ఏ నిర్ణ యమూ చేసే అధికారములేదు. అయితే ఈ విషయం ట్రిబ్యునల్ నిర్ణయానికి ఎందుకు పంపలేదనే ప్రశ్నఉన్నది. అందులో కూడా ఒక సమస్య ఉన్నది. అసలు ట్రిబ్యునలు ఈ విషయాన్ని పరిష్క రించడానికి అవకాశంఉన్నదా, లేదా? అనేది ఆలోచించవలసి వస్తుంది. ఇది industrial dispute అవునా, కాదా, అనేది ఆలోచించాలి. మిల్లర్ల యొక్క వాదన (contention) ఏమంటే, వారికి ఎప్పుడూ మేము జీతాలు ఇవ్వలేదు ; మా ఒక్కరి దగ్గర పనిచేయరు ; వీరు కొన్ని ముఠాలుగా ఏర్పడ్డారు ; తొమ్మిదిమిల్లులలోను ఎప్పుడు పని ఉంటే అప్పుడు వచ్చి పని చేస్తారు. అన్ని మిల్లులలోను పనిచేస్తారు. ఇదీ వారి వాదన. ఇందులో employer ఎవరు ? తొమ్మిది మిల్లులకు కలిపి ఒక legal personality లేదు. ఒకసంఘముగా (association) తొమ్మిదిమంది మిల్లరులు ఏర్పడినారు.

ఆ సంఘం ఎందుకు పెట్టుకున్నారో తెలియదు. కార్మికులు ఎవరితో పోట్లాడు తున్నారు ? ఏయజమానితో పోట్లాడుతున్నారు.

శ్రీ పి. సుందరయ్య :- తొమ్మిదిమంది మిల్లరులతోను పోట్లాడుతున్నారు.

శ్రీ వి. బి. రాజు :— తొమ్మిది మందికి legal personality ఉన్నదా ? తొమ్మిది మందికి legal personality లేనప్పుడు ఎవరిని చేర్చవలెను ? దీనికి అంతకు legal sanction ఏమిటి అనే పాయింటు మీ ముందు పెడుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- Even that can be refered to adjudication.

శ్రీ వి. బి. రాజు:- That is all right.ప్రభుత్వం ఒక శాసనం ఆధారంగా నడు స్తుంది. ప్రభుత్వం సుందరయ్యగారో, వెంకటేశ్వర్లుగారో, సంజీవరెడ్డిగారో, రాజుగారో చెప్పినట్లు నడువదు. ఎవరికి అయినా శాసనం ఉన్నది. న్యాయ శాఖవారి సలహాలను మేము పొందవలసి ఉంటుంది. ఈ విషయం అట్లా ఉండగా లేబరు డిపార్టుమెంటు చాలా సలహాలు ఇచ్చినది. మంచి సలహా ఇచ్చినది. ముందు యజమానులకే ఇచ్చినది. కార్మికులలో తగాదాలు తేవద్దు అని చెప్పింది. కార్మిక నాయకులు పొరపాటు చేశారు. They were missing the bus always. 10–11–1956 వనే మిల్లులు మూసివేయబడినప్పటికి 28 వ తారీఖునో, ఎప్పుడో యజమానులు నోటీసు ఇచ్చారు. కార్మికులందరిని వచ్చి చేరవలసిందని కోరారు. దానిని కార్మికులు గౌరవించలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- They were refused admission.

శ్రీ వి. బి. రాజు:- నేను చూడలేదు. నా కళ్ళతో, లేబరు డిపార్టుమెంటు, పోలీసు డిపార్టుమెంటు నుంచి నాకు రిపోర్టులు వచ్చినాయి. వాటిమీద ఆధారపడి నేను మాట్లాడుతున్నాను. వాటిలో ఏమని ఉన్నదంటే-మొదట మూసినారు. దానికి కారణాలు ఏమంటే తవుడు వట్టిగా ఇమ్మన్నారని, వేతనం ఎక్కువ చేయ మన్నారని, తాము చేయలేకపోయామని, వారు తక్కువ ధరలకు ఒప్పుకో లేదని, విజయవాడలో తక్కువ ధరలున్నాయి, గుంటూరులో ఎక్కువ ధరలు ఇస్తున్నామని, ఈ విధంగా తాము నడుపలేమని కారణాలు చూపిం చారు. కార్మికులు ఒప్పుకోలేదు కాబట్టి తమకు గిట్టుబాటు కాక మూసివేశా మని చెప్పారు. అది నిజమని, అబద్ధమని నేను చెప్పడము లేదు. నేను కాదు పరిష్కారం చేసేది. రేపు ఎప్పుడైనా నిష్పాక్షికమైన tribunal ఏర్పడితే ఈ విషయం అక్కడ వస్తుంది. కూలీలలో ముఠాకూలీలు 98 మంది ఉన్నారు. 400 మందిలో తక్కిన కూలీలు నెల జీతం మీద, రోజు జీతంమీద ఉండేవారే. వారైనా ఎందుకు పోలేదు ? 98 మంది విషయం పరిష్కార

మైతేనే కాని మేము పోయేది లేదని చెప్పారు. నేనే కనుక అక్కడ కార్మిక నాయకుణ్ణి అయిఉంటే ఆ రకంగా చేసి ఉండను. ముందు వీరిని పంపించి మిగతా 98 గురించి తరువాత పోట్లాడే వాణ్ణి. రూపాయిలో పన్నెండు అణాలు తీసుకుని తక్కిన నాలుగు అణాలకు తరువాత పోట్లాడేవాణ్ణి. 98 మంది కోసము వారుకూడా పోకుండా ఊరుకున్నారు. నా అభిప్రాయమే నేను చెబుతున్నాను. నా అభిప్రాయము చెప్పమన్నారు కదా ! నాకు తెలిసినంతవరకు-నా ఊహ ఏమంటే ఆ అవకాశాన్ని తీసుకుని ఉండవలసింది. తీసుకొనలేదు. తరువాత కొట్లాటలు, voilence వచ్చింది. పోలీసులు రాకుండా ఊరుకుంటారా ? రాళ్లు వేశారు. ఆవేశము ఎక్కించేవరకే మీవంతు కాని అటుతరువాత మీ చేతులలో లేదు. మీ మాట వినరు; మా మాట వినరు.

ఎవరివల్ల తప్పుఅనే విషయమై నేనేమి చెప్పదలుచుకోలేదు. కోర్టులలో కేసులు ఉన్నాయి. Law and order విషయం, పోలీసు చర్య విషయం ఇప్పుడు చర్చించడానికిలేదు. లేబరు విషయమై నేను మాట్లాడతాను. లేబరు కమీషనరు వెళ్ళినాడు. అందరిని చూశాడు, సంప్రదించాడు. రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ కూడా ప్రయత్నం చేసాడు. అందరిని పనిలోనికి వెళ్లమన్నాడు. వేతనాల విషయం తరువాత ఆలోచిద్దాం అని లేబరు డిపార్టుమెంటుకు వదులుదామని అన్నాడు. పనులోకి వెళతామని వెళ్లిపోయారు నాయకులు. మరల వచ్చి చెప్పలేదు. తరువాత నేను వెళ్ళాను. వేరేపనిమీద వెళ్ళినాను. అందరూ వచ్చారు. నిర్లక్ష్యంగా పోవడం మంచిది కాదని నేను చాలా ప్రయత్నం చేశాను. క్రొత్త కార్మికుల నాయకులు, పాత కార్మికుల నాయకులు, యజమానులు ముగ్గురూ నేను కోరకుండానే వారంతవారే 'మీరు ఏ పరిష్కారం చేస్తే దానిని ఒప్పుకుంటాము' అని కాగితం తీసుకుని వ్రాసి నాకు ఇచ్చారు. జేబులో పెట్టుకున్నాను. నాకు ఏమి అధికారం ఉన్నది నిర్ణయం ఇవ్వడానికి ? నేను కోరింది కాదు ఇది. నాకు ఇష్టంకూడా లేదు. Administration ను అట్లాగే ఉంచి మంత్రి పరిష్కారానికి కూర్చోవడం మంచిది కాదు. అక్కడ శాంతికోసము, కార్మికుల క్షేమం కోసము నేను వ్యక్తిగతంగా ప్రయత్నం చేద్దాం అనుకున్నాను. వచ్చాను, ఆలస్యమైనది. ఆలస్యమవడానికి కూడా కారణాలున్నాయి. ముగ్గురూ కూడా బాధ్యతతో ప్రవర్తించలేదని చెబుతున్నాను. ఒకరు ఒప్పుకుంటే మరొకరు ఒప్పుకోరు. ప్రభుత్వం నెత్తిమీద ఏదో ఉన్నట్లే భావించారు కాని 'గుంటూరులో ఉన్న తమపై బాధ్యత ఉన్నది; అక్కడ శాంతి నెలకొల్పాలి; ఉద్యోగావకాశాలను పెంచవలెను; పరిశ్రమను అభివృద్ధి చేయవలెననే బాధ్యత' వారిలో ఎక్కడా కనిపించలేదు. ప్రభుత్వం మీద బాధ్యత ఉన్నది;

పోలీసు బలం తీసుకుని ఒప్పించండి అంటారు. ప్రభుత్వం ఆ రకంగా నడుస్తుందా ? Employer-employee relations ను పోలీసులను పెట్టి ప్రభుత్వం నిలబెడుతుందా ? నేను మొదటే అనుకున్నాను. నేను ఇచ్చే నిర్ణయం అమలు జరిగే నిర్ణయం అవాలి. ధైర్యం చేసి ఎవరికి సంతృప్తికరం కాని నిర్ణయంఇచ్చాను. అదే మంచిది. యజమానులకు కూడా సంతృప్తి లేదు. యజమానులు డబ్బు ఇవ్వము అంటారు. పాత కూలీలు అందరూ పోతా మంటారు. క్రొత్త కూలీలు ఒక్కరిని వదలి పెట్టము అంటారు.

శ్రీ పి. సుందరయ్య :-కొంతమంది కూలీలను జైలులో పెట్టినట్లే యజమానులను కూడా జైల్లో పెడితే నిష్పాక్షికంగా ఉంటుంది.

శ్రీ వి. బి. రాజు :-నేను ఇదివరకే చెప్పాను, law and order విషయం మాట్లాడదలుచుకోలేదని. కోర్టులలో కేసులున్నాయి. ఆ విషయంలోనికి పోవద్దు. పోలీసు డిపార్టుమెంటు పక్షపాతం చూపించిందా, రివెన్యూ డిపార్టు మెంటు పక్షపాతం చూపించిందా అనేది ప్రశ్నకాదు. నిష్పక్షపాతంతో ఆలోచించుదాము. సుందరయ్యగారే ప్రభుత్వంలో ఉంటే ఏమి చేసేవారు?

శ్రీ పి. సుందరయ్య:-యజమానులను జైళ్ళలో వేసేవాణ్ణి.

శ్రీ వి. బి. రాజు :-దానితోనే మన industrial revolution విజయవంత మయితే గొప్ప విషయమే. దానివల్లకాదు. ఎవరినో కొంతమందిని జైళ్ళలో పెట్టడంవల్ల ఏమవుతుంది? వారు bail మీద రాలేరా? డబ్బులేదా వారికి ఖర్చు పెట్టాలంటే? హైకోర్టులకు పోలేరా? జైళ్ళలో పెట్టి మనం ఏమి సాధించ గలము? అసలు ప్రశ్న ఏమంటే, పరిశ్రమను ఎంతవరకు అభివృద్ధిచేస్తారు. Industrial relations ఎంతవరకు వృద్ధిచేస్తారు అనేది. ఈ రోజున ఎవరినో జైళ్ళలో పెట్టడంకాదు. క్రొత్త కూలీల పేరుతో ఎందుకు అభ్యంతర పెడుతున్నారు? వారు కూలీలు కాదా? యజమానుల సంగతి అట్లాఉంచండి, క్రొత్త కూలీల నాయకుణ్ణి పాత కూలీల నాయకుణ్ణి అడిగాను—మీరు కార్మికులలో తగాదాలు పెడుతున్నారు; మీ రిద్దరూ కూర్చుని పరిష్కారం చేసుకోండి; యజమానులను వదలిపెట్టండి; మీరే పరిష్కారం చేసుకోండి; మీరు నిజంగా కార్మిక నాయకులే అయితే కార్మికుల సంక్షేమమే కోరుతుంటే మీ రిద్దరూ పరిష్కారం చేసుకోండి; ప్రభుత్వం ఎంతవరకు సహాయం చేయగలదో చేస్తుంది అని చెప్పాను. వారిద్దరూ సమాధానానికి రాలేక పోయారు. మొదట వచ్చామని అన్నారు, మళ్ళీ భేదించారు. ఇప్పుడు క్రొత్త పరిణామాలు (developments) వస్తున్నాయి, యజమానులు కాదు ఇప్పుడు ప్రశ్న. యజమానుల, కార్మికుల, మధ్య తగవులు కాదు ఇప్పుడు పరిణ

మిస్తున్నవి. కార్మికులు కార్మికులు మధ్యనే తగవులు వస్తున్నాయి వీటివల్ల అని నేను అంటున్నాను. ఎవరికైతే లాభించకూడదో వారికే లాభిస్తున్నది. మీరు కార్మికులకు అన్యాయం చేస్తున్నారు—నా అభిప్రాయం అది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :-'మీరు' అని address చేయవద్దు.

శ్రీ వి. బి. రాజు:- మీ ద్వారా వారికి చెబుతున్నాను. Award ఇచ్చిన తరువాత— అది award కాదు; నిర్ణయంమాత్రమే—పాత కార్మిక నాయకుడు ఒప్పుకోలేదు; యజమానులు ఒప్పుకోలేదు; క్రొత్తకార్మిక నాయకులు మాత్రం ఒప్పుకున్నారు. కమీషనరు ఏమి చేయగలడు ? ఇక్కడ నుంచి నిర్ణయాన్ని వినిపించడానికై. గుంటూరు వెళ్ళినారు తిరిగివచ్చి వినలేదనిచెప్పారు. వినకపోతే ఏమి చేయాలనేది ఆలోచిస్తున్నాము. నేను ఫిబ్రవరి 14వ తేదీన నిర్ణయం ఇచ్చినాను. 16వ తారీఖున వారికి తెలియజేశాము. ఏప్రిల్ 4 వ తారీఖున పాతకార్మికుల నాయకుడైన నాగయ్యగారు టెలిగ్రాం ఇచ్చారు—మీనిర్ణయాన్ని మేము ఆమోదిస్తున్నాము అని. నేను రిపోర్టును చదవదలచుకోలేదు. దానికై ఇంకా సభాకాలమును తీసుకోదలచుకోలేదు. నిర్ణయంఇచ్చిన తరువాత ప్రభుత్వమును తిడుతూ కార్మికులను అంగీకరించవద్దని కోరుతూ ఉపన్యాసాలు చేశారు. లేబరుకమీషనరు, మంత్రిగారు, ప్రభుత్వం యజమానుల చేతులలోనికి పోయారు, వారు లంచం తీసుకున్నారు, వారి ఏజంట్లు అయిపోయారని ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చారు. ప్రభుత్వమును తిట్టడం అయిన తరువాత ఏప్రిల్ 4 వ తారీఖున టెలిగ్రాము ఇచ్చారు. "Workers union accepted Labour Minister's award Guntur Rice Mills. Request early implementation" ఈసందర్భంలో కార్మికులు ఒక విధానం అనుసరించలేదని చెబుతున్నాను. ఒక split psychology తో పనిచేశారు. Wavering mind తో పనిచేశారు. అదే వచ్చిన ప్రమాదం. ఆ నాడు లేబరు కమీషనరు నిర్ణయాన్ని వినిపించిననాడే sporting గా ఒప్పుకుంటున్నామని అంటే క్రొత్త కార్మికులు, పాతకార్మికులు కలిసి ప్రభుత్వ సహాయంతో యజమానులను ఒప్పించి సక్రమంగా పరిశ్రమను నడుపుకునేవారు. ఇప్పుడు నేను ఏమి అర్థంచేసుకోవాలి? మూడింట రెండు వంతులు పాత కార్మికులు, ఒక వంతు క్రొత్త కార్మికులు క్రొత్త మేస్త్రీలక్రింద పనిచేయాలని నిర్ణయంలో ఉన్నది. దీనినే మీరు విమర్శిస్తున్నారు. తప్పు అంటున్నారు. అయినా ఒప్పుకుంటున్నామంటున్నారు. అదైనా ఎప్పుడు ఒప్పుకున్నారు — నిర్ణయం ఇచ్చిన నెలా 15 రోజులు అయిన తరువాత...... ..

శ్రీ యం. నాగిరెడ్డి :-On a point of order Sir, ఆ లేబరు కమీషనరుగారు వచ్చినప్పుడు నేనుకూడా అక్కడున్నా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- అది point of order కాదు. వారు చెప్పినది సరికాదని మీ రనుకొని మీరు కొత్త థోరట్టా యివ్వదలచుకున్నారు, Please sit down.

శ్రీ వి. బి. రాజు :- ఇద్దరూ ఒప్పుకున్నారు కదా! మూడోవారు యజమానులు ఒప్పుకుంటారా, లేదా? లేక కొత్త కార్మికులు ఏమంటారు? అనే సమస్య లున్నాయి. ప్రభుత్వం వీటిని గురించి ఆలోచిస్తున్నది. ఇది emergent సమస్యకాదు. కాని గుంటూరులో జరిగిన యీ చిన్న విషయానికి ఇంత పెద్ద రాద్ధాంతంచేసి దీనిని రాజకీయపార్టీలు చేతులలోనికి తీసుకొని, దీనిలోనికి దౌర్జన్యం తీసుకువచ్చి యీ విధంగా పాడుచేయకుండా కార్మిక నాయకులకు trade union lines మీద పరిష్కారం చేయడానికి వదిలిపెట్టి లేబరు డిపార్టుమెంటుతో కూర్చుని ఏ విధంగా సామరస్యంతో యీసమస్యను పరిష్కారం చేయడానికి వీలున్నదో ఆ మార్గాన ప్రయత్నిస్తే తప్పకుండా దీనికి పరిష్కారం వున్నది. ఇంతకన్న పెద్ద సమస్యనే పరిష్కరించుకున్నాం. ఇదేమీ పెద్ద సమస్యకాదు, మురాకూలీలు contarct labour అవుతుందా లేక directly employed labour అవుతుందా అనే విషయాలమీద ప్రభుత్వం ఏమీ నిర్ణయంచేయలేదు. దానివిషయంలో ఏవిధంగా తీసుకోవాలో, దానివల్ల యిబ్బందులు ఏమి వున్నాయో అవికూడా ప్రభుత్వం ఆలోచిస్తుంది. అవసరమైతే ఒక tribunal నుంచి ఒక award స్వరూపంలో తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. గుంటూరులో మటుకు కార్మికులు పెడ త్రోవను పట్టకుండా వారిని తీసుకువెళ్లి దౌర్జన్యకాండలో involve చేయకుండా చేసే బాధ్యత మన అందరిమీద వున్నది. నేను ప్రార్ధించేదేమిటంటే-పాత కార్మికుల పక్షాన ఎవరైతే వకాలత్, లేక శ్రద్ధ తీసుకుని చెబుతూ వచ్చారో వారందరూ పాత కార్మికులందరికీ నచ్చచెప్పి ఒప్పించవలసిన అవసరం వున్నది. ప్రభుత్వంకూడా యీ సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేయడానికి సర్వ ప్రయత్నాలు చేస్తుంది,

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- On a point of information, Sir, ఇప్పుడు తక్షణం ప్రభుత్వం దీనిని పరిష్కారము చేయడానికి ఏమయినా చర్యలు తీసుకుంటుందేమో తెలియ జేస్తారా?

Mr. DEPUTY SPEAKER : This is not the Question Hour, please. The House will now adjourn and meet again at 8-30 A.M. on Friday the 3rd May, 1957.

*The House then Adjourned.*